
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణ
ఆదివారం 7 జనవరి 2018



20



భవిష్యత్ బందరుదే

- పోర్టు నిర్మాణంతో ఉపాధి అవకాశాలు
- విద్యార్థి, యువతకు భరోసా
- యువకెరటాలలో నేతల ఉద్ఘాటన

సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థిని జానపద నృత్యం

9 లో



జ్యోతి వెలిగించి యువ కెరటాలు ప్రారంభిస్తున్న స్పీకర్ కోడెల, మంత్రులు యనమల, రవీంద్ర, ఉమ, ఎంపీ కొనకళ్ల

బందరు భవిష్యత్ బ్రహ్మాండంగా ఉంటుందని, పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, విద్యార్థి, యువతకు భరోసా ఏర్పడుతుందని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్‌తో పాటు పలువురు మంత్రులు ఉద్ఘాటించారు. రెండు రోజుల పాటు జరిగే యువ కెరటాలు-2018 కార్యక్రమాన్ని మచిలీపట్నం హిందూ కళాశాల ప్రాంగణంలో శనివారం స్పీకర్ కోడెల ప్రారంభించారు.

రారండోయ్... ముగ్గులు వేద్దాం..

- నేడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- గుడివాడ, తిరువూరు, విజయవాడల్లో



12 లో

జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా...

3

జన్మభూమి సభలో మంత్రి యనమల

అగ్ని ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- లోహశుద్ధి కర్మాగారంలో పేలిన బాయిలర్
- ఆరుగురికి గాయాలు

8 లో



ప్రమాదం జరిగిన ప్రదేశం



పేలిన బాయిలర్ మూత

గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడ లోని లోహశుద్ధి కర్మాగారంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఈవోపై వేటు

- దుర్గగుడి ఈవో సూర్యకుమారి బదిలీ
- ఇన్‌చార్జిగా దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ
- తదుపరి విచారణకు సీఎం ఆదేశం

విజయవాడ దుర్గగుడి ఎగ్జిక్యూటివ్ అధికారి సూర్యకుమారిపై ఎట్టకేలకు వేటు పడింది. ఆమెను బదిలీ చేస్తూ ప్రభుత్వం శని వారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జి ఈవోగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధను నియమించారు. ఇటీవల ఆలయంలో జరిగిన పరిణామాలపై శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. పరిపాలనాపరమైన లోపాలు వున్నందున వెంటనే ఈవోను బదిలీచేసి విచారణ కొనసాగించాలని ఆదేశించడంతో ఈవో సూర్యకుమారిని తప్పించారు.



- మెయిన్‌లో

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటిన అన్విత



విజయవాడ స్పోర్ట్స్, జనవరి 6: డిసెంబరు 25 నుండి 30వ తేది వరకు బెంగాల్ రాష్ట్రం లోని దుట్టపురియాలో నిర్వహించిన 39వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించిన పాయకాపురం విద్యార్థిని టి.సాయి అన్విత అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి ఆంధ్ర సాఫ్ట్‌బాల్ జట్టు తృతీయ స్థానం సాధించడానికి జట్టులో కీలకపాత్ర పోషించింది. జట్టు విజయానికి కారణమైన అన్వితను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరి కె.శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరి జి.సాంబశివరావు, సెయింట్ జోసఫ్ పిఈటి రాయన సురేష్‌లు అభినందించారు.

జూడో పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు



కృష్ణావర్సిటీ ఇంటర్‌కాలేజి గేట్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టరు నారాయణరావుతో ఎంపికయిన క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 6: చత్తీస్‌ఘడ్‌లోని పంజాబ్ యూనివర్శిటి ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11వ తేది వరకు జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీల జూడో ఛాంపియన్ 2017-2018 పోటీలలో పాల్గొనేందుకు కృష్ణా యూనివర్శిటి జూడో పురుషుల జట్టు వివరాలను కృష్ణా వర్సిటి స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జట్టుకు కోచ్, మేనేజర్‌గా ఎస్ రవీంద్ర వ్యవహరించనున్నట్టు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు కృష్ణా యూనివర్శిటి ఇంటర్ కాలేజీల ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టరు నారాయణరావు, కేబీఎన్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ ఎం.సాంబశివరావు తదితరులు అభినందనలు తెలిపారు.

జట్టు వివరాలు: సిహెచ్.జగదీష్ దేవకుమార్, ఓ.వంశీసాగర్ (కృష్ణా డిగ్రీ కళాశాల అడవినెక్కల) టి.మధుసూదన రావు (ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాల, విజయవాడ)లు.

రెండూ.. రెండే



● మైదాన్



- తర్వాతే క్రికెట్.. » గల్లీ నుంచి ఢిల్లీకి ఎగబాకిన కబడ్డీ
- యువతలో క్రేజ్ తీసుకొస్తున్న బ్యాడ్మింటన్
- ప్రో కబడ్డీతో యువతలో ఆసక్తి
- గతం కంటే మెరుగుపడ్డ ఉద్యోగావకాశాలు
- సింధు, శ్రీకాంత్ విజయాలతో పెరిగిన క్రీడాకారులు
- అకాడమీ ప్రారంభంతో పెరిగిన పేద, మధ్య తరగతి క్రీడాకారులు

'అమ్మా ఇప్పుడా.. ఎంత అర్జెంట్ అయినా సరే.. నేను రాను. ఇవాళ ఇండియా- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ ఉంది" ఇదీ క్రికెట్‌పై ఓ క్రీడాభిమాని ఆసక్తి. అది నేడు క్రమక్రమంగా కబడ్డీ, బ్యాడ్మింటన్ ఆక్రమిస్తున్నాయి. ఇందుకు సత్తా చాటుతున్న బ్యాడ్మింటన్ రాష్ట్ర క్రీడాకారులు ఒక కారణమైతే, ప్రో కబడ్డీ మరో కారణంగా చెప్పుకోవాలి. ప్రో కబడ్డీ ఆగమనంతో గల్లీకి పరిమితమైన కబడ్డీ ఢిల్లీలోనూ జెండా పాతింది. గ్రామీణ చెడుగుడు నేడు జాతీయ స్థాయిలో సత్తా చాటుతోంది. ఖరీదైన ఆటగా పేరుగాంచిన బ్యాడ్మింటన్‌కు కూడా ఎనిమిదేళ్ల వయసు నుంచే చిన్నారులు క్యూలు కడుతున్నారు. జిల్లాలో అమితమైన క్రేజ్ పెరుగుతున్న కబడ్డీ, బ్యాడ్మింటన్ వైపు విద్యార్థులు, చిన్నారులు అధికంగా దృష్టి సారిస్తున్నారు.

గతంతో పోలిస్తే కబడ్డీకి ఉద్యోగావకాశాలు కూడా మెరుగవుతున్నాయి. ప్రో కబడ్డీ రాకతో ఒక్కసారిగా రూపురేఖలు మారిన కబడ్డీ వైపు కింది స్థాయి పిల్లలే కాక, గ్రూప్-2, ఐఏఎస్ స్థాయి ఉద్యోగుల పిల్లలు కూడా స్టేడియంకు చేరుకుంటున్నారు. మట్టి కోర్టు నుంచి మ్యాట్ కోర్టుకు మారిన కబడ్డీ రోజు రోజుకు కొత్త అందాలను సొంతం చేసుకుంటోంది. బ్యాడ్మింటన్‌లో ఒక టోర్నీలో సత్తా చాటిన క్రీడాకారులు తరువాతి పోటీల్లో వెనుకంజ వేసిన పరిస్థితి. నేడు టోర్నమెంట్లలో వరుస విజయాలను క్రీడాకారులు నమోదుచేస్తున్నారు. పి.వి.సింధు, శ్రీకాంత్‌ల ప్రభావం కూడా ప్రస్తుత క్రీడాకారులపై ఉందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం.

● ఏడాది క్రితం 30, ఇప్పుడు 50పైనే

బ్యాడ్మింటన్‌కు ఆరంభం నుంచి మంచి క్రేజే ఉంది. సంవత్సరం క్రితం వరకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో 30మంది క్రీడాకారులు మాత్రమే కనిపించేవారు. వారు కూడా ఎప్పుడొస్తారో తెలీని పరిస్థితి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 50 మంది క్రీడాకారులతో కొనసాగుతున్న బ్యాడ్మింటన్ కోచింగ్ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుత అంతర్జాతీయ మ్యాచ్‌లలో పోటీపడుతున్న క్రీడాకారులం దరూ రూ.10 వేలకు పైగా ఖరీదైన రాకెట్లను ఉపయోగిస్తున్నవారే.

● అకాడమీతో పెరిగిన ఆదరణ

నిన్నటి వరకు సంపన్న కుటుంబాలకు మాత్రమే పరిమితమైన బ్యాడ్మింటన్ శాప్ ఆధ్వర్యంలో నెల్లూరులో ఏర్పాటుచేసిన అకాడమీతో పేద, మధ్య తరగతి క్రీడాకారులకు కూడా చేరువయిందనే చెప్పాలి. క్రీడా ప్రతిభే కొలమానంగా బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు పలువురు పేద, మధ్య తరగతి క్రీడాకారుల్ని అకాడమీకి ఇటీవలే ఎంపిక చేసినట్లు నగరంలో కోచ్‌గా వ్యవహరిస్తున్న భాస్కర్ వివరిస్తున్నారు.

● రూ.కోటి ప్రైజ్ మనీతో కబడ్డీ

వేలు.. లక్షలు కాదు, ఏకంగా రూ.కోటి ప్రైజ్ మనీతో హర్యానాలో ఇటీవలే కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించారు. ఆసక్తితో పాల్గొన్న ఎంతోమంది కబడ్డీ క్రీడాకారులకు ప్రస్తుత పరిణామం కలిసొచ్చేదని చెప్పాలి. ఆడ, మగ తేడా లేకుండా ఉద్యోగావకాశాలు కూడా పుష్కలంగా ఉన్న కబడ్డీ ప్రో కబడ్డీతో వేగం పుంజుకుందని చెప్పొచ్చు. బాలికలు కూడా అధిక సంఖ్యలో కబడ్డీపై మక్కువ చూపుతున్న నేపథ్యంలో ఒక్క విజయవాడలోనే 14 మందికి పైగా బాలికలు కబడ్డీలో కొనసాగుతున్నారు. ఇటీవల కబడ్డీ సీనియర్ నేషనల్స్ ఆడిన క్రీడాకారుల్లో ఉద్యోగాలు పొంది స్థిరపడిన వాళ్ల అధికం.

● క్రికెట్ రేటింగ్‌ను దాటిన కబడ్డీ

ఇటీవల ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభమైన సమయంలోనే ఇండియా-శ్రీలంక టీ20 మ్యాచ్ కూడా మొదలైంది. స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ప్రో కబడ్డీకి క్రికెట్ మ్యాచ్ కంటే టీవీ రేటింగ్స్ కూడా అధికంగా వచ్చాయి. అంతర్జాతీయ ఖ్యాతి ఉన్న క్రికెట్‌ను తోసిపుచ్చి తొలిసారి రేటింగ్స్ పెంచుకున్న సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ నిర్వాహకులు పుణెలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కబడ్డీకి పెరుగుతున్న ఆదరణకు ఈ రేటింగ్సే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తున్నాయి. నగరంలో క్రీడాకారుల సౌకర్యార్థం మల్టీ జిమ్, ఉచిత ఫిజియోథెరపీని అందించారు.

- విజయవాడ, జనవరి6, (ఆంధ్రజ్యోతి)

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్లు జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 8వ తేదీకి ఆదివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా...

జన్మభూమి సభలో మంత్రి యనమల

మచిలీపట్నం-టౌన్, జనవరి 6 : అన్ని రంగాల్లో అగ్రగామిగా జిల్లాను నిలుపుతున్నామని ఆర్థిక, జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామ కృష్ణుడు అన్నారు. శనివారం స్థానిక 19వ వార్డు ప్రభుత్వ రాంజీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ప్రథమస్థానంలో ఉందని, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో వ్యవసాయ రంగం వృద్ధిలో నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన కలెక్టర్ లక్ష్మీకాంతంను మంత్రి అభినందించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా సంఘాలకు పది వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం అందించిన రుణాలు పెట్టుబడిగా వినియోగించుకుని ఆదాయ మార్గాలు పెంపొందించుకోవాలన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజల సమస్యలు పింఛన్లు, రేషన్‌కార్డులు అర్హులందరికీ అందిస్తామని 10వ తేదీ వరకు అర్జీలు స్వీకరించి 11వ తేదీన పింఛన్లు, రేషన్‌కార్డులు అందించనున్నట్టు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్లలో 1560 కోట్లు నిధులు తెచ్చి బందరు నియోజకవర్గ అభివృద్ధికి వ్యయం చేసినట్టు తెలిపారు. బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు జన్మభూమి చక్కని వేదిక అన్నారు. పోర్టు ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, జేసీ విజయ, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, నాయకులు గోపీచంద్, బుల్లయ్య, బూరగడ్డ వేదవ్యాస్, వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథం, కమిషనర్ జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణ పత్రాలను మంత్రి యనమల అందజేశారు.



డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తున్న మంత్రులు యనమల, దేవినేని, కొల్లు, తదితరులు



వట్టిగుడిపాడు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీ మాగంటిబాబు

బాగా పనిచేస్తే బంగారు పతకం

● అధికారులకు మాగంటి బాబు ఆఫర్

ఆగిరిపల్లి, జనవరి 6: బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చే అధికారులకు తన సొంత ఖర్చులతో బంగారు పతకాలు ఇస్తానని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) ప్రభుత్వ అధికారులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. మండల పరిధిలోని వట్టిగుడిపాడు గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు సేవలు అందించటంలో బాగా పనిచేసిన వారికి నజరానాలు ఇస్తానన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. జన్మభూమి కార్యక్రమానికి రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తోందని, 2019లో తిరిగి టీడీపీనే అధికారంలోకి వస్తుందన్నారు. గ్రామాల్లో రాజకీయ వ్యత్యాసాలను మరిచి పనిచేస్తే మరిన్ని పథకాలు వస్తాయన్నారు. అధికారులు పనుల కోసం కార్యాలయాలకు వచ్చే పేదలకు గౌరవించి వారి నుంచి ఏవిధమైన ప్రతిఫలం ఆశించకుండా పనులు చేయాలని, లంచాల కోసం వారిని పీడించవద్దని సూచించారు. సభకు సర్పంచ్ చిమట లక్ష్మితిరుపతమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సింహాద్రి రంగారావు, తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, టీడీపీ నాయకులు నూతక్కి వేణు తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరులో మిగులు భూములను సొసైటీలకు ఇస్తాం : కామినేని

మండవల్లి(పెనుమాకలంక, నందిగామ లంక, ఇంగిలిపాకలంక): కొల్లేరులో మిగుల భూములను త్వరలో సొసైటీలకు తిరిగి ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వెల్లడించారు. మండవల్లి మండలంలో పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాకలంక గ్రామాల్లో శనివారం సాయంత్రం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి కామినేని పాల్గొని ప్రసంగించారు. పేద కుటుంబాలకు చేయూత నిచ్చేందుకు కొల్లేరులో సొసైటీలకు భూములు తిరిగి పంపిణీ చేయాలన్న యోచన సిద్ధం చేశారన్నారు. కైకలూరు నియోజకవర్గంలో వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చేసేందుకు నీటిని విడుదల చేసేందుకు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును కోరినట్లు మంత్రి కామినేని వెల్లడించారు. త్వరలోనే నీరు విడుదల చేసేందుకు మంత్రి దేవినేని అంగీకరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, రాష్ట్ర చేపల రైతుల అసోసియేషన్ అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, ఎంపీపీ సాకే జెసింత, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్, చిత్రంలో కమ్మిలి, చదలవాడ శేషగిరిరావు

ఓట్లేనా ... మా సమస్యలు పట్టవా?

- యనమలను ప్రశ్నించిన మహిళ
- సమాధానం చెప్పకుండానే వెనుతిరిగిన మంత్రులు

కృత్తివెన్ను, జనవరి 6: ఓట్లు అడిగేందుకు ఇళ్ళ వెంబడి వచ్చే మంత్రులకు మా సమస్యలు కన్పించవా? అంటూ ఓ మహిళ ఆర్థిక శాఖ మంత్రి యనమలను ప్రశ్నించింది. శనివారం మండల పరిధిలోని చినపాండ్రాకలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి యనమల తిరిగి వెళ్తుండగా, రామాపురం గ్రామానికి చెందిన పెదశింగు యానాదమ్మ ఎదురువెళ్ళిమాకు తాగేందుకు నీరు లేవు, వెళ్ళేందుకు రోడ్డు లేవు. మాసమస్యలు మీకు పట్టవా అంటూ ప్రశ్నించింది. మా తాగునీరు... మీరు తాగి చూడండి. మాబాధలు తెలుస్తాయంటూ ప్రశ్నిస్తుండగానే ఆమెకు సమాధానం చెప్పకుండా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు అక్కడ నుంచి వెళ్ళిపోయారు.



మంత్రిని ప్రశ్నిస్తున్న మహిళ

ప్రాజెక్టుకు తొలి అడుగులు

- వెంకయ్య వయ్యేరు కెనాల్ నుంచి తాడినాడకు తాగునీరు
- ప్రత్యేకంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం
- శరవేగంగా పనులు
- ఏడాదిలోగా పూర్తి : ఎస్ఈ శ్రీనివాసరావు



తాడినాడ వద్ద తాగునీటి ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీనివాసరావు

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కైకలూరు నియోజకవర్గం పరిధిలోని తాడినాడ, చుట్టుపక్కల 12 గ్రామాలకు తాగునీటిని అందించే బృహత్తర ప్రాజెక్టుకు అడుగులు పడ్డాయి. ఇప్పటి వరకు బోరు నుంచి రక్షిత మంచినీటి ట్యాంకుకు నీటిని సరఫరా చేసి అక్కడ నుంచి ప్రజలకు అవసరమైన నీటిని నిర్ణీత సమయానికి మాత్రమే అందించే వారు. కానీ వేసవిలో అక్కడక్కడా నీటి సమస్య ఏర్పడడం, కేవలం భూగర్భ జలాలపైనే ఆధారపడి నీటిని అందించాలంటే ప్రభుత్వానికి కొంత భారంగా తయారైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని తాడినాడ, చుట్టుపక్కల 12 గ్రామాలకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎక్కడెక్కడ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు అవసరం? ఏయే గ్రామాలకు ఎలా నీటిని సరఫరా చేయాలి? నీటిని పంపింగ్ చేయడానికి మోటార్లు ఎక్కడ అమర్చాలి అనే విషయాలపై ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లు రూపొందించి కలెక్టర్ లక్ష్మీకాంతంకు అందజేశారు. దీన్ని పరిశీలించిన అనంతరం డిజైన్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో యుద్ధప్రాతిపదికన పనులు మొదలు పెట్టారు. భూగర్భ జలాలపై ఆధారపడకుండా ఉండేందుకు తూర్పు గోదావరి జిల్లాలోని వెంకయ్య వయ్యేరు కెనాల్ నుంచి పంపింగ్ సిస్టమ్ ద్వారా నీటిని అందించడానికి సిద్ధమయ్యారు.

రూ.6 కోట్లు నాబార్డు నిధులతో....

తాడినాడకు అవసరమైన 2 నుంచి 3 ఎంఎల్‌డీ నీటిని ప్రతిరోజూ వయ్యేరు కెనాల్ నుంచి పంపింగ్ చేసి సరఫరా చేయడానికి దాదాపు రూ 6 కోట్లు అవసరమని అధికారులు డిజైన్లు సిద్ధం చేసి ప్రాజెక్టు నివేదికను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపారు. దీనికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. కేంద్ర ప్రభుత్వం నాబార్డు కింద పనులు చేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో 12 గ్రామాల్లో ప్రస్తుతం వున్న పాత పైపులైన్లతో పాటు కొత్తగా అవసరం మేరకు పైపు లైన్లు వేసి నీటిని అందించడానికి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు. వెంకయ్య వయ్యేరు కెనాల్ నుంచి నేరుగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు నీటిని తీసుకొచ్చి నింపి ఆ నీటిని మళ్లీ క్లోరినేషన్ చేసి ఫిల్టరింగ్ చేసి పరిశుభ్రమైన నీటిని అందించడానికి ఇంజనీరింగ్ శాఖ చర్యలు తీసుకుంటోంది.

యుద్ధ ప్రాతిపదికన పూర్తికి చర్యలు - ఎస్ఈ శ్రీనివాసరావు

తాడినాడకు నీటిని అందించే బృహత్తర పథకం పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నాం. దీనికి సంబంధించి కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ఎక్కడా రాజీపడకుండా త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. తొలి దశలో 5 గ్రామాలకు నీటిని అందించి ఆ తరువాత మిగిలిన 7 గ్రామాలకు నీటిని అందించడానికి గ్రామ ప్రజల సహకారంతో పనులు ప్రారంభమయ్యాయి.

అవనిగడ్డ నియోజకవర్గం

అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, మోపిదేవి, నాగాయలంక, ఘంటసాల

సినిమాలు

చల్లపల్లి: కోమల: ఒక్క క్షణం, **కమల్:** ఎంసీఏ, **శ్రీలక్ష్మి:** గృహం, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: హలో, **రామకృష్ణ:** ఎంసీఏ

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: జనవరి 7లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: జనవరి 5లోపు

(జనవరి 4వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

సంక్షిప్త వార్తలు



వాహనాలకు స్టిక్కర్లు అంటిస్తున్న సీఐ జనార్దన్, ఎస్సై చంద్రశేఖర్

రేడియం స్టిక్కర్లతో ప్రమాదాల నివారణ

లక్ష్మీపురం(చల్లపల్లి), జనవరి 6 : రేడియం స్టిక్కర్ల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సీఐ బి.జనార్దన్ తెలిపారు. లక్ష్మీపురం కేసీపీ యార్డులో చెరకు రవాణా చేసే వాహనాలు, ఎడ్లబండ్లకు రేడియం స్టిక్కర్ల అంటించే కార్యక్రమం శనివారం జరిగింది. రాత్రివేళ, మంచు సమయాల్లో చెరకు వాహనం ఇతర వాహనదారులకు దగ్గరకు వచ్చేవరకూ కనిపించదనీ, రేడియం స్టిక్కర్లు అంటించటం ద్వారా వాహనాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎస్సై దాడి చంద్రశేఖర్, జీఎం జి.బుల్లిపిచ్చియ్య, డీజీఎం ఎం.రామ్మోహనరావు, వేమూరి రత్నగిరిరావు, వై.వి.రత్నప్రసాద్, కోటిరెడ్డి, శాంతిస్వరూప్‌లు పాల్గొన్నారు.

రైతులకు రోటరీ సాయం

లక్ష్మీపురం(చల్లపల్లి), జనవరి 6: చల్లపల్లి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గురు పేద రైతులకు సాయమందించారు. చెరకు రవాణా సమయంలో ఎద్దుల బండి కాడి విరుగ్గా రైతు డొక్కు ప్రసన్నాంజనేయులుకు రూ.4వేలు,ఎద్దుల కాళ్లు విరగటంతో తొట్టెంపూడి శివపాం డురంగారావు, పసుపులేటి సుబ్బారావులకు రూ.5వేల చొప్పున మొత్తం ముగ్గురు రైతులకు రూ.14వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. శనివారం లక్ష్మీపురం కేసీపీలో జరిగిన ఓ కార్యక్రమంలో రోటరీ ప్రముఖుడు వి.రత్నగిరిరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, జీఎం జి.బుల్లిపిచ్చియ్య, డీజీఎం ఎం.రామ్మోహనరావు, వి.రామ కోటిరెడ్డి, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామరాజుకు జ్యోతీరావు పూలే ఫెలోషిప్



చల్లపల్లి, జనవరి 6: విశ్రాంత ఈవోఆర్డీ, డీఎన్.. డీఎన్ సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు దాసి సీతారామరాజు మహాత్మా జ్యోతీరావు పూలే నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు హైదరాబాద్ విశ్వకళా మండలి ప్రతి ఏటా ఫెలోషిప్‌లు అందజేస్తోంది. ఈ మేర సీతారామరాజును ఫెలోషిప్‌కు ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధి మాస్టర్ జీ తెలిపారు. త్వరలో విజయవాడలో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో జ్యోతీరావు పూలే ఫెలోషిప్‌ను అందించ నున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి

నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావు



మంగళాపురం గ్రామసభలో ప్రసంగిస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావు

మంగళాపురం(చల్లపల్లి), జనవరి 6: సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి.. మా ఊరు కార్యక్రమమని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంగళాపురంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ, గ్రామ, మండల స్థాయిలో గుర్తించిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అంతర్గత రహదారుల సమస్యను ఎంపీటీసీ సభ్యుడు దిలీప్‌కుమార్ ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చారు.బ్యాంకు లింకేజీ రుణాలను కొందరు సభ్యులు సక్రమంగా చెల్లించకపోవటంతో కొత్త రుణాలు మంజూరు కావటంలేదనీ, సంబంధిత మహిళలతో రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు డ్వాక్రా మహిళలు ప్రత్యేకాధికారికి విజ్ఞప్తి చేశారు. స్త్రీనిధి రుణాలు చెల్లింపులు కొంతమేర ఆగిపోవటంతో నిధులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనెల 18న గ్రామ సంఘ సమావేశం ఏర్పాటుచేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వెలుగు సిబ్బందిని ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావు ఆదేశించారు.

మండల ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ నీలా గౌతమి, ఎంపీటీసీ సభ్యుడు దిలీప్‌కుమార్, తహసీల్దార్ భిక్షారావు, ఎండీవో వెంకటేశ్వరరావు, ఏఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం

మంగళాపురం (చల్లపల్లి), జనవరి 6: సంక్షేమ పథకాలు ప్రజలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ఉద్ధేశ్యంతో జన్మభూమి..మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి పి.సురేష్ పేర్కొన్నారు. మంగళాపురంలో శనివారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు,



మోపిదేవి మండలం మెరకనపల్లిలో రేషన్‌కార్డులు అందజేస్తున్న అధికారులు

సర్పంచ్ నీలా గౌతమి, ఎంపీటీసీ సభ్యుడు దిలీప్‌కుమార్, ఎండీవో పి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, గ్రామ ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్, హౌసింగ్ డీఈ భానూజీరావు, కార్యదర్శి రమేష్‌బాబు, వీఆర్వో నీలయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

మోపిదేవి, జనవరి 6:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి.. మా ఊరు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీం చెప్పారు. శనివారం మెరకనపల్లి పాఠశాల వద్ద సర్పంచ్ శోభిల సీత అధ్యక్షతన జన్మభూమి..మా ఊరు గ్రామసభ జరిగింది. ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. చిరువోలు, శీలంవానిగూడెం, మెరకనపల్లి అంతర్గత రహదారులను నిర్మించాలనీ, టేకుపల్లిలో రహదారి పక్కనే నివసిస్తున్న ఎస్టీలకు నివేశనా స్థలాలు మంజూరు చేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరారు. ఎనిమిది మందికి కొత్త రేషన్‌కార్డులు, రెండు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తహసీల్ధార్ జె.రమణకుమారి, ఎండీవో స్వర్ణభారతి, కోనేరు సుబ్బారావు, వై.పోతురాజు, సుబ్బారావు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల పునఃప్రారంభించండి

● **అధికారులకు చిలకలపూడి గ్రామస్థుల వినతి**

చిలకలపూడి(ఘంటసాల), జనవరి 6: పాఠశాలను పునః ప్రారంభించాలని చిలకలపూడి గ్రామస్థులు అధికారులను వేడుకున్నారు. శనివారం తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు ఆధ్వర్యంలో జన్మభూమి..మావూరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఓగిరాల లీలా అనూష, కర్రా కోటేశ్వరమ్మ, రమాదేవి, అరుణ తదితరులు బడి ఈడు పిల్లలు ఉన్నప్పటికీ గ్రామంలో పాఠశాల లేకపోవటంతో పక్క గ్రామాల్లోని పాఠశాలలకు పంపించాల్సి వస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం మూసివేసిన తమ గ్రామంలోని పాఠశాలను పునః ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రాన్ని మండల ప్రత్యేకాధికారి నారాయణకు అందజేశారు. అనంతరం రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు.

పెనుమాక విజయరాజు గత మూడు నెలల క్రితం మృతిచెందగా ఆయనకు మంజూరైన రూ.రెండు లక్షల చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని భార్య అరుణకు అందజేశారు. ఎంపీపీ సూర్యభవాని, సర్పంచ్ కొణతం రామయ్య, సాయివెంకట రమణ, సీతారామరాజు, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి, ఎస్సై సత్యనారాయణ, కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వి.రుద్రవరం గ్రామసభలో ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలన్నారు. రేషన్‌కార్డులను పంపిణీ చేసి, గర్భిణీలకు సీమంతాలు చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఇన్‌చార్జి ఎండీవో విటి.రామ్‌కుమార్, సర్పంచ్ తూము రామారావు, వెంకట రామకృష్ణ, రెడ్రౌతు రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.



చెంబు శవయాత్రలో పాల్గొన్న సర్పంచ్ పద్మావతి, తదితరులు

చెంబుకు శవయాత్ర!

చల్లపల్లి, జనవరి 6: స్వచ్ఛ కృష్ణా 21 రోజుల ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా చల్లపల్లి పంచాయతీ ఆధ్వర్యంలో చెంబు సచ్చింది.. ఆత్మగౌరవం నిలిచింది అన్న నినాదంతో శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఆత్మగౌరవ దీక్షల తొలిరోజు చెంబు గారి నిర్యాణం పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోగా, ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేలా ప్రత్యేక శకటాన్ని రూపొందించి ప్రచారం నిర్వహించారు. శనివారం చెంబుకు పాడికట్టి చల్లపల్లి పురవీధుల్లో శవయాత్ర చేసి శ్మశానవాటికలో పాతిపెట్టారు. సర్పంచ్ కట్టా పద్మావతి, కార్యదర్శి బొల్లినేని ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, పంచాయతీ, వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆత్మగౌరవం బతికింది!

ఘంటసాల, జనవరి 6: చెంబు సచ్చింది..ఆత్మగౌరవం బతికిందంటూ మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ర్యాలీలు నిర్వహించారు. ఘంటసాల, ఘంటసాలపాలెం,



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

శ్రీకాకుళం తదితర గ్రామాల్లో చెంబుకు శవయాత్ర చేపట్టారు. అనంతరం పొలిమేరల్లో చెంబును పాతిపెట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నారాయణ మాట్లాడుతూ, గతంలో కన్నా ప్రస్తుతం మండలంలో బహిరంగ మలవిసర్జన తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలనీ, లేనివారు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరుగుదొడ్డిని మంజూరు చేస్తామన్నారు. ఇన్‌చార్జి ఈవోఆర్డీ కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శులు నరసింహారావు, నాగమణి, పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, హెచ్ఎం పోతన వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగుభూములకు పట్టాలివ్వండి

నాగాయలంక (కమ్మనమోలు), జనవరి 6: మండలంలో తీరప్రాంతంలో దశాబ్దాల కాలంగా మత్స్యకారులు సాగు చేసుకుంటున్న భూములను సమగ్రంగా సర్వే చేయించి, వారికి పట్టాలు ఇవ్వాలని మాజీ ఎంపీపీ కోలా హరిచంద్రుడు అధికారులను కోరారు. శనివారం కమ్మనమోలు, సంగమేశ్వరం, నాలి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. కమ్మనమోలు సభలో హరిచంద్రుడు మాట్లాడుతూ, సాగుదారులకు పట్టాలు ఇవ్వకపోవటంతో ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్నారన్నారు. ఈసమస్యకు వివరణ ఇవ్వాలని తహసీల్దార్ నర్సింహారావును నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి ఉమామహేశ్వరరావు కోరగా, పట్టాల విషయమై జిల్లా అధికారులకు నివేదికను పంపినట్లు జవాబుచ్చారు. మంచినీటి చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు.

అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎండీవో ఎఎల్ఆర్‌కె ప్రసాద్, సర్పంచ్‌లు వెంకటాద్రి, పద్మావతి, వెంకట కృష్ణారావు, వైస్ ఎంపీపీ మోక బుచ్చిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు వి.లక్ష్మి, కె. శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి విజయకుమార్, ఉదయ భాస్కరరావు, బిక్షం, వెంకట్రామయ్య, చినవెంకటేశ్వరరావులు ప్రసంగించారు. అనంతరం సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

13,14 తేదీల్లో మహిళలకు దివిసీమ సంప్రదాయ క్రీడాపోటీలు

నాగాయలంక, జనవరి 6: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం, పంచాయితీ, గ్రామ అభివృద్ధి కమిటీ, స్వచ్ఛ నాగాయలంక సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరామపాదక్షేత్రం పుష్కర ఘాట్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో దివిసీమ సంప్రదాయ మహిళా క్రీడల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు తలసిల స్వర్ణలత తెలిపారు. ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, తగ్గాఫ్ వార్, బోగి మంటలు, మ్యూజికల్ చైర్, డార్జ్‌బాల్, పాస్‌ద బాల్ అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల మహిళలు ఈనెల 12లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలోవాలన్నారు. వివరాలకు 9704879799, 9392529730 నంబర్లను సంప్రదించాలన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

నాగాయలంక, జనవరి 6: విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అవనిగడ్డ కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వై. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అవనిగడ్డ బార్ అసోషియేషన్ అధ్యక్షులు అందె శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ, చట్టాలను ప్రతి వ్యక్తి తెలుసుకుంటే జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోగలుగుతారన్నారు. అనంతరం న్యాయ వ్యవస్థ పనితీరును వివరించారు. ర్యాగింగ్‌ను ప్రోత్సహించకూడదన్నారు. లోక్ అదాలత్ సభ్యులు గురుపత్తి శ్రీనివాసరావు, పర్చూరి హనుమాన్ రామకృష్ణ తదితరులు బాలచట్టాలను వివరించారు. కరస్పాండెంట్ ఆకుల రత్నరావు, అకాడమి డైరెక్టర్ ఎవివి శేషబాబు, మండల పారాలీగల్ అడ్వైజర్ సబ్బినేని అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ఘంటసాల, జనవరి 6: మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట, గుండాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం స్థానిక జలధీశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో పోలీసు హెచ్చరికలతో కూడిన గోడపత్రికలను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గొర్రెపాటి లీలాకృష్ణయ్య, శ్రీనివాస్, భాషా పాల్గొన్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యం

కోడూరు, జనవరి 6: మహిళలు అన్ని రంగాల్లో రాణించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాధ్ తెలిపారు. శనివారం పోటుమీద పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, లక్షాధికారులను చేయాలన్న సంకల్పంతో డ్వాక్రా మహిళలకు అతి తక్కువ వడ్డీలకు బ్యాంకు రుణాలు అందిస్తునామన్నారు. రైతు రథం పథకం కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు అందిస్తునామన్నారు. అర్హులకు ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, సబ్సిడీ రుణాలు అందించటం జరుగుతుందన్నారు. సర్వశిక్షాభియాన్ 6.50 లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీపీ భీమయ్య, జడ్పీటీసీ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న బుద్ధప్రసాద్

- ప్రభుత్వ జూనియర్ కళాశాల
- వార్షికోత్సవ సభలో బుద్ధప్రసాద్

అవనిగడ్డ, జనవరి 6: విజ్ఞానం వల్లనే ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, కారణజన్ములను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం శనివారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సనకా నాగమునీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ఈ సీమ మట్టి ఎంతో మహోన్నతమైందనీ, ఇక్కడ జన్మించిన ఎందరో మహనీయులు దేశవిదేశాల్లో గొప్పపేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇంటర్నెట్, సెల్‌ఫోన్‌లను విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, మంచిని గ్రహించేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. నాగాయలంక మండలం చోడవరంకు చెందిన లంకా సుందరం ఓ వంట బ్రాహ్మణుడి కుమారుడనీ, ఆ సమయంలో ఉద్యోగం సంపాదించుకోలేక విశాఖపట్నం వెళ్లి ఎంపీగా గెలుపొందిన విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాక పార్లమెంటులో జవహర్‌లాల్ నెహ్రూను ధీటుగా ఎదుర్కొన్న నేత అనీ, తొలి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారంటూ కేవలం విజ్ఞానమే ఆయన ఆ స్థాయికి ఎదిగేందుకు కారణమైందన్నారు. సంస్కారవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దటంలో విద్యార్థుల పాత్ర తగ్గుముఖం పట్టడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. ఉత్తమమైన ఆశయాలతో ముందుకువెళ్లిన ప్రతి వ్యక్తి వెనుక గురువు ఉన్నారన్న విషయాన్ని మరువరాదన్నారు.

అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పూర్వపు సమితి మాజీ అధ్యక్షులు అన్నపురెడ్డి సత్యనారాయణ, సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, లేడీయాంప్తిల్ ప్రిన్సిపాల్ దామోదర్, హెచ్‌ఎం పద్మారాణి, సజ్జా గోపాలకృష్ణ, గాజుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించకపోవడం దారుణం



గిట్టుబాటు ధరపై అధికారులను ప్రశ్నిస్తున్న రైతు

- జన్మభూమి గ్రామసభలో రైతుల ఆందోళన

మోదుమూడి(అవనిగడ్డ రూరల్),జనవరి 6: గిట్టుబాటు ధర లభించక రైతులు తల్లడిల్లుతుంటే రైతుసంక్షేమమే ధ్యేయమని చెప్పుకునే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవటం దారుణమంటూ మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు, రైతు నారాయణలు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మోదుమూడిలో సర్పంచ్ తోట వెంకట నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో జన్మభూమి కమిటీ సభ్యులు గాజుల మురళీకృష్ణ ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తుండగా రైతులు నిరసన వ్యక్తంచేశారు. జన్మభూమి కమిటీ ప్రతినిధి బచ్చు వెంకట నాథ్‌ప్రసాద్ జోక్యం చేసుకుని పట్టిసీమ ద్వారా సాగునీరు అందించినప్పటికీ గిట్టుబాట ధర కల్పించలేదంటూ ఆందోళన చేయటం సరికాదన్నారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు మాట్లాడుతూ, గిట్టుబాటు ధర కల్పించటానికి కృషిచేస్తున్నట్టు తెలిపారు. పలువురు మహిళలు తమకు మూడో విడత పొదుపు నిధులు విడుదల చేయలేదనీ, ఏ అధికారిని అడిగినా పట్టించుకోవటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ఆసియా, ఎండీవో సునీతాశర్మ, సాగునీటి సంఘ అధ్యక్షుడు తోట రాంప్రసాద్, ఏవో శుభహారిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శరైతు బచ్చు రఘునాథప్రసాద్‌ను సన్మానించారు. గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు భోగిపండ్లు పోశారు.

నవ్యాంధ్రలో కేడీసీసీదే అగ్రస్థానం



సభలో ప్రసంగిస్తున్న పిన్నమనేని వెంకటేశ్వరరావు

- దేశంలో మూడోస్థానం
- ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని

కోడూరు, జనవరి 6: నవ్యాంధ్రప్రదేశ్‌లో అగ్రస్థానం కేడీసీసీ బ్యాంక్‌దేనని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎంను ఉపసభాపతి బుద్ధప్రసాధ్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పిన్నమనేని మాట్లాడుతూ, రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తక్కువ వడ్డీతో రుణాలను రైతాంగానికి అందిస్తున్నారన్నారు. రుణమాఫీలో భాగంగా కోడూరు మండలానికి రూ.6.77 కోట్లు రైతులకు అందించారన్నారు. దేశంలో 376 కేడీసీసీ బ్యాంక్‌లు ఉండగా, తమ కేడీసీసీ బ్యాంక్ మూడో స్థానంలో నిలిచిందన్నారు.

సకాలంలో రైతులకు తక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వటం, గృహ నిర్మాణాలు, వ్యాపారాలకు రుణాలను అందించటంలో ముందుందన్నారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, అవనిగడ్డ నియోజకవర్గంలో అధికంగా కేడీసీసీ బ్యాంక్ ద్వారానే అధిక మొత్తంలో రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఎంపీపీ మాచర్ల భీమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ సీఈవో ఎ. సుబ్రమణ్యం, డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, జడ్పీటీసీ శ్రీనివాసరావు, సర్పంచ్ దాసరి విమల, రింగారెడ్డిపాలెం, ఉల్లిపాలెం, బడేవారిపాలెం, వీకొత్తపాలెం, విశ్వనాథపల్లి సొసైటీ అధ్యక్షులు బడే రమణ, రేపల్లి పిచ్చేశ్వరరావు, కడవపల్లి శ్రీనివాసరావు, తోట రాంబాబు, కొక్కిలిగడ్డ శివన్నారాయణ, తోట బాబూరావు, పీహెచ్‌సీ చైర్మన్ సాయిబాబు, డీసీ జగన్మోహనరావు, వైస్ చైర్మన్ కాగిత రామారావు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఈవో శారదాకుమారి

సుబ్రహ్మణ్యేశ్వరుని బ్రహ్మోత్సవాలు 21 నుంచి

మోపిదేవి, జనవరి 6: మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి నిర్వహిస్తున్నట్టు ఈవో ఎం.శారదాకుమారి తెలిపారు. శనివారం దేవస్థానం కార్యాలయంలో బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆమె ఆవిష్కరించారు. 21న స్వామిని పెండ్లి కుమారుని చేయటంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఈవో చెప్పారు. 22న కల్యాణం, 23న రథోత్సవాలు జరుగుతాయన్నారు. పర్యవేక్షకులు మదుసూధనరావు, అర్చక బృందం పాల్గొన్నారు.



వలంటీర్లతో స్వచ్ఛ సారథులు డీఆర్కే దంపతులు

ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

పాగోలు(చల్లపల్లి), జనవరి 6: ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయమని స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు పేర్కొన్నారు. చల్లపల్లి వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాగోలు, మేకావారిపాలెం జంగిల్ క్లియరెన్స్ చేపట్టి, రహదారులను పరిశుభ్ర పరిచారు. శిబిరాన్ని సందర్శించిన డీఆర్కే దంపతులు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా విద్యార్థి దశలోనే సేవాభావంతో ముందుకు సాగుతున్న యువత విద్యలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.కోటేశ్వరరావు, ప్రాతూరి శాస్త్రి, రావెళ్ల శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న పాలేకర్

ప్రకృతి సేద్యంతో నీరు ఆదా

- వ్యవసాయంలో వృథా అవుతున్న 90 శాతం విద్యుత్, నీరు
- యాజమాన్య పద్ధతులతో మేలు
- ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

గుంటూరు (ఆంధ్రజ్యోతి), జనవరి 6 : ప్రస్తుతం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నీరు, విద్యుత్ 90 శాతం వృథా అవుతున్నట్లు ప్రకృతి సేద్యం, పెట్టుబడి లేని సాగు సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. వృథా అవుతున్న 90 శాతాన్ని ఆదా చేసి దానిని ఇతర రంగాలకు ఉపయోగించుకుంటే దేశం అన్ని విభాగాల్లో ముందంజలో ఉంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో ఏడో రోజు శనివారం ప్రకృతి సేద్యం శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. పాలేకర్ మాట్లాడుతూ పొలాలకు నీళ్లు పెట్టే సమయంలో సాలును వదిలి మరో సాలుకు నీరు అందే విధంగా చూడాలన్నారు. ఈ విధంగా మార్చి మార్చి నీరు పెడుతుంటే భూమి అంతా తడుస్తుందన్నారు. నీరు పెట్టని సాలులో పంటల ఆకులతో భూమిని కప్పాలన్నారు. ఈ ఆకుల ద్వారా భూమిలో ఉండే వేళ్లు ఆహారాన్ని తీసుకుంటాయన్నారు. విద్యుత్ వాడకంలో కూడా సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే 90శాతం ఆదా చేయవచ్చన్నారు. భూమిలో సేంద్రియ కర్బనం 2.5 శాతం ఉండాలన్నారు. మన భూముల్లో 0.2శాతం కర్బనం ఉందన్నారు. కర్బనం 2.5 శాతం ఉంటే వరి ఎకరానికి 120 క్వింటాళ్ళు పండుతుందన్నారు. కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు మాట్లాడుతూ ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులను ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో విషతుల్యాలు చేరి అంతర్జాతీయ మార్కెట్‌లో మన ఉత్పత్తులను ఇతర దేశాలు దిగుమతి చేసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3 - 4 ఏళ్లలో పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యం అమలు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వ్యవసాయ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. ఏప్రిల్ - సెప్టెంబరులో విశాఖ, అనంతపురం జిల్లాల్లో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. జేసీ 2 ముంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రకృతి సేద్యంపై రైతుల దృష్టిని పెంచామన్నారు. సదస్సులో వ్యవసాయశాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్, ఏవో రవి తదితరులు ప్రసంగించారు.

ప్రకృతి సేద్యంపై రైతుల్లో చర్చలు

పాలేకర్ ప్రసంగం పూర్తయిన తరువాత శిక్షణకు హాజరైన వారు బృంద చర్చల్లో పాల్గొంటున్నారు. ఇతర దేశాలు, నగరాల నుంచి ఐటీ రంగంలో ఉన్న సమారు 500 మంది, జీరో బడ్జెట్ సేద్యం విభాగంలో పనిచేస్తున్న సుమారు 5వేల మంది అధికారులు, ఉద్యోగులు, సుమారు రెండు వేల మంది రైతులు ఆయా చర్చల్లో భాగస్వాములు అవుతున్నారు. ఆవుతో 30 ఎకరాలు ఎలా పండుతుందంటూ రైతులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఈ దశలో ఫాలేకర్ రెండు రోజుల క్రితం వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలను మూసి వేయాలని లేదా సిలబస్ మార్చాలని చేసిన ప్రకటనపై అధికారులు, ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు.

హాజరైన రైతులు




ప్రకృతి సేద్యమే దిక్కు..



సీమ నుంచి కరువును తరిమేయ్యాలంటే ప్రకృతి సేద్యమే దిక్కు. 30 ఏళ్ల నుంచి వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నా. ఏటేటా నష్టాలే.. 2007 నుంచి ప్రకృతి సేద్యానికి మారా. ఈ సేద్యంలో నీటి వినియోగం చాలా తక్కువ. దీంతో సాగు హాయిగా సాగుతోంది. వ్యవసాయంతో పాటు పాడిని వృద్ధి చేశా. 30 ఆవులు ఉన్నాయి. లీటర్ ఆవుపాలు రూ.72కు అమ్ముతున్నా. బియ్యం కేజీ రూ.75 విక్రయిస్తున్నాను.

- నరసింహారెడ్డి, చిత్తూరు

పదేళ్ల కిందట పాలేకర్‌తో సభ ఏర్పాటు చేశా..



పాలేకర్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి సారిగా 2008లో 700మందితో కృష్ణా జిల్లాలో సభ నిర్వహించా. అప్పటి నుంచి ప్రకృతి సేద్యంలో 3 ఎకరాల్లో కూరగాయలు, 30 ఎకరాల్లో పామాయిల్ సేద్యం చేస్తున్నా. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో మనుషుల ఆరోగ్యానికి, భూ ఆరోగ్యానికి ఈ సేద్యం ఎంతో మేలు చేస్తుంది. ఈ సేద్యం అభివృద్ధికి అన్నపూర్ణ ట్రస్టు ఏర్పాటు చేసి రైతులను చైతన్యం చేస్తున్నాం.

- కడియాల రాఘవరావు, కృష్ణా జెడ్పీటీసీ మాజీ చైర్మన్

ఎగుమతులపై దృష్టి..

బీటెక్ అయిన తరువాత స్టార్టప్ కంపెనీ మొదలు పెట్టాలనుకుంటున్నా. ఏదైనా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి వ్యాపారం చేద్దాం అనుకున్నా. ప్రకృతి సేద్యంలో పండించిన పంటలకు డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిసింది. అందుకే ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యా. ఇక్కడ రైతులతో ఇంటరాక్ట్ అవుతున్నా. వారు పండించే పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే రెట్టింపు ఆదాయం వస్తుంది.

- సత్య జాహ్నవి, గుంటూరు

ప్రకృతి సేద్యం ప్రయత్నిస్తా..



పంటలకు సంవత్సరానికో కొత్త తెగులు వస్తుంది. అది అంతుపట్టక వేల రూపాయల ఖరీదైన పురుగు మందులు పిచికారి చేస్తున్నాం. ఫలితం శూన్యం. ఖర్చులు పెరుగుతున్నాయి. దిగుబడులో మాత్రం మార్పు లేదు. ఎకరా మిరప తోటకు 15 నుంచి 20 బస్తాలు ఎరువులు చిమ్ముతున్నాం. ఈ పరిస్థితుల్లో ఈ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రయత్నిందాం అనుకుంటున్నాం.

- భవనం జయరామిరెడ్డి. తాళ్ళూరు

వారసత్వ సంపదను పరిరక్షిద్దాం

- ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్
- అమరావతిలో సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలు ప్రారంభం

అమరావతి, జనవరి 6: వారసత్వ సంపద పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. అమరావతిలో శనివారం ఆయన సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారసత్వ కట్టడాల అభివృద్ధి కంటే పరిరక్షణ ప్రధానమన్నారు. అమరావతి అభివృద్ధిలో ఎవరైనా ఆటకం కల్పిస్తే సహించేది లేదన్నారు. అమరావతి వారసత్వ సంపద పరిరక్షణకు ప్రొఫెసర్ గల్లా అమరేశ్వర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్ కళాశాల ప్రొఫెసర్, మానవాభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరక్టర్ డాక్టర్ మీనాక్షీ జైన్ మాట్లాడుతూ అమరావతి చరిత్రకు సంబంధించిన పూర్తి సమాచారంతో తమ కళాశాలకు చెందిన విద్యార్థులతో చిత్రాలు గీయించామన్నారు. గల్లా అమరేశ్వర్ మాట్లాడుతూ సంక్రాంతి జీవన వారసత్వ సంబరాల్లో రంగవల్లులు, యోగా, కూచిపూడి నృత్యాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వరకు సంబరాలు జరుగుతాయని తెలిపారు. అనంతరం అతిథులను అమరేశ్వర్ ఘనంగా సన్మానించారు.





బొబ్బిలి వీణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, సంబరాలలో నృత్యం చేస్తున్న వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్

హస్త కళా వస్తు ప్రదర్శన ప్రారంభం

అనంతరం లేపాక్షి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆమరావతి వారసత్వ కేంద్రంలో ఏర్పాటు చేసిన హస్తకళా వస్తువులు, చేనేత ప్రదర్శనను ఎమ్మెల్యే కొమ్మాలపాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతనిచ్చి ప్రోత్సహించాలని సూచించారు. ఈ నెల 15 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది. లేపాక్షి జిల్లా మేనేజరు సుబ్బారావు, ప్రొఫెసర్ మీనాక్షీ జైన్, గల్లా అమరేశ్వర్, బలరాం, మల్లాది విష్ణు, జానీ, సర్పంచ్‌లు జి.నిర్మలాదేవి, యలమంద, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్3కి టెండర్ల ఆహ్వానం

- ఫిబ్రవరి 5 ఆఖరు తేది



గుంటూరు (కార్పొరేషన్), జనవరి 6 : గుంటూరు నగరంలోని మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగురోడ్డు ఫేజ్3కి టెండర్లు ఆహ్వానించారు. రూ.33 కోట్లతో పనులు చేపట్టేందుకు సీఆర్డీయే టెండర్లను ఆహ్వానించింది. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఫిబ్రవరి 5లోగా టెండర్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదించారు. వచ్చే నెలాఖరులోగా ఫేజ్ 3 పనులు ప్రారంభం కానున్నాయి. ఆర్టీవో కార్యాలయం నుంచి పలకలూరు రోడ్డు వరకు ఫేజ్ 3 కింద అభివృద్ధి చేయనున్నారు.

ఇల్లే కదా స్వర్గసీమ



కేఎంవీ సంస్థ రూపొందించే విల్లా నమూనా ఇదే

- అందుబాటులో విదేశీ, స్వదేశీ ఇంటీరియర్స్
- సందర్శకులకు ప్రత్యేక బహుమతులు
- నేటితో ముగియనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షో

పెనమలూరు రూరల్ : ఇల్లే కదా స్వర్గసీమ అనేలా నిర్మించుకునేందుకు కావాల్సిన అత్యాధునిక ఉత్పత్తులను ఒకే చోటకు చేర్చిన క్రెడాయ్ ప్రాపార్టీ షో సందర్శకులను ఆకట్టుకుంటోంది. 'ఆంధ్రజ్యోతి', ఏబీఎన్ మీడియా పార్టనర్‌గా ఏ వన్ కన్వెక్షన్ హాలులో ప్రారంభమైన ఈ ప్రదర్శన ఆదివారంతో ముగియనుంది. క్రెడాయ్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటైంది. సొంతంటిని నిర్మించుకోవడం, మనకు నచ్చిన ధరలో నచ్చిన ప్రాంతంలో కొనుగోలు చేయడమే కాదు... ఆ ఇంటిని సుందరంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన ఇంటీరియర్స్, బాత్‌రూం, బెడ్ రూం, కిచెన్‌లలో వినియోగించే వస్తువుల అమరికకు ఈ క్రెడాయ్ పదర్శన ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దేశంలో, రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన ఆయా సంస్థలు అత్యాధునిక విదేశీ, స్వదేశీ ఉత్పత్తులను ఒక చోటకు చేర్చి క్రెడాయ్ ప్రదర్శన ద్వారా ప్రజల ముందుకు తీసుకు వచ్చాయి. జర్మనీ, ఇటలీ లాంటి దేశాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తయారు చేసిన హౌజ్ ఇంటీరియర్స్, మెటీరియల్స్‌తో పాటు స్వదేశంలోని ఆయా సంస్థలు తయారుచేసిన నాణ్యమైన ఆధునిక ఉత్పత్తులను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు.



ఇళ్ల నిర్మాణ నమూనాలను పరిశీలిస్తున్న సందర్శకులు

గోడలకు రంగులు

నివాసాల లోపల, బయట గోడలను మన అభిరుచులకు తగినట్లు రంగులతో సరికొత్త ఆకృతిలో తీర్చి దిద్దేందుకు ముంబైకి చెందిన డీబీఎస్ కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. మెషిన్‌గన్‌ల ద్వారా ఈ పెయింటింగ్‌ను గోడలకు అప్లై చేస్తారు. స్క్వేర్ ఫీట్ చొప్పున, డిజైన్‌ను బట్టి పెయింటింగ్ ధర ఉంటుంది. డ్యూరా ఫైన్ 1 స్క్వేర్ ఫీట్ రూ 25 నుంచి 65, డ్యూరా స్టోన్ రూ 75 నుంచి 125, డ్యూరా బబుల్ స్ప్రే రూ, 125, డ్యూరా గ్రానైట్ 25 నుంచి 60 ఇలా పెం ం ు ం టి ం గ్ మోడ ల్స్ ను బట్టి .ర ం లున్నాయి.



స్నానాల గదిలో నాణ్యమైన పంపులు



ఏషియన్ పెయింట్స్ సంస్థ తయారు చేసిన బాత్ రూం, వాష్‌బేషిన్‌ల వద్ద వినియోగించే పంపుల ధర రూ. 600 నుంచి 18 వేల వరకు ఉన్నాయి. రూ.18 వేల ఖరీదైన గోల్డెన్ రష్ ట్యాప్ అత్యాధునిక పద్ధతిలో రూపొందించారు.

అద్భుతంగా మోడల్ విల్లా

గన్నవరం ఎయిర్‌పోర్టుకు తొమ్మిది కిలో మీటర్లు, బెంజ్‌సర్కిల్‌కు ఏడు కిలో మీటర్ల దూరంలో తాడిగడప వందడుగుల రోడ్డులో కేఎంవీ కొత్తగా అత్యాధునిక పద్ధతిలో మోడల్ విల్లాను రూపొందిస్తోంది. త్రిబులెక్స్ విల్లాగా నామకరణం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, డ్యూప్లెక్స్, త్రిబులెక్స్ ఇలా రెండు ఫ్లోర్ల మోడల్ విల్లాను నిర్మిస్తున్నారు. నిర్మాణంలో సింగపూర్‌కు చెందిన వోవ్ కంపెనీ టెక్నాలజీతో గదుల నిర్మాణం, విల్లా నలువైపులా ఖాళీ స్థలం, నివాసంలోని టీవీ, ఫ్రిజ్, ఏసీలను బయట నుంచి కంట్రోల్ చేసే విధంగా ఆటోమెషిన్ విధానాన్ని ఏర్పాటు చేశారు. 255 స్క్వేర్ ఫీట్ ఉన్న ఈ విల్లా వెల రూ 3 కోట్లు.

బహుమతుల ప్రదానం నేడు

క్రెడాయ్ అసోసియేషన్ వారు రెండు రోజులుగా వీక్షకులకు కూపన్లు అందిస్తున్నారు. ఆదివారంతో ప్రదర్శన ముగుస్తున్నందను ఈ కూపన్‌లను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ముగ్గురికి బహుమతులు అందజేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రమణారావు తెలిపారు. ప్రథమ బహుమతి 43 ఇంచెల శ్యామ్‌సంగ్ హెచ్‌డీ ఎల్‌ఈడీ టీవీ, ద్వితీయ బహుమతి ఐఎఫ్‌డీ వాషింగ్ మెషిన్, తృతీయ బహుమతి 192 లీటర్ల సామర్థ్యం గల శ్యామ్‌సంగ్ ఫ్రిజ్ అందించనున్నట్లు తెలిపారు.

బీసీల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- సీఎంకు బీసీ సంఘం నివేదిక
- 50 శాతం రిజర్వేషన్ల కల్పనకు చొరవ చూపాలి

గవర్నర్‌పేట, జనవరి 6 : బీసీల సమగ్రాభివృద్ధికి రూ. 20 వేల కోట్లతో ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్ అభిప్రాయపడ్డారు. సూర్యారావుపేటలోని ఒక హోటల్‌లో శనివారం బీసీ సంఘం సమావేశం జరిగింది. బీసీల అభివృద్ధికి రాజకీయ పాలసీ ఆవశ్యకతను వివరిస్తూ 26 అంశాలతో రూపొందించిన నివేదికను సీఎంకు పంప ుతున్నట్లు పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా రాష్ట్రం చొరవ తీసుకోవాలని సూచించారు. విద్య ఉద్యోగాల్లో క్రీమిలేయర్ విధానాన్ని తొలగించి 52 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టాలని సూచించారు బీసీ కార్పొరేషన్‌కు ఏటా రూ. 10 వేల కోట్లు నిధులు కేటాయించడంతో పాటు కులవృత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పూర్తి వసతులతో జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు 10 బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వాలని నివేదికలో కోరారు. బాలికల గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు పూర్తిస్థాయిలో బోధనా సిబ్బందిని నియమించి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.



బీసీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్

జన్మభూమిలో జిల్లా ఫస్ట్

- అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం- రూరల్ , జనవరి 6 : జన్మభూమి నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మొదటి ర్యాంకు అభించిందని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం వెల్లడించారు. మచిలీపట్నంలో శనివారం కలెక్టర్ బంగ్లా నుంచి జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జన్మభూమిలో తొమ్మిది అంశాలలో నాలుగు ర్యాంకులు వచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యం-ఆనందం, జన్మభూమి- మా ఊరు అంశాల్లో మొదటి స్థానం, విద్యా వికాసానికి రెండో స్థానం, సాధికార మిత్రకు ఏడో స్థానం లభించిందని , మొత్తంగా మొదటి ర్యాంకు వచ్చిందన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ, కృత్తివెన్ను గరిశపూడి గ్రామప్రత్యేకాధికారులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే జన్మభూమి దరఖాస్తులు అప్‌లోడ్ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌లో ఈ అంశం లేవనెత్తారని తెలిపారు. కార్పొరేషన్‌కు సంబంధించి ఏడు వేల అర్జీలు అప్‌లోడ్ కావల్సి వుందని వేగం పెంచాలన్నారు. అప్‌లోడ్‌కు మొబైల్ యాప్ బాగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. . డీఆర్వో బి.ఆర్. అంబేద్కర్, ఆర్‌డీవో జె. ఉదయభాస్కర్, మునిసిపల్ కమి షనర్ జస్వంత్‌రావు, సీపీవో జగన్మోహనరావు, డీఐవో శర్మ పాల్గొన్నారు.



సంక్షిప్తం

జగన్ యాత్రను జనం పట్టించుకోరు

- మంత్రి దేవినేని ఉమా

ముదినేపల్లి, జనవరి 6 : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పాదయాత్రను జనం పట్టించుకోవడం లేదని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు హెద్దేవా చేశారు. ముదినేపల్లి మండలం సింగరాయ పాలెంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనం గుర్తించని పాద యాత్ర వృధా అని జగన్ తెలుసు కోలేకపోతున్నారని విమర్శించారు. పాద యాత్ర కేవలం ముఖ్యమంత్రిని విమర్శించేందుకే పరిమితం అయ్యింది కాని ప్రజల సమస్యలు తెలుసుకునే విధంగా లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను మించి జగన్ చేస్తున్న ఆర్థిక సంబంధమైన హామీలు చూసి జనం నవ్వుకుంటున్నారని మంత్రి ఉమా వ్యాఖ్యానించారు.

పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి

- ఈమని శివనాగిరెడ్డి



పార్థీశ్వరాలయం శిథిలాల వద్ద ఈమని శివనాగిరెడ్డి, దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు గూడపాటి పద్మశేఖర్, బీరక ప్రసాద్, దుర్గగుడి ఇఇ భాస్కర్

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) చారిత్రక, పురాణ ప్రసిద్ధ పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించి, మెట్ల మార్గం లేదా కాలినడక మార్గాలను ఏర్పాటు చేయాలని పురావస్తు పరిశోధకుడు, కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి సూచించారు. ఇటీవల జరిగిన దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఇంద్రకీలాద్రిపై దుర్గగుడికి అనుబంధంగా ఎగువన ఉన్న పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించాలని తీర్మానం చేశారు. ప్రస్తుతం ఈ గుడి ఎలా ఉంది ? అక్కడ ఏమేమి ఉన్నాయన్న దానిపై పరిశీలనకు ట్రస్ట్ బోర్డు సభ్యులు గూడపాటి పద్మశేఖర్, బీరకప్రసాద్, ఆలయ ఇఇ భాస్కర్‌లు శనివారం కొండపైకి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులు అధ్యయనం చేసిన తరువాత ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఇక్కడి చారిత్రక, పురాణ ప్రశస్తి ప్రజలకు మరింతగా తెలిసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు ఈ ఆలయాన్ని చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ పదో శతాబ్దం నాటి శాసనాలున్నాయని తెలిపారు.

సుందరీకరణలో జాప్యం చేస్తే సహించం

గుణదల , జనవరి 7 : సుందరీకరణ పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని అమరావతి అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఏడీసీ సీఎండీ) డి.లక్ష్మీ పార్థసారథి అధికారులను హెచ్చరించారు. రమేష్ హాస్పటల్ జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు 16వ నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పచ్చదనం సుందరీకరణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ప్రముఖులు పర్యటించే రహదారిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. రహదారికి పశ్చిమ ముఖంగా ఏడీసీ అటవీ విభాగం అధికారులు అందమైన మొక్కలు, కాలి బాటల పక్కన గ్రీనరీ, పాదచారులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రిళ్లు రహదారి శోభాయమానంగా దర్శనమిచ్చేందుకు ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలను వేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు. ఏడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రత్న కుమార్, చీఫ్ ఇంజనీర్ టి. మోజెస్‌కుమార్, సీనియర్ ఇంజనీరు ఎం.సూర్యారావు, అటవీ విభాగం అధికారులు హుస్సేన్, ఎం.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రీనరీ పనులను పరిశీలిస్తున్న ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి

సంక్షిప్తం

అగ్ని ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

● ఆరుగురికి గాయాలు

విజయవాడ, జనవరి 6 : కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడలోని లోహశుద్ధి కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. జీఎస్ అలే కంపెనీ ఇనుమును కరిగించి విడి భాగాలను తయియారు చేస్తోంది. శనివారం సాయంత్రం ఇనుము కరిగిస్తుండగా ఉష్ణోగ్రత స్థాయిని మించిపోవడంతో బాయిలర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివశంకర్ కుమార్(33) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తీవ్రంగా గాయపడిన పటమటకు చెందిన ముబారక్ (30)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు.

మిగిలిన కార్మికులు ఒడిసాకు చెందిన రమేష్ నాయక్, సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందిన వి.బాబా ప్రసాద్, ఎండీ జబ్బార్, మొజాహిద్దీన్, బిహార్‌కు చెందిన ఉమాశంకర భారతీ, అహ్మద్ తీవ్రంగా గాయపడ్డారు. గొల్లపూడి ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. వారిలో అహ్మద్, సత్యనారాయణ పరిస్థితి విషమం గా ఉంది. బాధితులను కలెక్టర్ లక్ష్మీకాంతం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

అనుమతి లేని నిర్మాణాల నిలిపివేత

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: కృష్ణాజిల్లా పెనమలూరు మండలంలోని యనమలకుదురులో అనుమతి లేకుండా జరుగుతున్న 4 నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు శనివారంనాడు అడ్డుకున్నారు. కొన్నిటి సెంట్రింగ్ తొలగించడంతోపాటు మరి కొన్నింట్లో బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణ పనులను నిలిపివేయించారు. వ్యవసాయ జోన్‌లో నిర్మాణాలు చేపట్టరాదని, కాదని జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు పొందిన అనంతరమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీలేఖ, కరుణ పాల్గొన్నారు.

నిర్మాణ అనుమతులపై అవగాహన

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాజధానిలోని ఎల్పీఎస్ లేఅవుట్లలో నిర్మించే భవనాలకు 'బిమ్ బేస్డ్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బీబీఏఎస్)'లో అనుమతులను మంజూరు చేసే ప్రక్రియపై సీఆర్డీయే అధికారులు, ఇంజినీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఆర్కిటెక్ట్‌లకు సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భవన ప్లాన్ల 3-డి మోడల్‌ను రివెట్ (ఆర్.ఐ.వి.ఇ.టి) సాఫ్ట్‌వేర్‌లో తయారు చేసిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుందంటూ, సదరు ప్రక్రియ గురించి సవివరంగా తెలియజేశారు. సదరు ప్లాన్లను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగాధికారులు పరిశీలించి, అన్నీ సరిగ్గా ఉంటే అనుమతులు మంజూరు చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో సీఆర్డీయే సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్లు చిట్టేల మధుసూదనరావు, టి.నరేంద్రనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ ప్లానర్ ఆర్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



● రూ.80 కోట్లతో కామన్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ ● ఫుడ్ పార్కులోకి వచ్చే పరిశ్రమలన్నింటికీ ఉపయోగం ● త్వరలో శంకుస్థాపన

మల్లవల్లికి ఫుడ్‌పార్క్‌కు..

మరో మణిహారం



విజయవాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 6: మల్లవల్లి మెగా ఫుడ్‌పార్క్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అవసరాల కోసం కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) ఏర్పాటుకు రంగం సిద్ధమైది. రూ.80 కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటుకానుంది. సీపీసీ ఏర్పాటుకు ఏపీఐఐసీ పిలిచిన టెండర్లలో పాలు పంచుకున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ సంస్థ దీని నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను దక్కించుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి హర్ శిమ్రత్‌కౌర్‌తో దీనికి శంకుస్థాపన చేయాలనుకున్నప్పటికీ ఆమె రాకపై స్పష్టత లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించాలని ఏపీఐఐసీ భావిస్తున్నట్టు సమాచారం. కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) రాకతో మెగా ఫుడ్‌పార్కుకే కళ రాబోతోంది. మెగా ఫుడ్ పార్కులో కేంద్ర ప్రభుత్వ ఇండస్ట్రియల్ కారిడార్ పోర్షన్‌కు సంబంధించి ఇప్పటికే ఏపీఐఐసీ అధికారులు ఆన్‌లైన్‌లో ప్లాట్ల వివరాలు పెట్టారు. పలు సంస్థల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఆయా సంస్థలను పిలిచి ప్రతినిధి బృందాలతో చర్చలు జరపాల్సి ఉంది.

ఫుడ్ పార్క్‌కే తలమానికం..

సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) అనేది మెగా ఫుడ్ పార్కుకే తలమానికం. మెగా ఫుడ్ పార్కులో వివిధ ఫుడ్ ప్రాసెసింగ్, ఆహార అనుబంధ పరిశ్రమలు వస్తాయి. ఈ పరిశ్రమలన్నింటికీ కామన్‌గా ఉండే అవసరాలు కొన్ని ఉంటాయి. వాటి కోసమని ఖరీదైన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సీపీసీ సేవలను తీసుకుంటే సరిపోతుంది. దీనిలో జ్యూస్ ఎక్సకవేటర్లు ఉంటాయి. ఆహార ఉత్పత్తులను ప్యాకింగ్ చేసే యూనిట్, ఆహార ఉత్పత్తులను భద్రంగా ఉంచటానికి వేర్ హౌసింగ్, ఆహార ఉత్పత్తులను నిల్వ ఉంచటానికి కోల్డ్‌స్టోరేజ్, ఫ్యాక్టరీ షెడ్లు వంటివి ఉంటాయి. ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలంటే కోట్లాది రూపాయల ఖర్చు అవుతుంది. అదేదో కామన్‌గా ఉపయోగించుకునే అవకాశం ఉంటే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. మనీష్ ఫ్లోర్ మిల్స్ వారు దీనిని నిర్మించటంతో పాటు మూడు సంవత్సరాల పాటు దీని నిర్వహణ కూడా చేపడతారు. ఈ సంస్థద్వారా సేవలు పొందాలనుకునే యూనిట్ల నుంచి స్వల్పంగా యూజర్ ఛార్జీలను ఈ సంస్థ వసూలు చేస్తుంది.

వైభవోపేతం.. గాయత్రీ యజ్ఞం

● చినకాకానిలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభం ● తరలివచ్చిన భక్తులు ● ఆశీర్వచనాలు అందుకున్న మంత్రి ప్రత్తిపాటి



మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు తిలకం దిద్దుతున్న బ్రిజ్‌మోహన్‌గౌర్

మంగళగిరి రూరల్, జనవరి 6: మంగళగిరి మండలం చినకాకాని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో శనివారం అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. యాగంలో ప్రధాన ఘట్టమైన దేవపూజ ఉదయం 7.30 గంటలకు ఆరంభమైంది. యజ్ఞశాలకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళా భక్తులు తీసుకొచ్చిన 11 వేల మంగళ కలశాలను యాగశాల ప్రాంగణంలోని 502 యజ్ఞ కుండాల చుట్టూ ప్రతిష్టించి ప్రత్యేకంగా కలశారాధన నిర్వహించారు. 1926 నుంచి తేజోమయంగా ప్రజ్వరిల్లుతున్న అఖండ జ్యోతి నుంచి ప్రత్యేక అగ్నిని యజ్ఞాచార్యులు తీసుకురాగా 502 యజ్ఞ కుండాలలో అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. యజ్ఞ ప్రధానాచార్యులు విశ్వగాయత్రీ పరివార్ ప్రధాన కార్యకర్తలు డాక్టర్ బ్రిజ్ మోహన్‌గౌర్, పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా రుత్విక్కులందరు అన్ని యజ్ఞ కుండాల వద్ద అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. ఒక్కో యజ్ఞ కుండలం వద్ద నాలుగు దంపతుల జంటల చొప్పున మొత్తం 502 కుండాల్లో ఒకసారి నాలుగున్నర వేలమంది కూర్చుని గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. సాయంత్రం పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల ధార్మిక ప్రవచనం జరిగింది. గాయత్రీ యజ్ఞం విశిష్టత, నైతిక విలువలు, ఇతర ధార్మిక విషయాలపై వారు తమ ప్రవచనాలను అందించారు. భక్తి సంగీత విభావరి కొనసాగింది. రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మహాయజ్ఞశాలకు విచ్చేసి యజ్ఞ ప్రధానాచార్యుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మంగళగిరి మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, ఆకుల ఉమామహేశ్వరరావు, మన్నెం రమేష్, గోవాడ రవి తదితరులు మంత్రి వెంట ఉన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి యజ్ఞశాలకు విచ్చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ దక్షిణ ప్రాంత ప్రతినిధి అశ్వనీ సుబ్బారావు, మంగళగిరి గాయత్రీ ట్రస్ట్ అధ్యక్షులు భోజనపల్లి ప్రసాద్, సీతారామశర్మ (బహదూర్), పేర్ల వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



ప్రత్యేక జ్యోతులను తీసుకు వస్తున్న విదేశీ భక్తులు



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్సీ రామకృష్ణ, మన్నవ


టీడీపీ, బీజేపీ దొందూ దొందే..

● పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి ● రఘువీరా డిమాండ్



మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

గన్నవరం జనవరి 6 : పోలవరం నిర్మాణంలో టీడీపీ, బీజేపీలు పేరుగొప్ప కోసం కొట్టుకుంటున్నాయని ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ఆరోపించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్రకు వెళుతున్న ఆయనకు శనివారం గన్నవరంలో పార్టీ నేతలు స్వాగతం పలికారు. పట్టణంలోని తీన్‌మూర్తి చౌక్‌లో నెహ్రూ, ఇందిర, రాజీవ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రాజెక్టును వీళ్ళేదో ఉద్ధరించినట్టుగా చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. పోలవరాన్ని కేంద్ర నిధులతోనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7నుంచి 10వతేదీ వరకూ పాదయాత్ర చేపడుతున్నట్టు పేర్కొన్నారు. రూ.16వేలకోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తే ఇప్పుడు దానిని రూ.58వేల కోట్లకు పెంచారన్నారు. పోలవరం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మ, అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్, పీసీసీ అధికార ప్రతినిధి వింత సంజీవరెడ్డి, కిసాన్‌సెల్ రా ష్ట్ర కన్వీనర్, కొమ్మినేని మల్లిఖార్జునరావు, నర్రా సులోచన రాణి, ప్రదీప్, రవికుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐ లవ్ ఎంటీఎం లోగో వద్ద మంత్రులు

అదరహో



▸▸ ఉర్రూతలూగించిన యువ కెరటాల ప్రదర్శనలు

యువ కెరటాలులో విద్యార్థుల నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. మొదటిరోజు శనివారం ప్రధాన వేదికపై విద్యార్థులు నిర్వహించిన మిక్స్‌డ్ సాంగ్స్, జానపద నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. సంప్రదాయ కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బాల కళాకారులు స్టెప్‌లతో అదరగొట్టారు. గత అనుభవాల దృష్ట్యా మేలైనవి ఎంపిక చేయడం వల్ల నాల్గవ మారు నిర్వహిస్తున్న ఈ యువ కెరటాలు కార్యక్రమం ప్రేక్షకులకు అడుగడుగున నవ్యతను చేకూర్చింది. దాదాపు 60 ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నృత్య ప్రదర్శనలు అందించారు. ఈ కార్యక్రమాలను పాఠశాలల సూపర్‌వైజర్ యు.శ్రీనివాసరావు, బ్రహ్మం, యాంకర్ బాలు నిర్వహించారు. విద్యార్థులకు మంత్రి రవీంద్ర, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, గోపీచంద్, తలారి సోమశేఖర్‌లు అభినందించారు. - మచిలీపట్నం-టౌన్



సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థినుల జానపద నృత్యం



రామకృష్ణ పబ్లిక్ స్కూల్



శ్రీచైతన్య టెక్నో విద్యార్థుల నృత్యం



జార్జి కారనేషన్ హైస్కూల్ విద్యార్థులు



శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు



యువకెరటాలకు హాజరైన విద్యార్థులు

ఆలోచింప చేసిన స్టాల్స్

▸▸ ప్రత్యేకత సంతరించుకున్న రోబోటెక్స్

స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో వివిధ స్టాల్స్‌లోని సాంకేతిక పరికరాలు, వర్కింగ్ మోడల్స్ విద్యార్థులను ఆలోచింపజేశాయి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి దర్పణం పట్టాయి. స్థానిక ఎస్.వి.హెచ్. ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విద్యార్థులు నూతన ఒరవడిలో రోడ్ బ్రిడ్జిని ప్రదర్శించారు. ఎలక్ట్రికల్ విద్యార్థులు వైర్‌లెస్ పవర్ ట్రాన్స్మిషన్‌ను, స్మార్ట్ ట్రాఫిక్ సిస్టం, టెర్రరిస్టు డిటెక్షన్ సిస్టంను ప్రదర్శించారు. మెకానికల్ విద్యార్థులు డిఫెరెన్షియల్ గేర్‌బాక్స్, కంప్యూటర్ సైన్సు విద్యార్థులు సెస్టా 2కె 18 లో ప్రదర్శించిన ప్రాజెక్టులను, వెబ్ డిజైనింగ్ లను ప్రదర్శించారు. ఎన్‌ఆర్‌ఐ సోనికా చంద్ సారథ్యంలో బందరు ఇకె బాలభాను విద్యాలయం టీచరు హిమబిందు సహకారంతో విద్యార్థులు రోబోటెక్స్‌ను ప్రదర్శించారు. తాళ్ళపాలెం టీచరు ఎం.వెంకటేశ్వరమ్మ, తపసిపూడి టీచరు పార్వతి మార్గదర్శకంలో విద్యార్థులు ప్రదర్శించిన రోబోటెక్స్ ఆకట్టుకున్నాయి. యుద్ధ సమయంలో సైనికులు వినియోగించే అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ లెన్స్‌ను బెల్ కంపెనీ స్టాల్‌లో ప్రదర్శించారు. విజన్ కెమెరాలు, పాజిల్ నైట్ విజన్ బెల్ ఇంజనీర్లు యుగంధర్, హరి ప్రదర్శించారు.



బాలభాను విద్యాలయంలో రోబోటెక్స్‌ను చూస్తున్న విద్యార్థులు



గేమ్స్ స్టాల్ వద్ద విద్యార్థులు

భవిష్యత్ బందరుదే

యువకెరటాలులో ప్రజాప్రతినిధుల ఉద్ఘాటన



స్పీకరు కోడెలను సన్మానిస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల తదితరులు

మచిలీపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : బంగారు భవిష్యత్ బందరుకు సొంతమవుతుందని, బందరు పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని తద్వారా ఉపాధికి అనేక అవకాశాలు వస్తాయని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. యువ కెరటాలు-2018 కార్యక్రమాన్ని స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో శనివారం స్పీకర్ కోడెల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి యువకెరటాలు దోహదపడతాయన్నారు.

యువత కోసం యూత్ పాలసీ: మంత్రి యనమల

యువత కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, దానిలో భాగంగానే యూత్ పాలసీ అమలు చేయనుందని ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. వరుసగా ఐదేళ్ల నుంచి బందరులో యువ కెరటాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. యువతను సరైన మార్గంలో నడిపించడానికి యువ కెరటాలు దోహదపడతాయనడంలో సందేహం లేదన్నారు.

బందరు అభివృద్ధిని ఎవరూ ఆపలేరు : మంత్రి దేవినేని ఉమా

ఎవరు అడ్డుపడినా పోర్టు నిర్మాణాన్ని, బందరు అభివృద్ధిని ఆపలేరని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. త్వరలో పోర్టు పనులు ప్రారంభమవుతాయని, 2019 నాటికి మచిలీపట్నం ఓడరేవుకు నౌకలు రావడం ఖాయమన్నారు. ఇందుకు అవసరమైన సాధన సాక్షాత్తు సీఎం చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఆయన సంకల్పం తప్పక నెరవేరుతుందన్నారు.

ముందడుగు వేయాలి: మంత్రి నక్కా ఆనందబాబు

బందరుకోసం యువత ముందడుగు వేయాలని సాంఘికసంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహంగా యువకెరటాలు జరుగుతున్నాయన్నారు. మానవ వనరులను ముఖ్యమంత్రి గుర్తించారని, అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారన్నారు.

దుమ్ము లేపాలి: మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం యువతలో ఏదైనా సాధించాలనే కసి, పట్టుదల పెరగాలని, సభకు అధ్యక్షత వహించిన న్యాయశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సత్తా చాటడానికి యువకెరటాలలో దుమ్ము దులపాలన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన బందరు అభివృద్ధికి నోచుకోక పోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అధిగమించి ఇప్పుడు అభివృద్ధికి బాటలు పడబోతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుకు తగ్గ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.

పోర్టుతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : ఎంపీ కొనకళ్ళ

పోర్టుతోనే ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. యువతలో ఉత్తేజం నింపుతున్న యువకెరటాలు మధుర స్మృతిగా మిగిలిపోతాయన్నారు. వివేకానంద స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉపాధికి దోహదపడే పోర్టు నిర్మాణానికి భూములు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన భారత్‌లో యువత ప్రగతికి చిహ్నాలన్నారు. యువత శక్తి యుక్తులను వెలికితీయడానికి యువ కెరటాలు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ తాతయ్య, ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నారాయణప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ చంటి, నాయకులు బూరగడ్డ రమేష్‌నాయుడు, ఇలియాస్‌పాషా, కుంచేనాని, నారగాని ఆంజనేయప్రసాద్, కుర్రా నరేంద్ర, పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తినదాసు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవంలో నేడు

సివి సాహిత్యవేదికపై

- 3 నుంచి 5.45 వరకు నవల - విమర్శ
- 6 నుంచి 7 వరకు దేవీ ప్రసాద్ ఛటోపాధ్యాయ శతజయంతి సభ
- 7 నుంచి 8 వరకు ప్రజాశక్తి పుస్తకాల ఆవిష్కరణలు
- 8 నుంచి 9 వరకు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాల ఆవిష్కరణ

అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై

- సాయంత్రం 6 గంటలు నన్ను ప్రభావితం చేసిన పుస్తకంపై ప్రముఖుల ప్రసంగాలు

మాకొద్దీ నల్లదొరతనం

ఈ పుస్తకాన్ని కుసుమ ధర్మన్న రచించాడు. కుల వ్యవస్థ దాష్టికాన్ని తన రచనలు, క్రియాశీల ఉద్యమాల ద్వారా ఎలుగెత్తి చాటాడు. నేడు దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను పరిశీలిస్తే కుసుమ ధర్మన్న రచనలు ఈ నాటికీ ఎంత ప్రాముఖ్యత కలిగి వున్నాయో అర్థమవుతోంది. గత పాతికేళ్లలో సరళీకృత ఆర్థిక విధానాలు వచ్చాక సంపద పెరిగింది. అభివృద్ధి జరిగింది. కాని ఆ ఫలాలు కొద్ది మందికే అందుతున్నాయని అంబానీలు, ఆదానీలు కోట్లకు పడగలెత్తుతుంటే సామాన్యుల దుస్థితి పాతాళంలోకి పోతోందని పుస్తకంలో ప్రధాన సారాంశం.





రైతు నేస్తం పుస్తకం

రైతు నేస్తం పబ్లికేషన్స్‌కు పాఠకుల నుంచి ఆదరణ అనుకున్నంత కనిపించక పోయినా ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు, రైతు నేస్తం యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి అనే విషయాలు మాత్రం స్పష్టంగా వివరిస్తున్నారు. ఈ పబ్లికేషన్స్‌లో వ్యవసాయ, వాటి అనుబంధ రైతులు, ప్రకృతి వ్యవసాయం, గో సంజీవిని, చిరుధాన్యాల వంటకాలు, పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపల పెంపకం వంటి వాటిని గురించి ఇంటి వద్ద నుంచే స్వయంగా ఆచరించడానికి యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.



మనసులో మాట

తెలుగు కథలకు ఆదరణ తగ్గలేదు

» అంబటి సీతారామయ్య, మేనేజర్, తెలుగు ట్రస్టు



తెలుగు కథల పుస్తకాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పుస్తక మహోత్సవానికి వచ్చి పాఠకులు కొంటున్న పుస్తకాలే దీనికి నిదర్శనం. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరి ఆలోచనలు, అభిరుచులకు అనుగుణంగా ప్రచురించిన పుస్తకాలను మా ట్రస్టు స్టాల్స్‌లో పెట్టి విక్రయిస్తున్నాం.

అభ్యుదయ సాహిత్యం పట్ల అభిరుచి

» లక్ష్మయ్య, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్



తెలుగులో అభ్యుదయ సాహిత్యం పట్ల పాఠకుల్లో అభిరుచి వుంది. వారి ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పుస్తకాలు తీసుకురావడంలో ప్రజాశక్తి బుక్ హౌస్ ఎప్పుడూ ముందుంటుంది. మూఢ నమ్మకాలను ప్రోత్సహించే విధంగా ఎప్పుడూ పుస్తకాలు తీసుకురాం. తెలుగులో అభ్యుదయ సాహిత్యంపై దాదాపు 150 టైటిల్స్ ప్రచురించాం. అన్నింటికీ ఒకేరకమైన ఆదరణ కనపడుతోంది పాఠకుల్లో. ప్రేమ, పెట్టుబడి టైటిల్‌తో ఇంగ్లీషులో అచ్చు వేసిన పుస్తకం అమెరికాలో సుమారు లక్షకు పైగా కాపీలు అమ్మకాలు జరిగాయి. తెలుగులో 2000 కాపీలు ముద్రించి విక్రయాలు చేయడం జరిగింది.

దాసుభాషితంకు విశేష ఆదరణ

» కొండూరు తులసీదాస్, డిజిటల్ పబ్లికేషన్స్



శాస్త్ర సమాచార సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా శ్రవణ రంగంలో గణనీయమైన అభివృద్ధి చెందుతోంది. అదే సమయంలో సాహిత్యాభిలాషులు వారికిష్టమైన ఆయా గ్రంథాలను శ్రవణ రూపంలో ఆలకించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో కావ్యాలు, కథారూపాలు, ప్రసిద్ధ నవలలు, హాస్య రచన ప్రధానమైన కథలు, వ్యాసాలు, సంగీత కార్యక్రమాలు శ్రవణం ద్వారా వినడానికి డిజిటల్ పబ్లికేషన్స్ వారు అందుబాటులోకి తెచ్చారు. దాదాపు 300 గంటల నిడివితో అందుబాటులో వున్న 80 శ్రవణ సంచికలను మొబైల్ యాప్ ద్వారా ప్రపంచంలోని మారుమూల దేశాలు, చిన్న, చిన్న పట్టణాల్లో నివసించే 90,000 మంది తెలుగు వారు విని ఆనందిస్తున్నారు.

గతంలో పురాణాలు, ఇతిహాసాలకు ప్రాముఖ్యత వుండేది

» శ్రీనివాసరావు, పబ్లిషర్, నిహిల్, పబ్లికేషన్స్



గతంలో పురాణాలు, ఇతిహాసాలకు ఎంతో ప్రాముఖ్యత వుండేది. కాలక్రమేణా కొంత తగ్గినా మళ్లీ మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ఆధ్యాత్మిక చింతన జనంలో పెరుగుతున్న కొద్దీ పురాణాలు, ఇతిహాసాలు, భగవద్గీత, రామాయణం చదవడం మొదలు పెట్టారు. ఇది ఇప్పటి సమాజానికి అవసరం. మా వద్ద జ్యోతిష్యం, ఆయుర్వేదం, వాస్తు, చలం, రంగనాయకమ్మ సాహిత్యం, యండమూరి, యద్దనపూడి, బీవీ పట్టాభిరామ్, సైకాలజీకి సంబంధించిన రాబిన్ శర్మ పుస్తకాలకు విశేష ఆదరణ కనపడుతోంది. సీఎల్ వెంకట్రావు, కంఠమనేని రాధాకృష్ణలు రచించిన పుస్తకాలు విక్రయిస్తున్నాం. 5000 రకాల పుస్తకాలు తెలుగు, ఇంగ్లీషులో అందుబాటులోకి వచ్చాయి.

పెరిగిన సందర్శకులు

● అధ్యాపకులు, విద్యార్థులు, యువకుల సందడే ఎక్కువ ● వెరైటీ పుస్తకాలు కోరుకుంటున్న పాఠకులు



నగరంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో శనివారం సందర్శకుల తాకిడి అధికంగా కనిపించింది. గత రెండు రోజులతో పోలిస్తే 15 వేల నుంచి 18 వేల మంది సందర్శకులు వచ్చినట్టు అంచనా. వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు ఎక్కువగా వచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి సందర్శకులు తక్కువగా ఉన్నప్పటికీ రాత్రి 7 గంటల నుంచి తాకిడి పెరిగింది. శనివారం నిర్వహించిన నవ్వుల పందిరి వేదిక వద్ద అధిక సంఖ్యలో ప్రేక్షకులు కనిపించారు. తెలుగు అకాడమీ, ఎంఎస్‌కో పబ్లికేషన్స్, విశాలాంధ్ర, పల్లవి, ఆధ్యాత్మిక ప్రచురణలు వున్న స్టాల్స్ వద్ద సందర్శకులు ఎక్కువగా కనిపించారు. భక్తి గీతాలు, ఆధ్యాత్మిక, సాయి పుస్తకాలు, ఏరోజు ఏ మంత్రం జపించాలి? ఏ శ్లోకం పటిస్తే మంచిది వంటి పుస్తకాలకు క్రేజ్ కనిపించింది. విద్యార్థులు తెలుగు అకాడమీ బుక్ స్టాల్ వద్ద హిస్టరీ, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు కొనుగోలు చేశారు. ఇంజనీరింగ్, కంప్యూటర్ విద్యకు ఉపయోగపడే సీడీలను టెక్ విద్యార్థులు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంతో ఆయా స్టాళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మొత్తంగా రెండు రోజుల కంటే సందర్శకుల సందడి ఎక్కువగానే వుంది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ









సహజత్వానికి దగ్గరగా 'ముసిబాస'



ముసిబాస పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ శర్మ తదితరులు

గవర్నర్‌పేట, జనవరి 6 : ముసిబాస (దీర్ఘకవిత) పుస్తకం సహజత్వానికి దగ్గరగా ఉందని మాజీ శాసనమండలి సభ్యుడు ఎంవీఎస్ శర్మ అన్నారు. 29వ పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై శనివారం రాత్రి డాక్టర్ జి.వి.రత్నాకర్ రచించిన ముసిబాస (దీర్ఘకవిత) పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. సభకు కేవీపీఎస్ నాయకుడు ఏ.మాల్యాద్రి అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం శర్మ మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని చదివితే మట్టివాసనలోని కమ్మదనం లభిస్తుందన్నారు. సమాజ మార్పుకు ఉద్యమాలు ముందుకు లాగుతాయని, సమాజమనే చెరువు నుంచి బయటకు వచ్చిన పుస్తకంగా ముసిబాస నిలుస్తుందని అన్నారు. మూసీ నది పరిసర గ్రామాల్లో సాగిన సామాజిక ఉద్యమాల నేపథ్యంలో సాగిన కథాంశమే కవితల రూపంలో వెలువడిందన్నారు. ప్రకాశం జిల్లా పెరిదేపి గ్రామంలోని నాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కవితలు సాగాయన్నారు. పుస్తకాన్ని విశ్లేషించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ సులభమైన మాటలే కవిత్వంలో కనిపిస్తున్నాయన్నారు. ఇది ఒక బయోగ్రఫీలా, నవలలా ఉందన్నారు. ముసిబాస కవిత్వమైనా పాత్రలు ఉన్నాయన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా దళితవాడల్ని ప్రేరణ చేసిన పుస్తకమన్నారు. ఏటి ఒడ్డున ఉండే గ్రామాలు, వాటి స్థితిగతుల్ని చక్కగా కవి వర్ణించారని అన్నారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ దళిత వర్గాలను విడగొట్టే కొత్త పద్ధతులు పాలకులు అవలంభిస్తున్నారని, దళిత ఉద్యమాల్లో ఉండే రచయితలు వీటిని పూర్తిగా అవగాహన చేసుకుని దళితుల మధ్య ఐక్యత సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పుస్తక రచయిత డాక్టర్ జి.వి. రత్నాకర్, వరప్రసాద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపద పుస్తకాలే

» ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



స్టాల్ ప్రారంభిస్తున్న చాగంటి కోటేశ్వరరావు



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి

విజయవాడ కల్చరల్, జనవరి 6: వారసులకు ఇవ్వవలసిన సంపద పుస్తకాలేనని, పుస్తకాలు చదవటం మొదలుపెట్టి వారసత్వానికి ఈ సంప్రదాయాన్ని అందిస్తే గొప్ప వంశాన్ని నిలబెట్టవచ్చునని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్వరాజ్యమైదానంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనలో సీవీ సాహిత్య వేదికపై రెండో సదస్సుగా ఎమ్మెస్కో రూపొందించిన చాగంటి ప్రసంగాల పుస్తకాలు, లలితా సహస్రనామం, మహేశ్వరవైభవం, పంచనదుల ప్రాశస్త్యం, రమణ మహర్షి తత్వం, రామాయణ ధర్మం పుస్తకాలను హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు ఆవిష్కరించారు. మంచి పుస్తకాలు కానుకగా ఇచ్చి పిల్లలను గొప్ప సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. జీవితంలో ఎదురయ్యే తీవ్రతలను పుస్తకాలు చదవటం వలన వాటిని ఎదిరించి నిలదొక్కుకోగలరని అన్నారు. మహానుభావుల జీవిత చరిత్రలను పుస్తకాల ద్వారా తెలుసుకొని గొప్ప స్ఫూర్తిని పొందాలన్నారు. జాషువా, అబ్దుల్ కలాం, అంబేద్కర్, నెల్సన్ మండేలా, అడవి బాపిరాజు, కంచి పరమాచార్య, కొండా వెంకటప్పయ్య, ఘంటసాల వంటి వ్యక్తులను ఉదహరిస్తూ వారి జీవితాలకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ప్రతి కళాశాలలో ప్రతి వారం ఒక పుస్తక పరిచయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థుల శైలిలో మంచి మార్పు కనిపిస్తుందన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతిని తన ప్రవచనాలతో ఎంతో ప్రభావితం చేశారన్నారు. ఆయన ప్రవచనాలు సన్మార్గాన్ని చూపించే దీపాలన్నారు. ఫలాపేక్ష రహితంగా ఆయన ప్రవచనాలు చేయటం అభినందనీయమన్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ తాను ధర్మాన్ని పాటిస్తూ ప్రజలకు ధర్మమైన విషయాలను బోధించటం చాగంటికే చెల్లిందన్నారు. ఎమ్మెస్కో, శివకామేశ్వరి బుక్‌స్టాల్స్‌తో పాటు పిల్లల పుస్తకాల మరో స్టాల్‌ను ఆయన సందర్శించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెస్కో విజయకుమార్ పాల్గొన్నారు.

తీవ్ర ఒత్తిడే ఆత్మహత్యలకు కారణం



సదస్సులో ప్రసంగిస్తున్న విద్యావేత్తలు

గవర్నర్‌పేట, జనవరి 6 : చదువు నేర్పుతున్న విద్యాలయాల ప్రాంగణాలు, ఇంటిలో తల్లిదండ్రులు పెట్టే ఒత్తిడిలే విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. ఒత్తిడిలేని చదువులు తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వం, సమాజంపై ఉందని వివరించారు. పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై శనివారం రాత్రి విద్యార్థుల ఆత్మహత్యలపై సదస్సు జరిగింది. కీలకోపన్యాసం చేసిన శాసనమండలి సభ్యుడు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యావిధానంలో వచ్చిన పోటీతత్వం వల్ల ఇటీవల కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు బాగా పెరిగాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో అధిక మార్కుల ఆశ, పాఠశాలలు, కళాశాలల మధ్య ర్యాంకుల పోటీ కారణంగా విద్యార్థులు డిప్రెషన్‌కు గురౌతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా కార్పోరేటీకరించబడిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల గణాంకాలు పరిశీలిస్తే విద్యపేరుతో జరుగుతున్న ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటేనే వీటికీ ముగింపు లభిస్తుందని, కార్పోరేట్ సంస్థలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ట్రస్ట్ ప్రతినిధి రహ్మానుద్దీన్, విద్యావేత్తలు సురేష్, శివరామ్ తదితరులు ప్రసంగించారు.

కథ చెపుతాను.. ఊ కొడతారా!


» పుస్తక మహోత్సవంలో కథల సందడి..



కథ చెపుతాను..ఊ కొడతారా..! అంటూ ప్రాంగణంలోని 84వ నంబర్ స్టాల్ సందర్శకులను తన వద్దకు రప్పించుకుంటోంది. డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లోకి ప్రవేశించగానే మనకు ఓ కథల రేడియో కనిపిస్తుంది. ఇంతకూ ఈ రేడియో మనకు కథలు చెప్పదు. అది బొమ్మ మాత్రమే. అక్కడ ఉన్న రవిశంకర్ మనకు కోరుకున్న కథను ఆసక్తిగా వినిపిస్తారు. ప్రధానంగా 72 కథలకు సంబంధించిన డిస్‌ప్లేని ఇక్కడ ఏర్పాటు చేశారు. కథకూ వయసుకూ కూడా ఇక్కడ సంబంధం ఉంటుంది. ఏ వయస్సు వారికి ఏమి కథ చెప్పాలో రవిశంకర్‌కు బాగా తెలుసు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసింది. పూర్వం అమ్మలు, అమ్మమ్మలు, బామ్మలు పిల్లలకు కథలు వినిపిస్తూ ఉండేవారని, అది వారి మనో వికాసానికి దోహదపడేదని, ఈ పరుగుల ప్రపంచంలో వారికి కథలు చెప్పేవారు కరవైపోయారని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కథలు చెప్పడం, వినడం ద్వారా పిల్లలు, వయస్సు మీరిన వారు, విద్యార్థుల్లో పఠనా శక్తి పెరుగుతుందంటున్నారు ఈయన. ఇక్కడ కథలు విని ఆనందించడానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో స్టాల్ వద్దకు వస్తున్నారు.

డిస్కవరీ..

» ఆర్కియాలజీ తవ్వకాల విశేషాల సమాహారం







చరిత్ర అంటే ఆసక్తి ఉండని వారెవరుంటారు? అందులోనూ క్రీస్తు పూర్వం నాటి చరిత్ర అంటే ఎంతో ఉత్సుకతను రేపుతుంది. మనకు తెలియని నాగరికతల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుంది. ఇలాంటి వారి కోసమే ఈ 'డిస్కవరీ' పుస్తకం. ఆర్కియాలజీ తవ్వకాలలో బయల్పడిన నాగరికతల చరిత్ర ఈ డిస్కవరీ పుస్తకంలో నిక్షిప్తమై ఉంది. దాదాపు నాలుగు వందల పేజీలతో ఈ పుస్తకం ఉంది. ఆయిల్‌పెయింటింగ్ కలర్స్‌తో మంచి పేపర్ మీద ముద్రించటంతో ఫొటోలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈజిప్ట్ నాగరికత విశేషాలు ఇందులో ఉన్నాయి. మమ్మీల గురించి, ఆ రోజుల్లో లభ్యమైన శిలాజాల గురించేకాక, నాటి పనిముట్లు, మతాచారాలకు సంబంధించిన చారిత్రక ఆనవాళ్ళు ఇందులో మనల్ని ఆకట్టుకుంటాయి.

కొలువుతీరిన బాలల పుస్తకాలు

» పుస్తక ప్రదర్శనలో జోరుగా అమ్మకాలు





పుస్తక మహోత్సవంలో కొన్ని వందల రకాల బాలల పుస్తకాలు కొలువుతీరాయి. పిల్లల్లో దాగి వున్న మేధో సంపత్తిని పెంపొందించడం, వారిలో పుస్తకాల పట్ల జిజ్ఞాస కలిగించడానికి కొత్తపల్లి.. పిల్లల పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. కొత్తపల్లి ప్రచురణలు స్టాల్ (నెంబరు 46, 47)లో వందకు పైగా పిల్లల మేధోశక్తికి ఉపయోగపడే ప్రచురణలున్నాయి. చందమామ మాస పత్రిక తరహాలోనే గత ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నో పుస్తకాలు.. ప్రత్యేకించి పిల్లలే స్వయంగా రాసిన పుస్తకాలను మార్కెట్‌లో పరిచయం చేస్తున్నారు. వీటి ధర సైతం చాలా తక్కువగా ఉంది. మంచి అందమైన బొమ్మలతో చూడడానికి ముచ్చటగా ఉన్న కొత్తపల్లి పుస్తకాలు పుస్తక ప్రదర్శనలో అకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా సగంపైగా బొమ్మలు సైతం పిల్లలు వేసినవే ఉండడం ఇందులో ప్రత్యేకత. వీటిని కొనుగోలు చేయడానికి వివిధ పాఠశాలల నుంచి చిన్న పిల్లలు ఇక్కడకు వచ్చి వారి అభిరుచులకు అనుగుణంగా ఉన్న వాటిని చూసి కొనుగోలు చేస్తున్నారు.

భక్తుల మనోభావాలు కాపాడాలి

శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి

మోపిదేవి, జనవరి 6 : ఆగమశాస్త్ర విధానం ప్రకారం నడుస్తున్న హిందూ దేవాలయాల్లో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పూజావిధానాలు అమలు చేయాల్సిన బాధ్యత దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు, వైదిక సిబ్బందిపై ఉందని శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి చెప్పారు. శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరాలయాన్ని ఆయన సందర్శించారు. స్వామికి విశేష పూజలు జరిపారు. ప్రధాన అర్చకులు బుద్ధు పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి, శేషవస్త్రాలతో శివస్వామిని సత్కరించారు. ఆలయ పర్యవేక్షకులు మదుసూధనరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభిషేకాలు, నిత్యకల్యాణం, నాగప్రతిష్ఠ చేయు ప్రదేశాలను శివస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలు వివాదాలకు దారితీస్తున్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన మోపిదేవిలో స్వామివారికి అభిషేకాలు రెండుచోట్ల నిర్వహించటం, నాగప్రతిష్ఠ ధరలు పెంచి ఆలయానికి దూరం చేయటం భక్తుల మనోభావాలు దెబ్బతీసేవిగా ఉన్నాయన్నారు. స్వయంభువుగా కొలువై ఉన్న స్వామివారికి నేరుగా అభిషేకం కల్పించుకునే అవకాశం భక్తులకు కల్పించాలని శివస్వామి డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగలోగా భక్తుల కోర్కెలకు అనుగుణంగా మార్పుచేయని పక్షంలో వంద మంది స్వాములతో దేవస్థానం వద్ద బైఠాయిస్తానని హెచ్చరించారు. బీజేపీ నాయకులు చిరువోలు బుచ్చిరాజు, తుమ్మల సురేష్‌బాబు, అద్దంకి నాగరాజు, అరజా చలపతి, వి.శ్రీహరి పాల్గొన్నారు.


శివస్వామికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు

పీఠాధిపతులు..ఉన్నతాధికారుల సూచనల మేరకే..

శివస్వామి డిమాండ్లపై ఆలయ అధికారులు, అర్చకులు స్పందించారు. ప్రస్తుతం రసాయనాలతో కూడిన పాలు, ఇతర పదార్థాలతో అధికంగా అభిషేకాలు చేస్తే మూలవిరాట్టు దెబ్బతింటుందని శృంగేరి, కంచి పీఠాధిపతులు, ఉన్నతాధికారులు చేసిన సూచనల మేరకే అభిషేకాలు రెండు ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు ఈవో శారదాకుమారి, ప్రధాన అర్చకుడు బుద్ధు పవన్‌కుమార్ శర్మ, యాజ్ఞిక బ్రహ్మ కొమ్మూరి ఫణికుమార్‌శర్మలు తెలిపారు. దేవాలయంలో అర్చకుల పేరుతో బయటి పురోహితులు నాగప్రతిష్ఠలకు డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వచ్చినందున అర్చకుల సూచన మేరకు ఆలయానికి చెందిన కల్యాణమండపంలో దేవస్థానం ఆధ్వర్యంలో నాగప్రతిష్ఠలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

రారండోయ్.. ముగ్గులు వేద్దాం..

- **ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**
- **గుడివాడ, తిరువూరు, విజయవాడల్లో నేడు**

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చక్కని చుక్కల ముగ్గులకు వేళయింది. సంక్రాంతిని పురస్కరించుకుని ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు ముగ్గుల పోటీల్లో పాలు పంచుకునేందుకు మహిళామణులు అధిక సంఖ్యలో సిద్ధమయ్యారు. గుడివాడలో ఎన్టీఆర్ స్టేడియం, తిరువూరులో జడ్పీ బాలికల పాఠశాల, విజయవాడ మాచవరంలోని ఎస్ఆర్ఆర్ సీవీఆర్ కళాశాల గ్రౌండుల్లో రంగవల్లుల పోటీల సంబరాలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఉదయం 9.30 గంటలకే పోటీదారులు గ్రౌండ్లకు చేరుకోవాలి. మూడు కేంద్రాల్లో రంగవల్లులకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. వేడుకల్ని ముఖ్య అతిథులు ప్రారంభించి విజేతలకు బహుమతులను అందించనున్నారు. ఈ పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే ప్రతి ఒక్కరూ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి వుంటుంది. ముగ్గుల రంగులు ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 90 నిమిషాలు. ప్రతి కేంద్రంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి కింద రూ.5,000, రెండో బహుమతి కింద రూ 3,000, మూడో బహుమతి కింద రూ.2,000 నగదు బహుమతి అందించనున్నారు.

పోర్టు నిర్మాణానికి రెండు వేల ఎకరాలు చాలు

- **మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు**

ఉయ్యూరు, జనవరి 6: బందరు పోర్టు నిర్మాణానికి రెండువేల ఎకరాల భూమి ఖచ్చితంగా సరిపోతుందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. శనివారం ఉయ్యూరులోని తన నివాసంలో బందరు పోర్టు నిర్మాణం, భూసేకరణపై ముఖ్యమంత్రి వైఖరిని తప్పుపట్టారు. దేశంలో పలు మేజర్ పోర్టులు రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించబడుతుంటే బందరు సమీపంలో సముద్రం లోతు తక్కువగా ఉన్నందున మూడు నుంచి ఐదు బెర్తుల నిర్మాణం దృష్టిలో ఉంచుకుని రెండు వేల ఎకరాల భూమి సరిపోతుందన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా ఉండగా బందరు పోర్టుకు 5,200 ఎకరాలు అవసరంలేదని 1200 ఎకరాలలోపు భూమి సరిపోతుందని స్పష్టంగా ప్రకటించడం మరచిపోయారా అన్ని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా భావనపాడులో పోర్టు నిర్మాణానికి 5,700 ఎకరాలభూమి సేకరించాలని ప్రతిపాదించగా రైతుల ప్రతిఘటనతో 2050 ఎకరాలకు తగ్గించారని గుర్తుచేశారు. రెండు వేల ఎకరాల భూమి సరిపోయే పోర్టు నిర్మాణానికి 5200 ఎకరాలు భూసమీకరణ లేదా సేకరణ విధానంలో తీసుకోవాలని ప్రయత్నించడం సబబుకాదని హితవుపలికారు. తమిళనాడు రాష్ట్రంలో యి ప్పటికే మూడు మేజర్‌పోర్టులు ఉండగా రూ. 25 వేల కోట్లతో కొలాచల్ వద్ద నాల్గవమేజర్ పోర్టు నిర్మాణం ప్రారంభమైందని, పశ్చిమ బెంగాల్‌లో రెండో మేజర్‌పోర్టు సాగర్ వద్ద నిర్మాణం అవుతుందన్నది తెలియజేస్తూ సీఎంకు వినతిపత్రం పంపుతున్నట్టు వడ్డే వెల్లడించారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

9
7 2
5 7 6
4 6 ? 8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



[redacted] వార్తలు



పద్మ మృతదేహం

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఎ.కొండూరు, జనవరి 6: మండల కేంద్రమైన ఎ.కొండూరు గ్రామంలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. మైలవరం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన బొద్దు పద్మకు ఎ.కొండూరు గ్రామానికి చెందిన కిషోర్‌కు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. పద్మ శుక్రవారం ఉదయం సొంత పొలంలో పత్తి తీసేందుకు వెళ్లింది. సాయంత్రం సమయంలో సమీపంలోని మామిడి చెట్టుకు ఆమె ఉరి వేసుకున్నట్లు కొందరు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మృతురాలి తల్లి సుంకర వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు.



కనసానపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో మృతిచెందిన రితీష్‌కుమార్

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

ఆగిరిపల్లి, జనవరి 6: మండల పరిధిలోని కనసానపల్లి గ్రామం వద్ద శనివారం ట్రాక్టర్ ఢీకొని కనసానపల్లి గ్రామానికి చెందిన బుర్రి రితీష్‌కుమార్(23) అలియాస్ నాని మృతిచెందాడు. శనివారం రితీష్‌కుమార్ తన తండ్రి వెంకటేశ్వరరావును బుల్లెట్ వాహనంపై ఎక్కించుకుని నెక్కలంగొల్లగూడెం అడ్డరోడ్డులోని వారి పొలం వద్దకు తీసుకువెళ్లి దించాడు. తిరిగి వస్తుండగా కనసానపల్లి గ్రామం నుంచి నెక్కలంగొల్లగూడెం ధాన్యం లోడుతో వస్తున్న ట్రాక్టర్ మలుపు వద్ద బుల్లెట్‌ను ఢీకొట్టింది. రితీష్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు ఆగిరిపల్లి ఎస్సై ఎం.ఎల్ కృష్ణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

స్తంభాన్ని ఢీకొన్న కారు

తిరువూరు, జనవరి 6: వేగంగా వస్తున్న కారు రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. శనివారం ఉదయం పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరు కారులో హైదరాబాద్ నుంచి వస్తున్నారు. పట్టణంలోని రాజుపేట ప్రాంతంలో కారు ముందు టైరు పంచరు పడి అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొనగా స్తంభం మూడు ముక్కలుగా విరిగింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

మహిళల ఆత్మగౌరవమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి ఉమామహేశ్వరరావు

పామర్రు, జనవరి 6: తెలుగింటి ఆడపడుచులందరూ ఆత్మగౌరవంతో జీవించాలని నూరు శాతం బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు కళ్లలో ఆనందం నింపేందుకు నదులు అనుసంధానం చేసి అవసరమైన సాగునీరు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్రప్రదేశ్ క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలనిస్తోందన్నారు. విద్యార్థులకు ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం 1,044 రకాల వైద్యసేవలు అందిస్తున్న మనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి పేదవాడు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పొందాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల ద్వారా అనేక మంది లబ్ధిపొందుతున్నారన్నారు. బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ గుజవర్తి ఉదయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన మాట్లాడుతూ, పట్టిసీమ ద్వారా రైతాంగానికి నీరు అందించి పుష్కలంగా పంటలు పండే విధంగా చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అధికారులను ప్రజల ఇళ్ల ముందుకు తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించడం టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి పేదవాని సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. చంద్రన్న బీమా, పేదలకు పింఛన్లు తదితరాలు అందిస్తున్నామన్నారు.



కొండిపర్రులో జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా. పక్కన ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన తదితరులు

మండలంలోని బల్లిపర్రు, రిమ్మనపూడిలో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో సర్పంచ్‌లు దున్న నాగేశ్వరరావు, జువ్వనపూడి మోహన్, ఎంపీపీ దగ్గుబాటి ఉష, మండల ప్రత్యేకాధికారి కె.సుబ్రహ్మణ్యం, నోడల్ అధికారి జానకిదేవి, తహసీల్దారు పద్మకుమారి, విద్యుత్‌శాఖ, వ్యవసాయ శాఖ ఏఈలు నాగమల్లేశ్వరరావు, రంగనాదబాబు, ఇతర శాఖల అధికారులు, టీడీపీ నేతలు కుదరవల్లి ప్రవీణ్‌చంద్, పెదపూడి నాగేశ్వరరావు, వీరంకి మోహన్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ శంకర్‌బాబు, విజయశేఖర్, తమ్మారెడ్డి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

రొయ్యూరు గ్రామసభ రసాభాస

- మినుము నష్టపోయిన రైతుల పేర్లు నమోదులో పక్షపాతం చూపారని ఆగ్రహం
- తీవ్ర గందరగోళం, అధికారుల పైకి కుర్చీలెత్తిన రైతులు

రొయ్యూరు(తోట్లవల్లూరు), జనవరి 6: మండలంలోని రొయ్యూరులో శనివారం సాయంత్రం జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభ రసాభాసగా మారింది. సర్పంచ్ లుక్కా సుబ్బారావు అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ ఏర్పాటు చేశారు. గతేడాది తలమాడు తెగులుతో మినుము పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు అన్యాయం చేశారని సుమారు 50 మంది రైతులు గందరగోళం సృష్టించారు. పక్షపాతంగా పేర్లు నమోదు చేశారని మండిపడ్డారు. ఈ గందరగోళంలో కొందరు అధికారులపైకి కుర్చీలు సైతం లేపి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రైతులను సముదాయించినా ఆందోళన కొనసాగించారు. ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్ కూడా వ్యవసాయాధికారి శివప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సక్రమంగా గుర్తించలేదని ఆ రోజున దర్నా చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు.

వ్యవసాయాధికారి మాట్లాడుతూ, పొలంలో మినుము పంట ఉన్న రైతుల పేర్లను నమోదు చేశామన్నారు. ఎవరికీ కావాలని అన్యాయం చేయలేదని, ఆనాడు నిబంధనల ప్రకారం నమోదు జరిగిందన్నారు. అలాగే లంకలో ఎస్సీ పీల్డు సొసైటీ భూముల పక్కన దిలీప్ కంపెనీకి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వటంపై మాజీ సర్పంచ్ దాసరి సుందర్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూగర్భ జలాలకు ప్రమాదం వాటిల్లేలా మూడు క్వారీలకు అనుమతులు ఎలా ఇచ్చారని సుందర్‌కుమార్ ప్రశ్నించారు. ఇసుక తవ్వకాల అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పూరిల్లు దగ్ధం

పెడన-రూరల్, జనవరి 6: నేలకొండపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం పూరిల్లు అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన సమ్మెట మధు ఇంట్లోంచి పొగలు రావడం గమనించి స్థానికులు ఇంట్లోని వస్తువులు బయట పడేశారు. ప్రమాదం సమయంలో ఇంట్లో వారు పనుల కోసం బయటకు వెళ్లటంతో కొంత సామాను లోపలే ఉండి పోయిందని స్థానికులు తెలిపారు.

ఈ ప్రమాదంలో రూ.80 వేల ఆస్తినష్టం జరిగినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. వీఆర్వో శ్రీనివాస్ పంచనామా నిర్వహించారు. బాధితునికి ఐదు వేల రూపాయల ప్రభుత్వ సాయం అందుతుందని తహసీల్దారు ఎం.వి.సత్యనారాయణ తెలిపారు.

బస్సు ఢీకొని యువకుడి మృతి

పెద అవుటపల్లి (ఉంగుటూరు) జనవరి 6: చెన్నై - కోల్‌కతా జాతీయ రహదారిపై పెద్ద అవుటపల్లి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గన్నవరం మండలం చిక్కవరం గ్రామ శివారు చింతకుంటకు చెందిన వడ్లమూడి సునీల్ కుమార్ (25) తెంపల్లి రోడ్డులోని ఆంధ్రా ప్యాకేజెస్ కంపెనీలో పని చేస్తున్నాడు. పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతుండగా ఏలూరు వైపు నుంచి విజయవాడ వెళుతున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు హెల్మెట్ ధరించి ఉంటే స్వల్ప గాయాలతో బతికేవాడని స్థానికులు చెబుతున్నారు.

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

పాయకాపురం, జనవరి 6: భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాంబేకాలనీ జీఎఫ్-1 బ్లాకులో ఉంటున్న వేముల ప్రసాద్(28) తాపీపని చేస్తుంటాడు. కృష్ణలంకకు చెందిన తులసీతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. ప్రసాద్ మద్యం తాగే విషయమై పలుమార్లు భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తాయి. 15 రోజుల క్రితం భర్తపై అలిగిన తులసీ పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి కాపురానికి రాకపోవడంతో ప్రసాద్ శనివారం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మోటూరు పంట కాల్వకు నీరివ్వరేం?

గుంటాకోడూరు జన్మభూమి సభలో రైతుల ఆగ్రహం

గుడివాడ రూరల్, జనవరి 6: మోటూరు పంట కాలువలోకి సక్రమంగా నీటిని వదలడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుంటాకోడూరులో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో పలువురు రైతులు మాట్లాడుతూ, రొయ్యల చెరువుల యజమానులు అక్రమంగా తూములు ఏర్పాటు చేసి వృథా నీటిని పంట కాల్వలోకి వదులుతున్నారని, తాము ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. రెవెన్యూ శాఖ కొంత మంది రైతులకు చెరువులు తవ్వడానికి అనుమతులు ఇచ్చి, ముంపు భూములలో చెరువులు తవ్వడానికి అనుమతులు ఎందుకు ఇవ్వరని నిలదీశారు. దీనిపై అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. పది రోజుల్లో మోటూరు పంట కాలువలోకి పెట్టిన అక్రమ తూములను వెంటనే తొలగించాలని, మోటూరు కాలువకు ఎక్కువగా నీటిని వదలాలని ఆయన ఇరిగేషన్ అధికారులను కోరారు. నిబంధనల మేరకు చేపల చెరువులకు అనుమతులు మంజూరు చేయాలని తహసీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తానను కోరారు. గుంటాకోడూరు గ్రామ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు, గ్రామస్థులు శాంతించి సభ ప్రశాంతంగా జరగడానికి సహకరించారు. మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృపావరం పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ మేకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్డీవో



రైతుల ఆందోళనను విరమింపచేస్తున్న గుడివాడ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పూర్ణవీరయ్య(బాబ్జి)

ఐపీఎస్ అధికారి ఉషాకుమారి మాట్లాడుతూ, పిల్లలను తప్పక బడికి పంపించి మంచి పౌరులుగా ఎదగడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారి, కె.జ్యోతి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ అంగడాల వీర్రాజు, అంగడాల రమణ, మాజీ సర్పంచ్ అంగడాల ప్రసాదు, శివ, యర్రపత్ని వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ

పామర్రు, జనవరి 6: పామర్రులోని పలు పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్ అధికార్లు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ తహసీల్దారు వి.ఇందిరాదేవి, ఏడీఏ బాలాజి నాయక్‌లు రెండు బృందాలుగా విడిపోయి దుకాణాల్లో స్టాకు బ్యాచి నెంబర్లు తదితర వాటిని పరిశీలించారు.



దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్‌ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
a) Who is the speaker of these lines ?
Ans: Mr. Henry slater
b) Whom does 'they' denote?
Ans: Elizabeth and Ben Jordan
c) Why did the speaker doubt about their arrival ?
Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
a) Who is the speaker ?
Ans: Mrs.Slater
b) Who are these words addressed ?
Ans: Mr. Slater
c) What does 'they' denote ?
Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
a) What does 'for ages' mean?
Ans: for so long
b) 'They refer to ? '
Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
a) Who is the speaker ?
Ans: Victoria
b)It refers to _______?
Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
a) Which phrase gives the meaning to wear ?
Ans: put on
b) Who is the speaker ?
Ans: Amelia Slater
c) Who had to put them on?
Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
a) Who said this ?
Ans: Victoria
b) Why was the speaker happy?
Ans: Because her grandpa was not dead
c) Why was it assumed that grandpa was dead?
Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
a) Who shared the things between them?
Ans: Amelia ad Elizabeth
b) Why did they share things?
Ans: Because they thought that their father died
c) Whose mother died ?
Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
a) Who is the speaker ?
Ans: The potter
b) Whom did he want to catch ?
Ans: The donkey
c) What did he want to do with him?
Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
a) Who is tall ?
Ans: The horse
b) Why did the potter sigh ?
Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
a) Who does 'they' refer to ?
Ans: People
b) Who is humble ?
Ans: The Potter
c) Why did they think that he is humble?
Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
She hasn't come her for ages
4) Set foot : Enter
He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
They get their eye on money
7) Give away : Give without expecting anything in return
He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
Her might is nothing short of a lion's
10) For certain : Surely
For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

పేదల జీవితాలకు భరోసా.. రైతన్నకు రుణమాఫీ

సీతారాంపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, అరిశేపల్లిలో జన్మభూమి సభలు

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: టీడీపీ ప్రభుత్వం మంచి పాలనతో అందరికీ కానుకలు అందిస్తోందని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, అరిశేపల్లిలో శనివారం ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎంపీపీ మాట్లాడారు. పేదల జీవితాలకు భరోసా ఇస్తూ, రైతన్నలకు రుణమాఫీ చేస్తూ, మహిళల ఆత్మగౌరవం పెంపొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అయన అన్నారు. జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, మాతృత్వ వందనయోజన పథకం కింద రూ.6 వేలు అందిస్తోందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కరువు నివారించడానికి పెద్ద ఎత్తున ఉపాధి పనులు కల్పించి మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. చంద్రన్న బీమా పథకంతో పేద కుటుంబాలకు జీవిత భద్రత కల్పిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో సీమంతాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించారు. సర్పంచులు బెజవాడ లక్ష్మి, మట్టా మోహన్‌నాంచారయ్య, మట్టా వెంకటదాసు, నరిశెట్టి నాగసునీత, ఎంపీటీసీలు కొల్లూరి సురేష్, మురాల దేవి, రాజా రమేష్, పీఏసీఎస్ అధ్యక్షులు మురాల రాంబాబు, కోట ప్రోలు శ్రీనివాసరావు, మండల పార్టీ అధక్ష్యుడు కుంచే నాని, నీటి సంఘ అధ్యక్షులు వీరంకి నాగమునీశ్వరరావు, చండిక ఉపేంద్రబాబు, మట్టా బాలశ్రీను, అరిశేపల్లి ఉప సర్పంచ్ పులి బసవయ్య, తహసీల్దారు నారదముని, ఏఆర్‌ఐ అనురాధ, ఏఎన్‌ఎంలు, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎస్.ఎన్.గొల్లపాలెంలో సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సీతారాంపురంలో జన్మభూమి సభ


అగ్ని ప్రమాద బాధితుడికి సాయం చేస్తున్న చలమలశెట్టి చారిటబుల్ ట్రస్టు సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల పల్లె తాళ్లపాలెంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన చెక్కా రామారావుకు శనివారం చలమలశెట్టి చారిటబుల్ ట్రస్టు సాయం చేసింది. నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, దుస్తులు అందజేశారు. సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, వార్డు సభ్యుడు చెక్కా వెంకట కృష్ణారావు, ట్రస్టు మేనేజర్ చలమలశెట్టి పాండురంగారావు, సభ్యులు మోగంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: యువకెరటాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కళాశాల విద్యార్థులకు హిందూ కళాశాల వద్ద వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. పట్టిసీమ ఫలితాలు, పోర్టు, పోర్టు ఆధారిత పరిశ్రమలు అనే అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. డాన్సు చేసే కళాశాల విద్యార్థులు ముందుగా రిజిస్టరు చేయించుకోవాలన్నారు.

క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: యువకెరటాలు వేదికపై వివిధ సంస్థలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రూపొందించిన క్యాలెండర్లను మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. సైకాలజిస్టు ప్రత్యూష సుబ్బారావు రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి యనమల రామకృష్ణుడు ఆవిష్కరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ తలారి సోమశేఖర్ రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.

ఎన్టీఆర్ అభిమానులు రూపొందించిన క్యాలెండర్, బ్రాహ్మణ సేవా సంఘం నాయకుడు పి.వి.ఫణికుమార్ రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, గోపీచంద్, వేమూరి రామకృష్ణ, అక్కుమహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.


బ్రాహ్మణ సంఘటన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర, బాబాప్రసాద్ తదితరులు

శరవేగంగా వెంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ

కొనసాగుతున్న గర్భగుడి, ముఖ మండపం నిర్మాణాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 6: పట్టణంలోని బలరామునిపేటలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమం వేగంగా జరుగుతోంది. యతిరాజ భవనం ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. గర్భగుడి, ముఖ మండపం నిర్మాణాలు జరుగుతున్నాయి. భగవత రామానుజులు పేరిట నిర్మించిన ఈ యతిరాజ మందిరంలో 1959 నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1962లో భక్తులు కోటి రామ నామాలు రాసిన పత్రాలను ఇక్కడ ఒక స్థూపంలో పొందుపరిచారు. ద్రావిడ శ్రీరామ మహాక్రతువుకు, స్థూపావిష్కరణకు పెదజియర్ స్వామి విచ్చేసి భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభానికి చినజియర్ స్వామిని ఆహ్వానించామని పునరుద్ధరణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కులశేఖర్ ఆళ్వార్, దోరడ్ల వెంకట శ్రీహరి తెలిపారు. వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఈనెలలో తిరుపతి వద్ద ఉన్న మంగళం శిల్పశాల నుంచి తీసుకుని వస్తున్నామన్నారు. కాగా ధనుర్మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టుకు చెందిన జెల్లి లక్ష్మి తిరుప్పావై పారాయణ చేస్తున్నారు. ఆలయం నిర్మాణం సక్రమంగా జరగాలని ప్రార్థనలు జరుపుతున్నారు.


నిర్మాణంలో ఉన్న శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, 1962 నాటి స్థూపం


రూపుదిద్దుకుంటున్న ఆలయ మండపం, గర్భగుడి ముందుభాగంలో విష్ణుమూర్తి బొమ్మ

సంక్షిప్తం


త్యాగరాజ కీర్తనలు ఆలపిస్తున్న చంద్రశేఖర్ బృందం

వీనుల విందుగా పంచరత్న మాలిక

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా స్థానిక ఈడేపల్లిలోని సంగీత కళాశాలలో శనివారం సద్గురు త్యాగరాజ స్వామి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంగీత విద్వాంసులు వీనుల విందుగా త్యాగరాజు విరచిత పంచరత్న కీర్తనలను గానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంగీత విద్వాంసులు పాల్గొన్నారు.


శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జయప్రద

మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని శ్రీవాణి పత్రిక సంపాదకురాలు కొమరగిరి జయప్రద అన్నారు. పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో మహిళలకు నిర్వహిస్తున్న బ్యూటీపార్లర్ కోర్సు శనివారం ముగిసింది. శిక్షణ పొందిన మహిళలకు జయప్రద సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారని ఆమె అన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించగా ప్రమీల, అంబటి రాజేంద్ర, ఏసురత్నం, పుణ్యవతి, కిషోర్‌వర్మ, ప్రసాదరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పింఛన్లపై వినతులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: పట్టణంలో శనివారం 19, 20, 21, 22, 23 వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ జన్మభూమి సభల్లో ఎక్కువగా ఇళ్ల స్థలాలు, పింఛన్ల కోసం ఎక్కువ మంది వినతిపత్రాలు సమర్పించారు. 19వ వార్డు జన్మభూమి సభ స్థానిక రాంజీ హైస్కూల్‌లో జరగగా ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు కావాలని 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. 20వ వార్డు జన్మభూమి కార్యక్రమం కొజ్జిలిపేట నాగేశ్వర స్వామి గుడివద్ద జరిగింది. పక్కా ఇళ్లు కావాలంటూ పలువురు కౌన్సిలర్ తలారి లీలావతికి దరఖాస్తులు ఇచ్చారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	88, 95, 105
చికెన్ విత్ స్కిన్	170
చికెన్ స్కిన్‌లెస్	180

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,04,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.96

తిరుపతమ్మ రంగుల మహోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు



ఎడ్ల బండ్లకు రంగులు వేస్తున్న రైతులు

పెనుగంచిప్రోలు, జనవరి 6: సోమవారం జరగనున్న తిరుపతమ్మ రంగుల మహోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఉదయం ఆరుగంటలకు తిరుపతమ్మ, గోపయ్య స్వాములతోపాటు సహదేవతల విగ్రహాలను గ్రామానికి చెందిన రజకులు తలపై పెట్టుకుని ఊరేగింపుగా సినిమాహాల్ సెంటర్‌లోని అమ్మవారి రంగుల మండపం వద్దకు మధ్యాహ్నానికి చేరుకుంటారు. రంగుల మండపం వద్ద నుంచి ఎడ్ల బండ్లపై సోమవారం రాత్రి పదిగంటలకు బయలుదేరి మంగళవారం ఉదయానికి జగ్గయ్యపేటకు చేరుకుంటారు. ఉత్సవానికి సంబంధించి దేవస్థానం వారు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి డౌన్ సెంటర్ వరకు రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో రంగుల ఉత్సవానికి ఇబ్బందికి కలగకుండా ఉండేలా ఆర్ అండ్ బీ డీఈ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో తగిన విధంగా రహదారి పనులు చేస్తున్నారు. ఎద్దుల బండ్లు కట్టే రైతులు తమ బండ్లను అలంకరించే పనులలో నిమగ్నమయ్యారు. ఆలయ చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఈవో రఘునాథ్, ధర్మకర్తలు అధికారులతో చర్చించి ఏర్పాట్లు చేస్తున్నారు.

కొత్త మీ-సేవ సెంటర్లకు 154 మంది ఎంపిక

విజయవాడ జనవరి 6: జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో కొత్త మీసేవ సెంటర్ ఏర్పాటు చేయటానికి గత ఏడాది నోటిఫికేషన్ వెలువడింది. ఇందుకు మొత్తం 1167 అర్జీదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. పదోతరగతి మార్కుల ఆధారంగా, కంప్యూటర్ నైపుణ్య పరీక్ష ఆధారంగా చివరకు 154 అర్జీదారులను ఎంపిక చేశారు. వారి వివరాలను krishna.nic.in వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మరిన్ని వివరాల కోసం కృష్ణాజిల్లా శ్రీవెన్ ఇన్ఫో కో-ఆర్డినేటర్‌ను 8978900232 నంబరులో సంప్రదించాలని కలెక్టరు కార్యాలయం ఒక ప్రకటనలో శనివారం తెలిపింది.

జాతీయ స్థాయి ఎక్స్‌పోలో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అకడమిక్ డైరెక్టర్, హెచ్‌వోడీలు

కంచికచర్ల: పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ప్రాజెక్టు ఎక్స్‌పో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి బహుమతులు సాధించారు. విజయవాడ ఎనికేపాడు ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎక్స్‌ప్లోజర్స్ మీట్-2018లో బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులు వి. నాగరాజుకుమార్, వి. గోపీనాథ్, ఎస్‌డీ ముస్తాఫాలు ప్రదర్శించిన ఆటోమేటిక్ ఫేజ్ సెలెక్టర్‌కు ప్రథమ బహుమతి వచ్చింది. ఎస్. లక్ష్మీనరసింహారావు, పి. వినయ్‌కుమార్‌లు క్రానిక్ కిడ్నీ డీసీస్ ఆఫ్ అన్‌నోన్ ఆరిజన్ అనే అంశంపై పోస్టర్ ప్రజంటేషన్ ఇచ్చి ప్రథమ బహుమతి సాధించారు. త్రిపుల్ ఈ విద్యార్థులు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రాజెక్టు ఎక్స్‌పోలో కూడా ప్రథమ బహుమతి సాధించారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల సీఈఓ డాక్టర్ కె. సాయిమనోజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి

- మండవ జానకిరామయ్య



వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న మండవ జానకిరామయ్య.

కూచిపూడి (మొవ్వ) జనవరి 6: విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యనభ్యసించి, లాక్ష్యాలను సాధించాలని జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ అధ్యక్షులు మండవ జానకరామయ్య పేర్కొన్నారు. క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 37వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జానకి రామయ్య ప్రసంగిస్తూ, అధ్యాపకుల, విద్యార్థుల కృషి ఫలితంగా క్షేత్రయ్య కళాశాల రాష్ట్ర స్థాయిలో అనేక పర్యాయాలు ప్రథమ స్థానంలో నిలిచి గ్రామీణ ప్రాంత కళాశాలలకే ఆదర్శంగా నిలిచిందన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందించారు. కళాశాల ప్రిన్సిపల్ బిఎస్ఆర్‌వి ప్రసాద్, విశ్రాంత వృత్తి విద్యాధికారి వేదాంతం గోపాలాచార్యులు కె.వరప్రసాధ్, న్యాయవాది లంకెశెట్టి బాలజీ, జె.కృష్ణకుమారి, ఎం.సంపూర్ణరావు, కె.కృష్టోఫర్, డాక్టర్ శివరామకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికల జూనియర్ కాలేజీ ఏర్పాటు చెయ్యాలి

రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు



విద్యార్థినీలకు బహుమతి అందిస్తున్న కంచి రామారావు

తిరువూరు. జనవరి 6: పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలను బాలికల జూనియర్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు కోరారు. శనివారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో, సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన విద్యార్థినిలను అభినందించారు. ఇదే సందర్భంలో విద్యార్థినిలకు క్రీడాదుస్తుల కొనుగోలుకు అవసరం అయిన నగదు అందించారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనపర్చాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని చదువుకు స్కూల్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తాన్నారు. స్కూల్ హెచ్‌యం పుష్పలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఈటీ జొన్నాడ రంగారావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



సంగీత విద్వాంసులను సత్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

గుడివాడటౌన్, జనవరి 6 : త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు త్యాగబ్రహ్మ వైభవ ప్రకాశ సభ, ఉపద్రష్ట ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. త్యాగరాజ స్వామి చిత్రపటం వద్ద పూజ అనంతరం ఉత్సవాలు ప్రారంభించారు. త్యాగరాజస్వామి సంగీతారాధనతో క్షేత్ర పర్యటన అనే అంశంపై డాక్టర్ రమాదేవి మాట్లాడారు. సంగీత విద్వన్మణి సూరిబాబు, డి.వి. మోహన్‌కృష్ణ, పాలపర్తి నాగేశ్వరరావు, ద్రోణేంద్ర ఫణికుమార్, ఇలపావులూరి పినాకపాణిలు పంచరత్నకీర్తనలు గానం చేశారు. గజ్జల సతీష్‌కుమార్, పోపూరి శ్యామ్‌సుందర్ త్యాగరాజ కృతులను గానం చేశారు. అనంతరం పలువురు పండితులను సత్కరించారు.వై.వి.ఎల్. నరసింహమూర్తి, కౌన్సిలర్ డి. పద్మావతి, యు. రామస్వామిశాస్త్రి, సంఘ నేతలు బి.కోదండపాణి, రాంబాబు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొక్కలపై మక్కువ

» స్వచ్ఛ ఉద్యమాల ప్రభావం » చల్లపల్లి కేంద్రంగా విక్రయాలు
» శుభ, అశుభ కార్యాలయాల్లో బహుమతిగా మొక్కలు » 180 రకాలు అందుబాటులో

మొక్కల పెంపకంపై ప్రజల్లో ఆసక్తి క్రమేపీ పెరుగుతోంది. స్వచ్ఛ ఉద్యమాల పుణ్యమా అని గ్రామాల్లో మొక్కల పెంపకం పెరిగింది. రహదారి వనాలు, మినీ పార్కులు ఏర్పాటు కావటంతో ప్రజలు సైతం ఆహ్లాదకర వాతావరణం కోసం మొక్కల పెంపకాన్ని చేపడుతున్నారు. ఇంటి ఆవరణలో మొక్కల పెంపకం ఒక ఎత్తయితే, కొందరు మొక్కల ప్రేమికులు శుభ, అశుభ కార్యక్రమాలకు మొక్కలనే బహుమతులుగా అందిస్తూ సరికొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు. చల్లపల్లిలో గతంలో ఒక నర్సరీలో మొక్కల విక్రయాలు జరిగేవి. నేడు నాలుగు నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయి.

చల్లపల్లి : దివిసీమకు ముఖద్వారమైన చల్లపల్లి నేడు మొక్కల విక్రయాలకు నెలవుగా మారింది. స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమంతో చల్లపల్లి కీర్తినొందగా, పరిసర గ్రామాల ప్రజలకు మొక్కల విక్రయాలకు చల్లపల్లి వేదికైంది. గతంలో భగత్‌సింగ్ ఆసుపత్రి వద్ద కడియం నుంచి వచ్చి మొక్కలను విక్రయించే వారు. కానీ నేడు నాలుగు ప్రాంతాల్లో మొక్కల విక్రయాలు జరుగుతుండగా, బస్టాండ్‌లో శాశ్వతంగా నర్సరీని ఏర్పాటు చేశారు.


హ్యాంగింగ్స్

కనువిందు చేస్తున్న ఎన్నెన్నో రకాలు

కడియం, బెంగుళూరు, పూనా నుంచి తీసుకువచ్చిన మొక్కలు ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. పండ్ల, పూలమొక్కలు ఎన్నెన్నో రకాలుండగా, ప్రత్యేకించి ఇండోర్, ఔట్‌డోర్, ఎవెన్యూ రకాలు న్నాయి. వీటిలో పూలమొక్కలు, క్రోటన్ రకాలు, సీజనల్ ఫ్లవరింగ్ ప్రత్యేకతలు కలిగిన రకాలు ఆకట్టుకుంటున్నాయి. బంతి, చామం తి, కనకాంబరం, గులాబీలు, మల్లి, జాజి రకాలైతే చెప్పనవసరం లేదు. ప్రత్యేకతలు కలిగిన పిటోనియా, జడ్జిరాస్, థాయిలాండ్ లిల్లీ, పాం డిసిటీ లీవ్, ఆర్కే లీ, రష్మి మందార, అలెస్ట్రోనియా, లెలోన, బిగోనియా, వింకోరోజ్, ధైలంతస్థు, సాయి సైప్రస్, ఎవెన్యూలో ఫైకస్ ఫామ్స్, అల్ మండాస్, అరేలియా తదితర రకాలు నర్సరీలో ఉన్నాయి.

హ్యాంగింగ్స్, పాట్స్, కంపోస్ట్, పరికాలు

కొనుగోలుదారుల సౌలభ్యం కోసం పూలకుండీలు, హ్యాంగింగ్స్, నెట్, మెస్, స్ప్రేయర్లు, కట్టర్, రంగుల స్టోన్స్, వివిధ సైజుల్లోని ప్లాస్టిక్ పాట్స్, కుండీలను చల్లపల్లి గార్డెన్ నర్సరీ నిర్వహకుడు తాతినేని రమణ స్థానికంగా అందుబాటులోకి తీసుకు వచ్చారు. కేవలం మొక్కల విక్రయాలే కాకుండా డోర్ టు డోర్ సర్వీస్ చేసి పెరటిలో, ఇంటి ఆవరణలో మొక్కల పెంపకం, కూరగాయల పెంపకం, ల్యాండ్‌స్కేపింగ్‌లపై సలహాలు అందించే కార్యక్రమం చేపట్టాడు. కంపోస్ట్ తయారీతోపాటు 40శాతం మొక్కలు తయారు చేస్తుంటాడు. రమణ భార్య సాయిలీల బోటనీ టీచర్. ఆమె సైతం నర్సరీ నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తూ మొక్కలను సంరక్షించే బాధ్యత నిర్వర్తిస్తున్నారు.

బహుమతిగా మొక్కలు అందించే సంస్కృతి

స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తితో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛ ఉద్యమాలు జరుగుతున్నాయి. వీటి పుణ్యమా అని ప్రజల్లో మొక్కల పెంపకంపై ఆసక్తి బాగా పెరిగింది. శుభ, అశుభ కార్యక్రమాలకు మొక్కలను బహుమతిగా ఇచ్చే సరికొత్త సంస్కృతి ఇప్పుడు చల్లపల్లిలో ఎక్కువైంది. మరికొందరైతే శుభకార్యానికి వెళుతూ మొక్కను తీసుకువెళ్లి నూతన వధూవరులకు బహుమతిగా అందిస్తున్నారు. ప్రత్యేక రోజుల్లోనూ మొక్కల పంపకం చేస్తున్నారు.


పాండిసిటీ లీవ్


సీజనల్ ఫ్లవర్


బందరు రోడ్డులో మొక్కలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఆసక్తి పెరిగింది



మా చల్లపల్లి గార్డెన్ నర్సరీ రెండు ప్రాంతాల్లో ఉండగా, 180 రకాలు అందుబాటులో ఉన్నాయి. వారం పది రోజులకు లారీ లోడు మొక్కల విక్రయం జరుగుతోంది. స్వచ్ఛ గ్రామాల్లో ఉద్యానవనాలకు తక్కువ ధరలకే మొక్కలు విక్రయిస్తున్నాం. కొత్త కొత్త వెరైటీలు, సీజనల్స్, ఎవెన్యూ రకాలు మా దగ్గర ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన ఎరువును తయారు చేయటం, మొక్కల పెంపకం గురించి వివరించటం మా ప్రత్యేకత.

- తాతినేని రమణ - సాయిలీల

విక్రయాలు పెరిగాయి



గత 10 సంవత్సరాలుగా చల్లపల్లిలో మొక్కల పెంపకం చేపడుతున్నా. అప్పుడు నేనొక్కడినే మొక్కల విక్రయించేవాడిని. ఇప్పుడు మరికొన్ని నర్సరీలు వచ్చాయి. విక్రయాలు పెరిగాయి. కడియం నుంచి పూల మొక్కలు తీసుకువస్తున్నాం.

- ఎం.సూర్యనారాయణ, కడియం

సీపీఎం జిల్లా మహాసభలు 19 నుంచి

» తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు


మాట్లాడుతున్న తూర్పు కృష్ణా కార్యదర్శి రఘు

గుడివాడ టౌన్, జనవరి 6 : తూర్పు కృష్ణా జిల్లా ప్రథమ మహాసభలు ఈ నెల 19, 20, 21 తేదీల్లో గుడివాడలో జరుగుతున్నందున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తూర్పు కృష్ణా జిల్లా సీపీఎం కార్యదర్శి ఆర్.రఘు చెప్పారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. అనంతరం 250 మందితో ప్రతినిధుల సభ జరుగుతుందని చెప్పారు. మహాసభలో సీపీఎం రాష్ట్ర నేతలు పాల్గొంటారన్నారు. గత మూడేళ్లుగా పార్టీ నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాల్లో జరిగిన లోపాలను సవరించుకుని రానున్న కాలంలో పార్టీ స్వంతంగా అవసరం మేరకు దళిత సంఘాలను కలుపుకుని పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఇలపర్రు పోరాటంతో ప్రారంభమైన ఆందోళనతో 7 మండలాల్లో దళితుల భూములు ఆక్రమణ సమస్య వెలుగు చూసిందని రఘు అన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడేళ్లలో కాలంలో 11 రకాల భూ పోరాటాలు జరిగాయన్నారు. కృష్ణానది కరకట్ట పక్కనున్న లంక భూములు వేలాది ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. వల్లూరుపాలెంలో ఎస్సీలకు చెందిన 214 ఎకరాలు ఆక్రమిత భూములపై సీపీఎం పోరాటాం నిర్వహించిందన్నారు. ఓడరేవుకని రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని గుంజుతున్న ప్రభుత్వం పారిశ్రామిక వాడగా మార్చడానికి ప్రయత్నిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం స్వతంత్రంగా, ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తుం దన్నారు. మహాసభలు విజయవంతానికి సంప్రదాయం ప్రకారం 100 దళాలతో ఇంటింటి ప్రచారం ఆదివారం నుంచి నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.సి.పి. రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రం..శివసాయి క్షేత్రం

» 108 శివలింగాల మహాలింగం » పలు దేవాలయాల సమూహం » ఫిబ్రవరి 5 వరకు లక్ష్మీ గణపతి యాగం
» రేయింబవళ్లు సాయిబాబా ఏకనామం » అయ్యప్ప భక్తులకు రోజూ అన్నదానం


శివసాయి క్షేత్రం ముఖ ద్వారం

కంచికచర్ల : కంచికచర్ల శ్రీశివసాయి క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. నిత్యం సాయి, అయ్యప్ప నామ స్మరణతో క్షేత్రం మార్మోగుతోంది. కంచికచర్ల పట్టణం వెలుపల, అవుటర్‌రోడ్డులో 2004లో సర్పంచ్ గద్దె ప్రసాద్ దంపతులు ఏర్పాటు చేసిన శ్రీశివసాయి క్షేత్రంలో పలు దేవాలయాలు కొలువుతీరాయి. అష్టోత్తర శత మహాలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయం, విఘ్నేశ్వర స్వామి, శ్రీషిర్డి సాయి, అయ్యప్పస్వామి, రమాసహిత సత్యనారాయణస్వామి, వీరభద్రస్వామి, కుమారస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, జ్ఞాన సరస్వతి దేవీ, జంట నాగేంద్రస్వామి ఆలయాలు ఉన్నాయి. మహాలింగంలో ఏకంగా 108 లింగాలు ఉన్నాయి. ఈ లింగానికి ఒకసారి అభిషేకం చేస్తే 108 సార్లు అభిషేకం చేసిన పుణ్య ఫలం దక్కుతాయంటున్నారు. ఈ క్షేత్రానికి సుమారుగా 40 అడుగుల ఎత్తులో ఉన్న శివ లింగాకారంలో ఉన్న ప్రవేశద్వారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రస్తుతం ఈ క్షేత్రంలో యాగాలు జరుగుతున్నాయి. విజయదశమి నుంచి జరుగుతున్న లక్ష్మీగణపతి యాగం ఫిబ్రవరి ఐదో తేదీతో ముగియనున్నది. గణపతి మూలమంత్ర మహాయాగం ఈ క్షేత్రంలో జరుగుతోంది. నవంబర్ 25వ తేదీ నుంచి వేదపండితులు మాదిరాజు రాజేష్‌శర్మ, పబ్బరాజు జగన్నాథశర్మ, కర్రి శ్రీనివాసశర్మ, జంధ్యాల రాధాకృష్ణ శర్మల ఆధ్వర్యంలో ఈ యాగం జరుగుతోంది. సోమవారంతో యాగం ముగి యనున్నది. చివరిరోజు పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని భావిస్తున్నారు. విజయదశమి నుంచి సాయి బాబా ఏకనామం రేయింబవళ్లు జరుగుతోంది. ఏకనామం ఫిబ్రవరి ఐదు వరకు జరుగనున్నది. అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతోంది. ప్రస్తుతం రోజూ 350 నుంచి 400 మంది అయ్యప్ప మాలాధారులు భిక్ష (భోజనం) చేస్తున్నారు. మండల పూజకు ముందు రోజుకు 600 మందికి పైగా అయ్యప్పలు భిక్ష చేశారు. అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళకు చెందిన (పద్మనాభన్ నంబూద్రి) పప్పా స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గద్దె ప్రసాద్ మాట్లాడుతూ, శ్రీ శివసాయి క్షేత్రాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.


మహాయాగంలో పాల్గొన్న క్షేత్రం వ్యవస్థాపకుడు, సర్పంచ్ గద్దె ప్రసాద్

దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తా

▸▸ మంత్రి దేవినేని ఉమా



ముదినేపల్లి, జనవరి 6 : సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందించగలనని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం ఆ గ్రామంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి దేవస్థానాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు తోలేటి వీరభద్రశర్మ, బాలగంగాధర్ తిలక్ తదితరులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా దేవస్థానానికి ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ ఉండడం వల్ల అభివృద్ధి పనులు కుంటపడుతున్నాయని, ఏసీని ప్రత్యేకంగా పియమించాలని చైర్మన్ విశ్వేశ్వరరావు చెప్పగా జన్మభూమి ముగిసిన అనంతరం మాట్లాడి చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

తాబేళ్ల పెంపకానికి సంరక్షిత కేంద్రాలు

▸▸ డీఎఫ్‌వో సాయిబాబా



తాబేళ్ళ పిల్లల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సాయిబాబా

కోడూరు, జనవరి 6: సముద్ర తీరప్రాంత గ్రామాలైన పాలకాయతిప్ప, సంఘమేశ్వరం, ఎలిశెట్లదిబ్బ, లైట్‌హౌస్‌ల వద్ద తాబేళ్ల పిల్లల సంరక్షిత కేంద్రాలను ఏర్పాటు చేసారని ఏలూరు డీఎఫ్‌వో సాయిబాబా తెలిపారు. శనివారం పాలకాయతిప్ప గ్రామ సమీపంలో సముద్ర తీరం వద్ద ఏర్పాటు చేసిన తాబేళ్ల పిల్లల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. జనవరి నుంచి మార్చి వరకు తాబేళ్ల గుడ్లను వెదికి ఈ సంరక్షక కేంద్రాల్లో ఉంచిన అనంతరం పిల్లల ఉత్పత్తి జరుగుతుందన్నారు. గ్రామంలో అటవీప్రాంతంలో పర్యాటకులకు అనువుగా ఉండేలా భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు.

త్వరలో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. పర్యటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అటవీశాఖ అధికారులు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయనతో పాటు ఏసీఎఫ్ రామచంద్రరావు, అవనిగడ్డ రేంజ్ ఆఫీసరు భవాని, మస్తాన్ వలీ తదితరులున్నారు.

ఖోఖో పోటీల్లో గుడివాడ జట్టు విజయం

మచిలీపట్నం-టౌన్,జనవరి6 : కృష్ణా విశ్వ విద్యాలయ అంతర్ కళాశాలల ఖోఖో పోటీల్లో గుడివాడ ఏఎన్నార్ కళాశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. నోబుల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ పోటీల్లో విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో, గంగూరు మెహతీ కళాశాల జట్టు తృతీయ బహుమతిని సాధించాయి. క్రీడాకారులకు శనివారం బహుమతులు అందచేశారు. ఈ నెల 17న మైసూరు కళాశాలలో జరగనున్న అంతర్ విశ్వ విద్యాలయ పోటీలకు కేయూ జట్టుకు గాను 17 మంది కళాకారులను ఎంపిక చేసినట్టు నోబుల్ కళాశాల పీడీ నాగబాబు తెలిపారు.

మచిలీపట్నం

నియోజకవర్గం

మచిలీపట్నం - మచిలీపట్నం రూరల్

చైర్మన్ బాబాప్రసాద్‌కు కలెక్టర్ కితాబు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: జన్మభూమి సభల లక్ష్యాలకు అనుగుణంగా సభలను నిర్వహిస్తున్నందుకు మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్‌ను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అభినందించారు. శనివారం రాంజీ హైస్కూల్‌లో జరిగిన జన్మభూమి సభలో చైర్మన్ బాబాప్రసాద్, కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటికి బందరులో 9, 12, 19 వార్డుల్లో రెండు రోజులు పాల్గొన్నానని, లబ్ధిదారుల అనుభవాలను చైర్మన్ మాట్లాడిస్తూ పలువురికి స్ఫూర్తిని ఇస్తున్నారని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరించేందుకు జన్మభూమి కార్యక్రమాలను చైర్మన్ వినియోగించుకుంటున్నారని అన్నారు.

అందరూ మరుగుదొడ్డి వినియోగించాలి

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని ఏఎంసీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని వి.కానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, మరుగుదొడ్ల వల్ల కలిగే ఆరోగ్య భద్రత, ఆత్మగౌరవాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద పెద్దలకు వివరించి అందరూ మరుగుదొడ్లు వినియోగించేలా కృషి చేయాలన్నారు. మరుగుదొడ్ల వినియోగం వల్ల పరిసరాలు కలుషితం కాకుండా ఉంటాయన్నారు. హెచ్ఎం హరనాధ్, గ్రామ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.



కానూరు జడ్పీ పాఠశాలలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు

క్రైస్తవ సమ్మేళనంకు తరలిరండి

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: జనవరి 9న విజయవాడలో జరిగే క్రైస్తవుల సమ్మేళనంకు తరలి రావాలని బందరు, పెడన నియోజకవర్గ దైవ సేవకుల సమాఖ్య నాయకుడు ఎన్.డానియేల్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. స్థానిక వి.వి.ఎస్.గ్రౌండ్‌లో శనివారం ఉదయం పాస్టర్ల సమావేశం నిర్వహించారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను సమావేశం ఖండించింది. విజయవాడ బసవపున్నయ్య స్టేడియంలో మహాసమ్మేళన సభకు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు రావాలని పిలుపునిచ్చారు. బి.ఎస్.కిరణ్‌పాల్, హేబేల్, వాల్టర్స్, విజయరాజు, రాజు, శ్యామ్యూల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు



టమాటో 10.00, వంగ 12.00 బెండ 22.00, పచ్చిమిర్చి 20.00, కాకర 22.00, బీర 18.00, క్యాబేజి 13.00, క్యారెట్ 40.00, దొండ 22.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 41.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 18.00, సొర 10, పొట్ల 12, అరటి 6, చిక్కుడుకాయలు 36, చామ 32.00, మునగ 10, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 20.00, కీరదోస 14.00, బీన్స్ 24.00, కాప్సికం 40.00, అలచంద 24.00, విడిగోంగూర కేజి 40.00, చిలకడదుంప 22.00, నిమ్మకాయలు 14.00, బొప్పాయి 20.00, కొత్తిమీర 6, పొదీనా 9, మామిడి 15, కొబ్బరికాయలు 20, అల్లం కేజి 34.00, వెల్లుల్లి కేజి 46.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 6 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 6 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 6 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 6 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి



హిందూ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న స్పీకర్ కోడెల. చిత్రంలో మంత్రులు దేవినేని ఉమా, యనమల రామకృష్ణుడు

కోడెల, యనమలకు ఘనస్వాగతం

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: రాష్ట్ర అసెంబ్లీ స్పీకరు కోడెల శివప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు హిందూ కళాశాల ప్రాంగణం వద్ద వివిధ పాఠశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. మార్చ్ పాస్ట్ చేశారు. మంత్రులు విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. కాగా, ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద స్పీకర్ కోడెల, మంత్రి యనమలకు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

విద్యార్థులకు పోటీలు

భోగరాజుపట్టాభి సీతారామయ్య వేదిక వద్ద లఘు ప్రదర్శన, ఏకపాత్రాభినయనాలు నిర్వహించారు. రఘుపతి వెంకయ్య నాయుడు వేదిక వద్ద సోలో డాన్సు పోటీలు నిర్వహించారు. పింగళి వెంకయ్య వేదికపై పద్యాలు, పాటలు, విశ్వనాథ సత్యనారాయణ ఆడిటోరియంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. సికె నాయుడు వేదిక వద్ద ఇతర పోటీలు, కాశీనాధుని నాగేశ్వరరావు వేదిక వద్ద వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: బందరు బలరాముని పేటలో శనివారం ఆదివెలమ శ్రేయోభివర్ధని సంఘ క్యాలెండర్‌ను రిటైర్డు సీఐ, సంఘ అధ్యక్షుడు పిళ్లారిశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంకాల వెంకట సుబ్బారావు, మాదిరెడ్డి విజయ్, మహేష్, మోహన్, సత్యనారాయణ, ఆంజనేయ కుమార్, ఈశ్వర్, మురళీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ఘంటసాల, జనవరి 6: మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట, గుండాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం స్థానిక జలధీశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో పోలీసు హెచ్చరికలతో కూడిన గోడపత్రికలను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు.

ఈ కార్య క్రమంలో గ్రామ ప్రముఖులు గొర్రెపాటి లీలాకృష్ణయ్య, శ్రీనివాస్, భాషా పాల్గొన్నారు.

నేడు శాంతి కల్యాణం

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: వెంకటేశ్వర భక్త సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బచ్చుపేట వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ మండపంలో శాంతి కల్యాణం నిర్వహించనున్నట్టు మేనేజరు జక్కా ధర్మారాయుడు తెలిపారు.

రేపు రంగనాయక ఆలయంలో లక్ష తులసి అర్చన

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 6: ధనుర్మాసం సందర్భంగా సోమవారం రాబర్టుసన్ పేటలో వేంచేసియున్న రంగనాయక స్వామి వారి ఆలయంలో లక్ష తులసి అర్చన నిర్వహించనున్నట్టు ఆలయ మేనేజరు జక్కా ధర్మారాయడు తెలిపారు.

ఆకట్టుకున్న కేరళ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కూచిపూడి నృత్యం



పట్టణంలో శనివారం జరిగిన యువకెరటాలు కార్యక్రమం సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. బందరు మండలం చిన్నాపురం కేరళ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది

- మచిలీపట్నం-కల్చరల్

సంక్షిప్త వార్తలు



అరిశేపల్లిలో ఇరుముడి ధరించిన అయ్యప్పలు

వైభవంగా అయ్యప్పల ఇరుముడి

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: మండల పరిధిలోని అరిశేపల్లిలో శ్రీ గాయత్రి దేవి ఆలయంలో శనివారం అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా 2 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అరిశేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, ఉప సర్పంచి పులి బసవయ్య, సుల్తానగరం సర్పంచ్ మట్టా వెంకటదాసు, శొంఠి నాగరాజు, కాగిత విశాలక్ష్మి, కందుల నాగవెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మజ్దూర్ మోర్చా జిల్లా సమావేశం

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: భారతీయ జనతాపార్టీ అనుబంధ విభాగం మజ్దూర్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లిపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లమూడి శేషసాయి, కోశాధికారి కొండేటి అనిల్ శనివారం తెలిపారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగే సమావేశంలో ముఖ్యనాయకులు చిగురుకోట కుమారస్వామి, మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తూరి వెంకటసుబ్బరావు తదితరులు పాల్గొంటారని, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మంత్రి యనమలకు మునిసిపల్ ఉద్యోగుల వినతి

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీని చెల్లించేందుకు ఉత్తరువులు జారీ చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడికి ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు వి.వి.రాజేంద్రప్రసాద్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. శనివారం 19వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన మంత్రికి బి.వి.కళ్యాణ్, వి.సాయిహనుమంతరావు, జె.అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. గ్రాట్యుటీ ఉత్తరువులు వచ్చి 6 నెలలైనా ఇంతవరకు ఖజానా శాఖకు మార్గదర్శక సూత్రాలు వెలువడలేదని మంత్రికి వివరించారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టోరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/



సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

ఆటో డ్రైవర్ల ర్యాలీ

పెడన, జనవరి 6: ఆటోడ్రైవర్లకు చదువుతో సంబంధం లేకుండా లైసెన్సులు, బ్యాడ్జీలు ఇవ్వాలని కోరుతూ సీఐటీడూ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు శనివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీ యూ నాయకులు సజ్జా మూర్తిరాజు, పంచల నరసింహారావు, యూనియన్ నాయకులు రాము, నాగ, ఏసుబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కృత్తివెన్ను, జనవరి 6: ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి అని ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. మండలంలోని ఇంతేరు, చిన పాండ్రక పంచాయతీల్లో శనివారం జన్మభూమి నిర్వహించగా, చినపాండ్రకలో యనమల రామకృష్ణుడు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యనమల మాట్లాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకొనేందుకు అధికారులనే ప్రజల వద్దకు పంపుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. మంత్రి ఉమా మాట్లాడుతూ గ్రామ అక్రమాలు తొలగించి, పేదలకు స్థలాలు పంచేందుకు జీవో 388 విడుదల చేశామన్నారు. 2019లో బందరుకు ఓడ రావటాన్ని ప్రజలు చూస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే వేదవ్యాస్, సర్పంచ్ అహ్మద్, ఏఎంసీ గుడిశేవ మహాలక్ష్మీ, ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడా ఒడుగు తులసిరావు, కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించాలి

పెడన: స్థానిక 12, 13, 14 వార్డుల్లో శనివారం జరిగిన గ్రామసభల్లో ప్రజలు ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డుల సమస్యలను ప్రస్తావించి వాటిని పరిష్కరించాలని కోరారు. గత జన్మభూమిలో అర్జీలు పెట్టుకున్నప్పటికీ తమకు ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు కాలేదని వారు వాపోయారు. 13వ వార్డులో జరిగిన గ్రామసభలో టీడీపీ నాయకుడు అనుముల పూర్ణచంద్రరావు తన కుమార్తెను ఉద్యోగం నుంచి తొలగించడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కుమార్, కౌన్సిలర్లు బెజవాడ నాగరాజు, వాకా కల్యాణి, పిచ్చుక నాగశ్యామల సునీత, టీడీపీ నేతలు యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.


చినపాండ్రకలో మాట్లాడుతున్న మంత్రి యనమల రామకృష్ణుడు

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

పెడన రూరల్: రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మండల ప్రత్యేక అధికారి ఎస్.రఘునందన్ పేర్కొన్నారు. మండలంలోని చోడవరం, నేలకొండపల్లి, పెనుమల్లి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయస్థాయిలో పెనుమల్లికి గుర్తింపు రావడం అభినందనీయమని పలువురు అధికారులు సర్పంచ్ గరికపాటి వీరవెంకట్రావును కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గత జన్మభూమి అర్జీలు ఏమయ్యాయి..

బంటుమిల్లి: గత జన్మభూమిలో వచ్చిన అర్జీలను ఏమాత్రం పరిష్కరించారో తెలపాలంటూ కంచడం సర్పంచ్ గంధం సత్యనారాయణ అధికారులను నిలదీశారు. జన్మభూమిలో భాగంగా శనివారం మండలంలో కంచడం, పెందుర్రు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి జన్మభూమిలో గ్రామం నుంచి అనేక అర్జీలు ఇస్తున్నామని, వాటిలో ఏ మేరకు పరిష్కరించారో తెలిపాలన్నారు.

ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నాం..

గూడూరు: ఏళ్లుగా వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నామని, అర్జీలు పెట్టినా మంజూరు కావడం లేదని, ఈ సారైనా మంజూరు చేయాలని గ్రామస్థులు మొరపెట్టుకున్నారు. మండలంలో గురిజేపల్లి, ముక్కొల్లు, జక్కంచర్ల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పింఛన్లు ఇప్పించాలని, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజాపతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వార్తలు

విద్యార్థులు ఉత్తమ గుణాలు పెంపొందించుకోవాలి


మాట్లాడుతున్న బెల్ కంపెనీ అడిషనల్ జనరల్ మేనేజరు రవిప్రసాద్

పెడన, జనవరి 6: విద్యార్థులు పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ వంటి ఉత్తమ గుణాలు పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మచిలీపట్నంలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ అడిషనల్ జనరల్ మేనేజర్ రవిప్రసాద్ సూచించారు. స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ అధ్యాపకులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి మట్టా రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ జి.దుర్గారమేష్, స్థల దాత బొడ్డు సుబ్బారాయుడు, కప్పలదొడ్డి సర్పంచ్ మునీశ్వరరావు పాల్గొన్నారు.

జన్మభూమిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

పెడన రూరల్, జనవరి 6: ప్రభుత్వ కార్యకలాపాలను ప్రజలకు వివరించేందుకు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ముందుంటారని శ్రీ విజయానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శివాజీ పేర్కొన్నారు. మండలంలోని చోడవరంలో శనివారం నిర్వహించిన జన్మభూమిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు, ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు కల్యాణి, హారిక, నాంచారయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి సందర్భంగా బంటుమిల్లి కొమ్మారెడ్డి పాఠశాలలో రంగ వల్లులు వేస్తున్న విద్యార్థులు - బంటుమిల్లి

చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది

పెడన, జనవరి 6: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం పట్టణంలో చెంబుకు అంతిమయాత్ర నిర్వహించారు. పూలదండలతో అలంకరించిన చెంబును ప్రత్యేక వాహనంపై ఉంచి అంతిమయాత్ర నిర్వహించారు. అనంతరం చెంబును ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఒక ఖాళీ స్థలంలో పాతిపెట్టారు. ఈ సందర్భంగా చెంబు చచ్చింది, ఆత్మ గౌరవం బతికింది అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో చైర్మన్ బండారు ఆనందప్రసాద్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, కౌన్సిలర్లు యర్రా నాగరాజు, బూసం దుర్గాంబ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జివి సుబ్బారావ పాల్గొన్నారు.


గూడూరు శ్మశానవాటికలో చెంబుకు దహన సంస్కారాలు

పెడన రూరల్‌లో మండల పరిధిలోని కమలాపురం, చెన్నూరు, లంకలకలవగుంట, బల్లిపర్రు, నడుపూరు, నందిగం, కాకర్లమూడి తదితర గ్రామాల్లో ఆరుబయట మల విసర్జనతో ఈగలు, దోమలు వృద్ధిచెంది రోగాలు వస్తాయంటూ విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కె.నాగదుర్గ, లీలాకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, పాల్గొన్నారు.

బంటుమిల్లిలో చెంబును ఊరేగించి, గ్రామ శివారులో భూస్థాపితం చేశారు. మరుగుదొడ్ల వినియోగంపై పలు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు.


పెడనలో చెంబుకు అంతిమ యాత్ర

గూడూరులో మండలంలో చెంబును ఊరేగించి శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. కీ.శే. చెంబు గారి నిర్యాణం పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేసి అన్ని పంచాయతీల్లో చెంబును పాడి మీద ఊరేగింపుగా తీసుకెళ్లి శ్మశానవాటికలో పాతిపెట్టారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ రహదారికి మోక్షం కల్పించండి సారూ..

గూడూరు, జనవరి 6: నిత్యం రద్దీగా ఉండే రహదారిని సీసీ రోడ్డుగా మార్చకుండా, రద్దీ లేని రోడ్లను సీసీ రోడ్లగా నిర్మించడం సబబుగా లేదని ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సంగా మధు పేర్కొన్నారు. స్థానిక హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, విజయ వికాస్ కాన్వెంట్లకు నిత్యం వందలాది మంది విద్యార్థులు, గ్రామస్తులు రాకపోకలు సాగించే అప్పన్నగారి వీధి రహదారి అభివృద్ధి చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారన్నారు. అప్పన్నగారివీధికి చెందిన కూనపరెడ్డి శివ, విజయకృష్ణ, కాలనీ వాసులు, విద్యార్థులు తమ వీధికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని శనివారం విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లగా రోడ్డు వేయించాలని మొరపెట్టుకుంటున్నా సర్పంచ్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.


మట్టి రోడ్డును చూపిస్తున్న విద్యార్థులు

పెదతుమ్మిడి పాఠశాలలో స్వచ్ఛ భారత్

బంటుమిల్లి, జనవరి 6: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద తుమ్మిడి జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పార్టీ నాయకులు వాకా వాసుదేవరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి, మామిడి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పుప్పాల రామాంజనేయులు, యిల్లూరి నాగబాబు, మురాల వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి ఆంజనేయులు, వెలివల చినబాబు, దాసరి సాంబశివరావు, శ్రీహరి, ఉపాధ్యాయులు వరుణ్‌కుమార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

చెంబుకు అంతిమయాత్ర

గుడ్లవల్లేరు : చెంబు చచ్చింది కార్యక్రమాన్ని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. డోకిపర్రులో చెంబుకు అంతిమయాత్ర జరిగింది. గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి), ఎంఈవో బి.శంకర్‌నాథ్ తదితరులు పాల్గొని చెంబను గుంతలో పెట్టి పూడ్చారు.



ఒద్దులమెరకలో కలుషిత నీటి కష్టాలు

» అడుగంటిన తాగునీటి చెరువు » పనిచేయని మైక్రోవాటర్ ఫిల్టర్



అడుగంటి దుర్వాసన వస్తున్న ఒద్దులమెరక మంచినీటి చెరువు

నందివాడ, జనవరి 6 : మండలంలోని ఒద్దులమెరక ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. మంచినీటి చెరువు అడుగంటి కలుషితమవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 600 మంది నివసించే గ్రామంలో పూర్వం నుంచి గ్రామ ఊర చెరువును తాగునీటి కోసం ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం చెరువు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. చెరువు అడుగంటి నీరు కలుషితమై దుర్వాసన వస్తోంది.

మైక్రో వాటర్ ఫిల్టర్ పని చేయడం మానేసి చాలాకాలం కావడంతో చెరువులోని కలుషిత నీటినే నేరుగా ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ఎక్కించి సరఫరా చేస్తున్నారు. కలుషిత నీటిని తాగలేక కొందరు గుడివాడ, పుట్టగుంట ప్రాంతాల నుంచి నీటి డబ్బాలను కొనుగోలు చేసి తాగుతున్నారు. గ్రామంలో ఎక్కువ మంది బలహీన వర్గాలకు చెందిన వారు కావడంతో నీటిని కొనుగోలు చేసి తాగలే కపోతున్నారు. చెరువులోని నీటినే తాగి అంటు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మైక్రోవాటర్ ఫిల్టర్‌ను పునరుద్ధరించి చెరువును అభివృద్ధి చెయ్యాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోగాల బారిన పడుతున్నాం



మంచినీటి చెరువు నీరు దుర్వాసన వస్తోంది. ఆ నీళ్ళు తాగి రోగాల బారిన పడుతున్నాం. రక్షిత నీటి పథకాన్ని పునరుద్ధరించాలి.-**సుబ్బారావు**

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చెయ్యాలి



చెరువు నీళ్ళు పాడవడం వలన నీళ్ళు కొనుగోలు చేసి తాగవలసి వస్తుంది. గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-ఏసుదాసు, గ్రామస్థుడు

సంక్షిప్తం

గుడివాడలో 10 కె రన్ నేడు

గుడివాడ టౌన్, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమం స్ఫూర్తితో ఆదివారం ఉదయం 6 గంటలకు పట్టణంలో 10కె రన్ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు శనివారం తెలిపారు. కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద 10కె రన్‌ను మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. పట్టణంలోని మున్సిపల్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, రూరల్ మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



వృద్ధులకు అన్నదానం

గుడివాడ టౌన్, జనవరి 6 : లయన్స్ క్లబ్ పితామహుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భం గా లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్ పొట్లూరి గంగాధరరావు చేతుల మీదుగా శనివారం అన్నదానం నిర్వహించారు. లయన్స్ జిల్లా గవర్నర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎనిమిది రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి.రమణమూర్తి, డి.శివన్నారాయణ తెలిపారు. క్లబ్ కోశాధికారి ఎ.వి. రంగారావు, చటర్జీ, రామారావు, బొర్రా కృష్ణమోహనరావు, అబ్దుల్ రహీమ్, సతీష్, అడబాల అప్పారావు, వై.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



10కె, 5కె రన్ నిర్వహించాలి

నందివాడ, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే 10కె, 5కె రన్‌లను విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 10కె రన్, గ్రామాల్లో 5కె రన్ నిర్వహించాల్సిందిగా కోరారు. పలు సూచనలు చేశారు. ఎంపీడీవో నాగిరెడ్డి, ఎంఈవో సుభాష్ చంద్రబోస్, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

చేదుర్తిపాడు, ఒద్దులమెరక జన్మభూమిలో సమస్యలు ఏకరువు

నందివాడ, జనవరి 6 : చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు వరంలాంటిదని గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రి అన్నారు. ఒద్దులమెరక, చేదుర్తిపాడు గ్రామాలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సభలకు ముఖ్య అతిథిగా హాజరైన రామశాస్త్రికి ప్రజలు సమస్యలు ఏకరువు పెట్టారు. ఒద్దులమెరకలో తాగునీరు కలుషిత మైందని, మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని గ్రామస్థులు వాపోయారు. విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదాలకు నిలయంగా మారాయని మొర పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన రామశాస్త్రి సమస్యలను పరిష్కరిం చాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. చేదుర్తిపాడులో తాగునీటికి, రోడ్లకు నిధులు కేటాయించాలని గ్రామస్థులు అధికారు లకు విజ్ఞప్తి చేశారు. చేదుర్తిపాడులో మరణిం చిన కంటు భూమ లక్ష్మి, వెంకటేశ్వరరావులకు చంద్రన్న పథకంలో వచ్చిన రూ. 4 లక్షల చెక్కును కుమార్తె గాయత్రికి రామశాస్త్రి అందజేశారు. నూతనం గా మంజూరైన రేషన్‌కార్డులు, పాస్‌పుస్తకాలను లబ్ధిదారు లకు రామశాస్త్రి, అధికారులు అంద చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో నాగిరెడ్డి, ఎంఈవో సుబాష్ చంద్రబోస్, ఏపీఎం సాంబశివరావు, సర్పంచ్‌లు బొల్లం కరుణ కుమారి, పెద్దిబోయిన సత్య నారాయణ, గ్రామస్థులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా చెక్కు అందజేస్తున్న రామశాస్త్రి, అధికారులు



శెరీగొల్వేపల్లిలో రుణపత్రాన్ని అందిస్తున్న మండల ప్రత్యేకాధికారి కృపావరం తదితరులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృపావరం

గుడివాడ రూరల్, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృపావరం అన్నారు. శెరీగొల్వేపల్లిలో శనివారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. మండలానికి 400కుపైగా పింఛన్లు మంజూరయ్యాయని, అర్హత ఉన్న వారందరికీ పింఛన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులను చేయాలన్నారు. విలువలతో కూడిన చదువులు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. శెరీగొల్వేపల్లిలో కోలాటం, భజనలు ప్రజలను, అధికారులను ఆకర్షించాయి. అనంతరం పింఛన్‌లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ తేళ్ల నాగరాజు(నాని), మాజీ సర్పంచ్ మెరుగుమాల బసవపున్నయ్య, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, వివిధ శాఖల అధికారులు, శెరీగొల్వేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ చికిత్సా శిబిరం నేడు

గుడ్లవల్లేరు, జనవరి 6 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎంఈవో శంకర్ తెలిపారు. ప్రతి నెలా రెండో ఆదివారం నిర్వహించే ఈ శిబిరం ఈసారి మొదటి ఆదివారం నిర్వహిస్తున్నందున రెగ్యులర్‌గా చికిత్స పొందే వారు గమనించి సద్వినియోగం చేసుకో వాలని ఉమాశంకర్ తెలిపారు.

ముగ్గులపోటీలు నేడు

జిల్లా లయన్స్ గవర్నర్ -2 వైపిసి ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుడ్లవల్లేరులో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు తెలిపారు. తూర్పు వైపు రామాలయం వీధిలో మధ్యాహ్నం 2గంటలకు పోటీలు జరుగుతాయన్నారు.

శ్రీలక్ష్మి	: జ్యూమంజి
శ్రీబ్రహ్మ	: 2 కంట్రీస్
శ్రీరామ్	: సారథి
భాస్కర్ 35 ఎం.ఎం	: హలో
భాస్కర్ 70 ఎం.ఎం	: ఒక్క క్షణం
సింధూర	: ఎంసీఏ
బొమ్మరిలు	: హలో
బొమ్మరిల్లు మినీ	: అడ్వంచర్
బాలాజి	: ఖాకీ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
• విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
• అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
• సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
• పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-14, బెండ-18, మిర్చి-18, కాకర-20, బీర-26, క్యాబేజి-14, క్యారెట్-42, దొండ-20, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-16, చిక్కుడు-24, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-20, కీరదోస-12, బీన్స్-24, క్యాప్సికం-48, అలసంద-20.

లయన్స్ అన్నదానం


వృద్ధులకు అన్నదానం

గుడ్లవల్లేరు, జనవరి 6 : గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. స్పాన్సర్‌గా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్, వి. రామకృష్ణ వ్యవహరించారు. గుడ్లవల్లేరు క్లబ్ అధ్యక్షుడు ఎం.ఉమాశంకర్, కార్యదర్శి ఇ.ప్రసాద్, వి.ప్రభాకరరావు, సిహెచ్ గాంధీ ప్రసాద్, ఎస్.పరంధామయ్య పాల్గొన్నారు.


జన్మభూమి సభలో మాట్లాడుతున్న జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా


రంగవల్లులు తిలకిస్తున్న బుద్దా వెంకన్న, యలవర్తి

గుడివాడను తీర్చిదిద్దుతాం

- చంద్రబాబుకు మద్దతివ్వండి
- వచ్చే ఎన్నికల్లో రావిని గెలిపించండి
- మంత్రి దేవినేని ఉమా

గుడివాడ టౌన్, జనవరి 6 : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమని, అందుకే మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు వెచ్చించారని జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం 9, 10, 27, 28 వార్డులలో శనివారం జన్మభూమి నోడల్ అధికారి, ఆర్డీవో ఎం.చక్రపాణి అధ్యక్షతన జరిగింది. 10వ వార్డు జన్మభూమిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మాట్లాడుతూ నిరుపేదలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమస్తున్నారన్నారు. ధనిక, పేద తేడాలేకుండా ప్రతి ఒక్కరూ పండుగ చేసుకోవాలనే తలంపుతో రంజాన్‌తోఫా, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వృద్ధాప్యంలో ఎవరిపై ఆధారపడకుండా రూ.1000 పెన్షన్‌లు అంద చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రావిని గెలిపించి గుడివాడపై టీడీపీ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరారావు మాట్లాడుతూ పద మూడేళ్ళుగా గుడివాడలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అన్న ఎన్టీఆర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.

పని చేసే నేతను ఆదరించండి : బుద్దా వెంకన్న

రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న కోరారు. తొమ్మిదో వార్డు జన్మభూమిలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన చిన్న తనంలో గుడివాడ ఎలా ఉందో ఇప్పటికీ అలాగే ఉందన్నారు. దీనికి కారణం అభివృద్ధి నిరోధకులను ప్రజలు ఎన్నుకోవడమేనన్నారు. రౌడీ, గూండాలను ఉక్కుపాదంతో అణచిన చరిత్ర చంద్రబాబుదన్నారు. చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ గుడివాడ ప్రజలపై ముఖ్యమంత్రికి అమిత ప్రేమ ఉందన్నారు. 10 వేల మంది అడపడుచులకు అన్నగా గృహాలు నిర్మించి ఇవ్వనున్నారన్నారు.

గుడివాడ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, గూండా యిజాన్ని కాదన్నారు. గుడివాడ సమగ్రావృద్దే తమ ఏకైక లక్ష్యమన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లింగం ప్రసాద్, గుండిమడ రాఘవేంద్రరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గోర్జి సత్యనారాయణ, పార్టీ మాజీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వార్డు కౌన్సిలర్‌లు షేక్ అజీమున్నిసా, శొంఠి రామకృష్ణ, పొట్లూరి వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



నారాయణ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 6 : యునిఫైడ్ సైబర్ ఒలింపియాడ్‌లో గుడివాడ నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల డీన్ బి సురేష్ తెలిపారు. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో విజేతలకు ఆయన బంగారు పతకాలను బహూకరించారు. ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తదితరులు విజేతలను అభినందించారు.



విశ్వభారతి హమ్మింగ్ బర్డ్సలో సంక్రాంతి సంబరాలు

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 6 : విశ్వభారతి హమ్మింగ్‌బర్డ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు శనివారం అంబరాన్నంటాయి. చైర్మన్ పొట్లూరి శ్రీ మన్నారాయణ, ప్రిన్సిపాల్ జి.రాధ తదితరులు పాల్గొని చిన్నారులకు పండుగ ప్రాధాన్యత తెలిపారు.

గుడ్లవల్లేరు విద్యార్థిని ప్రతిభ


లహరితో డైరెక్టర్, హెచ్ఎం

గుడ్లవల్లేరు, జనవరి 6 : మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో స్టేట్ థర్డ్ ర్యాంక్‌ను ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థిని లహరి సాధించిందని డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి శనివారం చెప్పారు. విజేతను, శిక్షణ ఇచ్చిన గణిత అధ్యాపకుడు నాగినేని వెంకయ్యను సంస్థ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యాయుడు కొడాలి వెంకటకృష్ణారావు, కార్యదర్శి వి. సత్య నారాయణ, సహకార్యదర్శి వి.రామకృష్ణ, డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, హెడ్ మాస్టర్ మురళీ కృష్ణ అధ్యాపకులు అభినందించారు.

జన్మభూమిలో క్రీడల పోటీలు

గుడ్లవల్లేరు, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని యువతకు ఆర్ఇఆర్ఎం హైస్కూల్ గ్రౌండ్స్‌లో శనివారం క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీ కోర్టును మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మధుసూదనరావు, వాలీబాల్ కోర్టును నెహ్రూ పశువుల సంత గ్రామీణాభివృద్ధి సంఘం కార్యదర్శి ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వల్లభనేని సుబ్బారావు పోటీలను ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, ఎంపీడీవో ఎ.వెంకటరమన, కొసరాజు వెంకటాద్రిచౌదరి, వి.బాపయ్యచౌదరి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మోహనరావు పాల్గొన్నారు.

జన్మభూమిలో జీఈసీ విద్యార్థులు



గుడ్లవల్లేరు, జనవరి 6 : జీఈసీ విద్యార్థుల ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని కౌతవరం గ్రామంలోశనివారం నిర్వహించారు. ఎన్ ఎస్ఎస్ యూనిట్ విద్యార్థిని విద్యార్థులు కౌతవరంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం ఉన్నత పాఠశాల 8, 9, 10 తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు జన్మభూమి - మా ఊరు అంశంపై వక్తృత్వ పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ కరుణకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్‌కుమార్, పీఈటీ శివశంకర్, పిఆర్ఓ చగాంటి శ్రీనివాసరావు, హెచ్ఎం విజయకుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్టుషాపులపై ఉదాసీనత


డోకిపర్రులో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మితో కొసరాజు వాగ్వాదం

గుడ్లవల్లేరు, జనవరి 6 : బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా ఎక్సైజ్ శాఖ ఉదాసీనంగా వ్యవరిస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి డోకిపర్రు జన్మభూమిలో అధికారులను ప్రశ్నించారు. గ్రామానికి చెందిన పలువురు బెల్టుషాపుల గురించి చెప్పగా ఆయన సభలో ఎక్సైజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అయితే గ్రామంలో అలాంటిది ఏమీ లేదని, ఎక్కడైనా ఉంటే ఫిర్యాదు లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఎక్సైజ్ ఎస్సై లక్ష్మి కోరారు. ఫిర్యాదుదారుని పేరు గోప్యంగా ఉంచుతామని, గ్రామంలో బెల్టుషాపులు లేకుండా నిరోధిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



గుడివాడ రూరల్, జనవరి 6 : శెరీగొల్వేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృపావరం నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ వీర్రాజు విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలు అందచెయ్యగా శనివారం విద్యార్థు లకు అందించారు. ఎంఈవో ఘంటా చినవెంకటేశ్వరరావు, ఎంపీడీవో జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, ప్రధానోపాధ్యాయురాలు మోతిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్పందన

గుడ్లవల్లేరు, జనవరి 6 : కుక్కతోక వంకర చందాన శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి గుడ్లవల్లేరు ఇం జనీరింగ్ కళాశాల విద్యార్థులు స్పందించారు. కౌతవరం జడ్పీ హైస్కూల్ రహ దారిలో శనివారం బ్లీచింగ్ చల్లారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

సీపీఎస్ రద్దు చేయాలి

ముదినేపల్లి, జనవరి 6: ఉద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శనివారం ముదినేపల్లి మండలం చేవూరులో జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, యూపీ స్కూల్ టీచర్లు ఆంజనేయ ప్రసాద్, లావణ్యవల్లి, ఝాన్సీలక్ష్మి వినతిపత్రం అందజేశారు.

సినిమాలు

కైకలూరు
విజయలక్ష్మి : ఎంసీఏ
మాగంటి : ఒక్క క్షణం

ముదినేపల్లి
పూర్ణిమ : ఎంసీఏ

సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ మార్గదర్శి

▸ సింగరాయపాలెం జన్మభూమిలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు


సింగరాయపాలెం సభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి యనమల వేదికపై మంత్రి దేవినేని


చంద్రన్న కానుకలు అందజేస్తున్న మంత్రి దేవినేని


భాస్కరరావుపేటలో గర్భిణులకు సామూహిక సీమంతం చేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

ముదినేపల్లి, జనవరి 6: భారతదేశంలో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంతో ఆంధ్రప్రదేశ్ మార్గదర్శిగా, ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ముదినేపల్లి మండలం సింగరాయపాలెంలో శనివారం సర్పంచ్ పంతగాని దీప్తి అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో మంత్రులు యనమల, జనవనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఆహ్వానం మేరకు మంత్రులిద్దరూ పక్క నియోజకవర్గం నుంచి వెళుతూ సింగరాయపాలెం జన్మభూమిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి యనమల మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటున్నా బలహీన వర్గాల వారు పేదరికంతో బాధపడకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమానికి పెద్దపేట వేశారని అన్నారు. జలనవరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం పూర్తిచేసి రెండు పంటలకు పుష్కలంగా నీరిచ్చి రైతులకు సంతోషం, సంతృప్తి కల్పిస్తామన్నారు. శాసనమండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ అన్ని వర్గాల వారి సమస్యలను పరిష్కారానికి జన్మభూమి ఖచ్చితమైన వేదిక అయిందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న కానుకలను మంత్రులు పంపిణీ చేశారు. పలువురి కోరిక మేరకు కాల్వలకు త్వరలో నీరు విడుదల చేయనున్నట్టు మంత్రి ఉమా ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, తహసీల్దార్ సూర్యారావు, ఎండీవో మణికుమార్, టీడీపీ నేతలు చల్లగుళ్ళ శోభనాద్రిచదదౌరి, చలసాని జగన్మోహన్‌రావు, కొత్తూరి విఠల్, బోయిన రామరాజు, కానుకబోయిన లక్ష్మీ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

● **కలిదిండిలో...:** పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. భాస్కరరావుపేట గ్రామంలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. పింఛన్‌లు, రేషన్‌కార్డులు చంద్రన్న కానులను పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ ప్రభుత్వం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కైకలూరులో రూ. 9 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం జరుగుతుందన్నారు. రూ. 3.5 కోట్లతో శాంతినగర్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు. చిగురుకోట నుంచి రూ. 30 కోట్లతో విద్యుత్ లైన్ ఏర్పాటుచేసి 24 గంటలు నాణ్యమైన త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తామన్నారు. కొండంగి ఎత్తిపోతల పథకాన్ని రెగ్యులైజేషన్ చేసి రూ.6 కోట్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ. 22 కోట్లతో గురవాయిపాలెం, పెదలంక రోడ్డు నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరాజు, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ మంతెన సుబ్బరాజు, నున్న భగవాన్, టీడీపీ జిల్లా కార్యదర్శులు రవీంద్ర, సత్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి అశోక్‌కుమార్, తహసీల్దార్ వెన్నెల శ్రీను, ఎంపీడీవో ఆంజనేయులు, సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

● **కైకలూరులో...:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సాధికారమిత్ర ప్రముఖ పాత్ర పోషించాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఐఎఫ్ఎస్ డాక్టర్ వి.భాస్కర రమణమూర్తి అన్నారు. కైకలూరు మండలం వింజరం, శ్యామలాంబపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. వింజరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాస్కర రమణమూర్తి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ప్రజల వద్దకు పాలన చేపట్టారని గ్రామసభల ద్వారా ప్రజల అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, టీడీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు,పెన్మెత్స త్రినాథరాజు, పోలవరపు లక్ష్మిరాణి, బంకపల్లి సీతమ్మ, పి.రాధాకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు ముత్యాల సునీత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాగిశెట్టి విజయలక్ష్మి, బచ్చు సాంబశివరావు, మండల ప్రత్యేకాధికారి ఆనందబాబు, ఎమ్డీవో ఆర్. దివాకర్, తహసీల్దార్ బి.శ్రీనునాయక్ పాల్గొన్నారు.


వింజరంలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి భాస్కర రమణమూర్తి

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న మల్లికార్జునరావు

కైకలూరు, జనవరి 6: నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. కైకలూరు ఎస్టీకాలనీకి చెందిన పిల్లలు సక్రమంగా బడికి వచ్చేవిధంగా ఉపాధ్యాయులు చొరవచూపడంతో వారికి కావాల్సిన బ్యాగులు, పుస్తకాలు, కాస్మోటిక్స్ దాత వరదా మల్లికార్జునరావు, రాజనాల సాయిరాజ్ మౌళి, వెంకట శేషగిరి ఆర్థిక సహకారంతో అందజేశారు. శనివారం కైకలూరు ఓరియంటల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరదా మల్లికార్జునరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, సర్వేస్వరమ్మ, ఉపాధ్యాయులు బ్రహ్మానందరావు, బెనర్జీ, సుబ్బారావు, డి.ప్రసాద్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వాడండి

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించి బహిరంగ మలవిసర్జనలేని నియోజకవర్గంగా గుర్తింపు చెందాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు.ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం కైకలూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి తాలుకా సెంటర్ వరకూ చెంబు చచ్చింది ఆత్మగౌరవం పెరిగిందని ర్యాలీ చేశారు. విద్యార్థులు చెంబుకు పాడికట్టి ఊరేగింపుగా తీసుకు వెళ్ళి ఖననం చేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు,పెన్మెత్స త్రినాథరాజు, పోలవరపు లక్ష్మిరాణి, వీరాబత్తిన సుధా, వేములపల్లి కారుణ్య, ఎండీఉస్మాన్, ఎంపీటీసీ సభ్యులు తెంటు వెంకటరమణ, శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.

- కైకలూరు



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దాసరి


ముత్యాల జీవనకుమార్


దాసరి తరుణ్‌కుమార్

మండవల్లి, జనవరి 6: మండవల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉనికిలి గ్రామానికి చెందిన దాసరి తారక నాగ తరుణ్‌కుమార్‌ను నియమిస్తూ, జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. కృష్ణమురళీ నియామకపు పత్రాన్ని పంపినట్లు పీసీసీ సభ్యుడు మన్నేపల్లి ఆదాం శనివారం విలేకరులకు తెలిపారు. అలాగే జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తక్కిళ్ళపాడుకు చెందిన ముత్యాల జీవనకుమార్‌ను నియమించినట్లు ఆదాం వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన తరుణ్‌కుమార్, జీవనకుమార్‌లు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, పార్టీ ఆదేశాలు అమలుచేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తామని తెలిపారు.

పుష్పం రూపంలో విద్యార్థిని ప్రదర్శన



ముదినేపల్లి, జనవరి 6 : ముదినేపల్లి మండలం చేవూరులో శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో యూపీ పాఠశాల విద్యార్థిని పెనుమాల లక్ష్మీప్రసన్న(5) పుష్పం అకారంలో ప్రదర్శనను నిర్వహించి అందరిని విశేషంగా ఆకర్షించింది. ఆ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఆ విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో ఉండే సౌకర్యాలు, ప్రయోజనాలను ప్రతిబించే విధంగా పుష్పాకృతిలో వినూత్నంగా ప్రదర్శించింది. చార్ట్‌ను చెట్టు ఆకారంలో తయారుచేసి తాను చెట్టు రూపంలో కనిపించి వికసిస్తున్న పుష్పంలా ప్రదర్శన నిర్వహించి జన్మభూమి టీము అభినందనలను అందుకుంది.

మహిళలకు రంగవల్లుల పోటీలు

పామర్రు, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నెమ్మలూరు శివారు మలయప్పన్‌పేటలో సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో శనివారం మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

స్వచ్ఛ భారత్‌లో పాలు పంచుకోవాలి



డంపింగ్‌యార్డులో పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ డేవిడ్‌రాజు

పెదపారుపూడి, జనవరి 6: స్వచ్ఛ భారత్‌లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వానపాముల సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మండలంలోని వానపాముల గ్రామంలో నిర్మిస్తున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థలంలోనే వేయాలన్నారు. సంపద తయారీ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశారన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



రోడ్డుకు భూమిపూజ చేస్తున్న వార్డు సభ్యులు సాంబశివరావు, నారాయణ, మహంకాళి తదితరులు

పామర్రు, జనవరి 6: రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పామర్రు పంచాయతీ పాలకవర్గ ప్రతిపక్ష నేత, 18వ వార్డు సభ్యులు తాడిశెట్టి సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక 18వ వార్డులో రూ. 8.5 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం మరింత అవసరమన్నారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాలతో పాటు మురుగునీటి డ్రైనేజి వ్యవస్థల ఆధునీకరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి పసుపులేటి నారాయణరావు, వార్డు ప్రముఖులు పామర్తి మహంకాళిరావు, ఎస్.జి.వి. శేషుకుమార్, పీఆర్‌వో రామారావు, పసుపులేటి శివయ్య తదితరులు పాల్గొన్నారు.



పెదపారుపూడి మండలం యలమర్రు పీహెచ్‌సీ అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు



కొర్నిపాడులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు



కూడేరు గ్రామ సభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీటీసీ, సర్పంచ్, అధికారులు.

'కానుక' రుచులు పంచాలి

కొర్నిపాడు గ్రామ సభలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

పెదపారుపూడి, జనవరి 6: చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషలు అన్నారు. మండలంలోని కొర్నిపాడు గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలకు వివరించారు. ప్రజోపయోగమైన పథకాలు ఎన్నో అందిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం గ్రామస్థులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ముందుగా భోగిమంటలు, గంగిరెద్దుల ఊరేగింపు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల లక్ష్మీసుభాషిణి, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహసీల్దార్ బుల్లిబాబు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, ఏపీఎం కృపావేణి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

టీకా వేయమంటే లేదన్నారు

జమీదింటకుర్రు సభలో గ్రామస్థుల ఆగ్రహం

పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లలో పిల్లలకు టీకాలు వేయకుండా వేరొక ఆసుపత్రికి వెళ్ళి టీకాలు వేయించుకోవాలని ఏఎన్ఎంలు చెప్పారని గ్రామస్థులు యలమర్రు పీహెచ్‌సీ వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని జమీదింటకుర్రు గ్రామంలో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివ్యాంగుడు జె. వీరభద్రరావు తన కుమార్తెకు సబ్‌సెంటర్‌లో టీకా వేయించుకోవడానికి వెళితే వెంట్రప్రగడ పీహెచ్‌సీకి వెళ్లి వేయించుకోవాలని చెప్పారని, అక్కడకు వెళితే మీ ఏఎన్ఎం చెప్పకుండా వేయడం కుదరదని అన్నారని తెలిపారు. తనలాగే తనకు పుట్టినబిడ్డకు అంగవైకల్యం రాకుండా ఉండాలనే ఆరాటంతో ఉంటే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

● గ్రామానికి వచ్చే 11 కెవి విద్యుత్ వైర్ల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, రెండు ఫీడర్లుగా విభజించితే సమస్యలు ఉండవని గ్రామస్థులు ఏఈ శ్రీనివాసమూర్తికి తెలిపారు. వర్షాకాలంలో చెట్టుకొమ్మ పడితే 15 గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, గ్రామంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, చేయాల్సిన పనుల వివరాలను తెలియచేశారు. ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషలు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్ జాస్తి రామచంద్రరావు, తహసీల్దార్ బుల్లిబాబు, కార్యదర్శి నరసింహారావు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, డ్వాక్రా, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిగ్రామం సస్యశ్యామలం

పమిడిముక్కల, జనవరి 6: ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహరహం పాటుపడుతున్నారని జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య తెలిపారు. శనివారం కూడేరు, ఐనపూరు, ఫతేలంక, ఐనంపూడి గ్రామాల్లో 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామసభలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అధికారులు గ్రామాలకు తరలి వచ్చారన్నారు. కూడేరులో సర్పంచ్ పరిశె మనోహరం అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు నిమ్మితాలగుంట రహదారి అధ్వానంగా ఉందని, దానిని బాగు చేయాలని అధికారులను కోరారు. ఐనపూరులో సర్పంచ్ దూడల లక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తమ గ్రామంలోనే రేషన్ సరుకులు ఇప్పించాలని, పొరుగూరుకు వెళ్లి నిత్యావసర వస్తువులు తెచ్చుకోలేమని అధికారులను కోరారు. ఈ నెల నుంచి ఇక్కడే వచ్చే ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ రాజకుమారి వారికి హామీ ఇచ్చారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు భోగిపండ్లు పోశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఫతేలంక, ఐనంపూడి గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. రేషన్‌కార్డులు, నివేశన స్థలాలు, ఇళ్ల కోసం పలువురు దరఖాస్తులు ఇచ్చారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు, ఎంపీడీవో విద్యాధరి, తహసీల్దార్ రాజకుమారి, ఎమ్మీవో వెంకటేశ్వరరావు, పీఆర్‌ఏఇ సురేష్‌బాబు, విద్యుత్ ఏఇ శ్రీనివాసరావు, ఏవో కనుమూరి లక్ష్మణరావు, ఐసీయస్ ప్రాజెక్టు అధికారిణి అన్నపూర్ణాదేవి, వివిధ శాఖల సిబ్బంది, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, లక్ష్మి, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే ఆలంబనగా...

కూచిపూడి (పెదపూడి), జనవరి 6: మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిబొట్ల ఆనంద్ పేర్కొన్నారు. సాయికోమల్ చారిటబుల్ ట్రస్ట్, స్వర్ణభారతి ట్రస్టు (ఆత్మకూరు)ల సంయుక్త ఆధ్వర్యంలో పెదపూడిలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. 45 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు పెదపూడి ఆంధ్రాబ్యాంక్ శాఖ పావలా వడ్డీకి కుట్టుమిషన్లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి నప్పుడు కుటుంబాలు బలోపేతం అవుతా యన్నారు. వారు అభివృద్ధి చెందటంతో పాటు పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎదగాలన్నారు. సాయికోమలి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పోతునేని మహాలక్ష్మి, ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ శివకుమార్, స్థానిక ఆంధ్రాబ్యాంక్ శాఖ మేనేజర్ గరికపాటి నాగేశ్వరరావు, ఆంధ్రాబ్యాంక్ శాఖ విశ్రాంతి అధికారి పసుమర్తి హనుమరామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.



పెదపూడిలో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఆనంద్, మహాలక్ష్మి, తదితరులు

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

పమిడిముక్కల, జనవరి 6: చెరకు ట్రాక్టర్ విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టి, మహిళను గాయపరిచిన ట్రాక్టర్ ఆపరేటర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి వీరంకి వైపు నుంచి ఉయ్యూరు వెళ్తున్న చెరకు లోడు ట్రాక్టర్ ఎన్టీఆర్ కాలనీ సమీపంలో విద్యుత్ పోల్‌ను ఢీకొన్న విషయం విదితమే. దాంతో విద్యుత్ పోల్ పడిపోయింది. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఇదే సమయంలో వీరంకికి చెందిన అబ్దుల్ షకిల్ తన పెద్దమ్మను వీరంకి లాకు సెంటర్‌లో దింపి బస్సు ఎక్కించేందుకు బైక్‌పై తీసుకొస్తున్నాడు. బైక్ ట్రాక్టర్ వెనుక వస్తుండగా, విద్యుత్ పోల్ విరిగి వారిపై పడింది. దాంతో బైక్ వెనుకున్న అబ్దుల్ ఫర్గత్‌ఉన్నీసా తలకు తీవ్ర గాయమైంది. ఆమెను వెంటనే విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అబ్దుల్ షకీల్ ఫిర్యాదు మేరకు ట్రక్కును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రత్యేక వైద్య శిబిరం

బొడ్డపాడు(తోట్లవల్లూరు): మండలంలోని బొడ్డపాడు జన్మభూమి గ్రామసభ వద్ద శనివారం పెనమకూరు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యుడు ఎండి జె. జునీద్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధుల రోగులు ఆయుర్వేద వైద్యం చేయించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. అలాగే పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాల నాయక్ పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న ఆయుర్వేద డాక్టర్ జునీద్, గోపాలనాయక్

బొడ్డపాడులో సబ్‌స్టేషన్‌కు ప్రతిపాదనలు

ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

బొడ్డపాడు(తోట్లవల్లూరు): బొడ్డపాడులో రూ 1.14 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన తెలిపారు. మండలంలోని బొడ్డపాడు పంచాయతీ వద్ద సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు అధ్యక్షతన శనివారం ఏర్పాటైన జన్మభూమి మా ఊరు గ్రామసభకు ఎమ్మెల్యే కల్పన హాజరయ్యారు. ఈ సభలో ఎంపీటీసీ సభ్యుడు మూడే శివ శంకర్ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఆ తరువాత కల్పన మాట్లాడుతూ బొడ్డపాడు అభివృద్ధికి శివశంకర్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. 25 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరటంతో మరో ట్యాంకు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో రూ. 1 కోటితో బొడ్డపాడులో సిమెంటు రోడ్లు నిర్మించామని, మళ్ళీ సిమెంటు రోడ్లకు రూ. 35 లక్షలు మంజూరయ్యాయని కల్పన తెలిపారు. బొడ్డపాడు ఎంపీయూపీ పాఠశాలలో తగినంతమంది విద్యార్థులుంటే హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలంలో 450 పింఛన్ దరఖాస్తులు ఆన్‌లైన్ అయ్యాయని, మండల ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు కోటాతో కలిపి 450 పింఛన్‌లు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

నియోజకవర్గానికి రూ. 104 కోట్లు కేటాయించి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి గ్రామంలో పక్కా డ్రైనేజీల నిర్మాణానికి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత అవసరాలు అడుగుతున్నారు తప్ప గ్రామాభివృద్ధి గురించి అడగడం లేదని కల్పన అన్నారు. ఉద్యోగులు మానవతా దృక్పథంతో పని చేయాలని సూచించారు.


తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కల్పన, ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ సీతారాంబాబు తదితరులు

బెల్టుషాపులను మూయించరా?

అనంతరం చినపులిపాకలో సర్పంచ్ ఆరేపల్లి జగన్మోహన్‌రావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ప్రభుత్వం బెల్టుషాపులను రద్దు చేసినప్పటికి చినపులిపాకలో ఎందుకు అరికట్టలేదని ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్ అధికారులను ప్రశ్నించారు. సమాచారం అందిస్తే బెల్టుషాపులను అణిచి వేస్తామని ఎస్సై ప్రసాద్ సమాధానమిచ్చారు. గ్రామసభల్లో ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు, తహసీల్దార్ జి. భద్రు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్. నాగేశ్వరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కనగాల వెంకట సత్యనారాయణ(చంటి), మండల జన్మభూమి కమిటీ సభ్యుడు వీరపనేని శివరామప్రసాద్, నీటిసంఘం అధ్యక్షుడు కళ్లం శివారెడ్డి. కార్యదర్శి డి. రమాదేవి, వీఆర్వో సూరిబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపులకు రుణాల పంపిణీ

కూచిపూడి (పెదముత్తేవి), జనవరి 6: ప్రజాసమస్యల పరిష్కారానికి గొప్ప వేదికైన జన్మభూమి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. పెదముత్తేవిలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగిస్తూ, అధికారులు ప్రజల ముంగిటకు వచ్చి, ప్రజాసమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్న కార్యక్రమం జన్మభూమి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి పేదవానికి అందాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ఈసందర్భంగా డ్వాక్రా గ్రూపులకు లింకేజీ రుణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. అనంతరం చినముత్తేవి, ఎద్దనపూడి, గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఎమ్‌పిపి కిలారపు మంగమ్మ, వైస్‌ఎమ్‌పిపి నన్నపనేని వీరేంద్ర, తాత వీరదుర్గప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మునిపల్లి కోటయ్య, ఎద్దనపూడి రాజశేఖర్, కాకర్ల మహాలక్ష్మీ, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కాకర్ల శివకుమార్, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎండీవో ఆనందరావు, తహసీల్దార్ రామనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

చెంబు అలవాటు మానుకోండి


వానపాముల గ్రామంలో చెంబును ఊరేగిస్తున్న విద్యార్థులు

పెదపారుపూడి: చెంబు సంస్కృతిని వీడి మరుగుదొడ్లనే వాడుకోవాలని వానపాముల హెచ్‌ఎం సిహెచ్‌వి. రమణారావు అన్నారు. మండలంలోని పెదపారుపూడి వానపాముల, వెంట్రప్రగడ, యలమర్రు గ్రామాలలో శనివారం ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా చెంబు శవయాత్రలు నిర్వహించి ఊరు శివారు ప్రాంతంలో పాతిపెట్టారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డేవిడ్‌రాజు, కార్యదర్శులు ఎలీషారావు, రాధిక, పిచ్చియ్య, ఈశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై దిగబడిన చెరకు ట్రాక్టర్

నిలిచిన ట్రాఫిక్


కృష్ణాపురం సెంటర్‌లో దిగబడిన చెరకు ట్రాక్టర్

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 6: కృష్ణాపురం సెంటర్‌లో శనివారం సాయంత్రం చెరకు ట్రాక్టర్ నడిరోడ్డుపై దిగబడటంతో కొంత సేపు వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఐఎన్‌కె రహదారిపై స్థానిక ఆంధ్రాబ్యాంకు ఎదురుగా చెరకు ట్రాక్టర్ దిగబడింది. ఇక్కడ రోడ్డుకు దిగువన ఉన్న తూములు పగిలి పోవటంతో కొత్తవాటిని వేసేందుకు రోడ్డును తవ్వారు. తవ్విన ప్రాంతంలో మట్టివేసి, దానిపై కంకర వేశారు. దాంతో అధికలోడుతో వచ్చిన చెరకు ట్రాక్టర్ దిగబడింది. రోడ్డుకు మధ్యలో చెరకు ట్రాక్టరు నిలిచిపోవటంతో లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. మరో ట్రాక్టరు తెచ్చి బయటకు లాగటంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయ్యింది.

కోడికి కత్తులు కట్టే వారిపై బైండోవర్

పమిడిముక్కల, జనవరి 6: కోడికి కత్తులు కడుతున్నారనే సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం కూడేరు గ్రామంలో పందెం కోడికి కత్తులు కడుతున్నారనే ఆరోపణపై అంగడాల వీరాంజనేయులు, ఆనందరావులు, తాడంకిలో గండికోట రంగబాబులను అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసినట్టు చెప్పారు.

వైభవంగా లక్ష తులసీ పూజ

బొడ్డపాడు(తోట్లవల్లూరు): బొడ్డపాడు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం లక్ష తులసీ పూజ వైభవంగా జరిగింది. అర్చకులు విప్రనారాయణ భట్టర్, నారాయణ అనంత్, భక్తులు వేణుగోపాలస్వామికి లక్ష తులసి పూజ నిర్వహించారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కనగాల వెంకట పత్యనారాయణ(చంటి), నిమ్మగడ్డ జయరామ్, శరణం కాశీవిశ్వనాథ్ దంపతులు మూల మంత్ర సహిత మహాశాంతి హోమంలో పాల్గొన్నారు.


వేణుగోపాలుడికి తులసీ పూజ

చెరకు వ్యర్థాలకు నిప్పు

పమిడిముక్కల, జనవరి 6: పొలాల్లో వ్యవసాయ ఉత్పత్తుల వ్యర్థాలను తగుల బెట్టవద్దని, దీనివలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని ప్రభుత్వం చెబుతున్నా అనేక మంది తమ పొలాల్లో వరి, చెరకు అవశేషాలను కాల్చివేస్తున్నారు. పమిడిముక్కల గ్రామంలో గత రెండు రోజుల నుంచి చెరకుతోట నరకటంతో మిగిలిన చెరకు ఆకును నిప్పుపెట్టి దగ్ధం చేస్తున్నారు. దాని వలన ప్రధాన రహదారిపై దట్టమైన పొగ అలుముకొంది. పొలంలో వ్యర్థాలను కుళ్లబెట్టి భూమిలో కలియదున్నటం వలన భూమి సారవంతమవుతుందని మండల వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు ఇటీవల జన్మభూమి మావూరు గ్రామసభల్లో చెరకు చెత్తను తగలబెట్టేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. అయితే కొందరు రైతులు సాయంత్రం వేళ చెరకు చెత్తకు నిప్పుపెట్టి కాల్చివేస్తున్నారు. మరుసటి రోజు ఉదయాన్నే పొలాన్ని దుక్కిదున్ని కాల్చిన ఆనవాళ్లు లేకుండా జాగ్రత్తపడుతున్నారు.



పేకాట, పందేలు వేయనివ్వం: ఎస్సై

పెదపారుపూడి, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా పేకాట, కోడిపందేలు వేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు పెదపారుపూడి ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని కొర్నిపాడు గ్రామంలో జరిగిన జన్మభూమిలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరి చేతుల్లోనైనా కోడిపుంజు కనిపించినా కేసులు నమోదు చేస్తామన్నారు. మహిళలు సహకరిస్తే నిరోధించడం సులువంటూ ఇంట్లో మగవారు ఎవరైనా పందేలకు వెళితే వెంటనే 1100లకు కాల్ చేయాలన్నారు. 10 నిమిషాల్లో సంఘటనా స్థలాలకు చేరుకుంటామన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అణిచివేస్తామని హెచ్చరించారు.

'బెల్టు'పై కఠిన చర్యలు

పెదపారుపూడి, జనవరి 6: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సై తాతిరెడ్డి హెచ్చరించారు. మండలంలోని జమీదింటకుర్రులో శనివారం జరిగిన సభలో మాట్లాడుతూ వైన్‌షాపుల నుంచి మద్యం సీసాలు కొనుగోలు చేసి గ్రామాలలో విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. పూర్తిస్థాయిలో బెల్టు షాపులు తొలగించామన్నారు.

షాపులలో కూడా లూజు విక్రయాలు లేవని ఒకవేళ లూజుగా విక్రయిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యంషాపులు ఉండాలన్నారు. అంతకంటే ఎక్కువ సమయం ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

గుడివాడ నియోజకవర్గం

గుడివాడ - గుడివాడ రూరల్ - నందివాడ - గుడ్లవల్లేరు

చెంబుకు అంతిమయాత్ర

గుడ్లవల్లేరు : చెంబు చచ్చింది కార్యక్రమాన్ని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. డోకిపర్రులో చెంబుకు అంతిమయాత్ర జరిగింది. గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి), ఎంఈవో బి.శంకర్‌నాథ్ తదితరులు పాల్గొని చెంబును గుంతలో పెట్టి పూడ్చారు.



సంక్షిప్తం

గుడివాడలో 10 కె రన్ నేడు

గుడివాడ టౌన్, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమం స్ఫూర్తితో ఆదివారం ఉదయం 6 గంటలకు పట్టణంలో 10కె రన్ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు శనివారం తెలిపారు. కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద 10కె రన్‌ను మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. పట్టణంలోని మున్సిపల్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, రూరల్ మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



వృద్ధులకు అన్నదానం

గుడివాడ టౌన్, జనవరి 6 : లయన్స్ క్లబ్ పితామహుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భం గా లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్ పొట్లూరి గంగాధరరావు చేతుల మీదుగా శనివారం అన్నదానం నిర్వహించారు. లయన్స్ జిల్లా గవర్నర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎనిమిది రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి.రమణమూర్తి, డి.శివన్నారాయణ తెలిపారు. క్లబ్ కోశాధికారి ఎ.వి. రంగారావు, చటర్జీ, రామారావు, బొర్రా కృష్ణమోహనరావు, అబ్దుల్ రహీమ్, సతీష్, అడబాల అప్పారావు, వై.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



10కె, 5కె రన్ నిర్వహించాలి

నందివాడ, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే 10కె, 5కె రన్‌లను విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 10కె రన్, గ్రామాల్లో 5కె రన్ నిర్వహించాల్సిందిగా కోరారు. పలు సూచనలు చేశారు. ఎంపీడీవో నాగిరెడ్డి, ఎంఈవో సుభాష్ చంద్రబోస్, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

ఒద్దులమెరకలో కలుషిత నీటి కష్టాలు

» అడుగంటిన తాగునీటి చెరువు » పనిచేయని మైక్రోవాటర్ ఫిల్టర్



అడుగంటి దుర్వాసన వస్తున్న ఒద్దులమెరక మంచినీటి చెరువు

నందివాడ, జనవరి 6 : మండలంలోని ఒద్దులమెరక ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. మంచినీటి చెరువు అడుగంటి కలుషితమవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 600 మంది నివసించే గ్రామంలో పూర్వం నుంచి గ్రామ ఊర చెరువును తాగునీటి కోసం ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం చెరువు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. చెరువు అడుగంటి నీరు కలుషితమై దుర్వాసన వస్తోంది.

మైక్రో వాటర్ ఫిల్టర్ పని చేయడం మానేసి చాలాకాలం కావడంతో చెరువులోని కలుషిత నీటినే నేరుగా ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ఎక్కించి సరఫరా చేస్తున్నారు. కలుషిత నీటిని తాగలేక కొందరు గుడివాడ, పుట్టగుంట ప్రాంతాల నుంచి నీటి డబ్బాలను కొనుగోలు చేసి తాగుతున్నారు. గ్రామంలో ఎక్కువ మంది బలహీన వర్గాలకు చెందిన వారు కావడంతో నీటిని కొనుగోలు చేసి తాగలేకపోతున్నారు. చెరువులోని నీటినే తాగి అంటు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మైక్రోవాటర్ ఫిల్టర్‌ను పునరుద్ధరించి చెరువును అభివృద్ధి చెయ్యాలని గ్రామస్థులు కోరుతున్నారు.



రోగాల బారిన పడుతున్నాం

మంచినీటి చెరువు నీరు దుర్వాసన వస్తోంది. ఆ నీళ్ళు తాగి రోగాల బారిన పడుతున్నాం. రక్షిత నీటి పథకాన్ని పునరుద్ధరించాలి.-**సుబ్బారావు**

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చెయ్యాలి



చెరువు నీళ్ళు పాడవడం వలన నీళ్ళు కొనుగోలు చేసి తాగవలసి వస్తుంది. గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-ఏసుదాసు, గ్రామస్థుడు

చేదుర్తిపాడు, ఒద్దులమెరక జన్మభూమిలో సమస్యలు ఏకరువు

నందివాడ, జనవరి 6 : చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు వరంలాంటిదని గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రి అన్నారు. ఒద్దులమెరక, చేదుర్తిపాడు గ్రామాలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సభలకు ముఖ్య అతిథిగా హాజరైన రామశాస్త్రికి ప్రజలు సమస్యలు ఏకరువు పెట్టారు. ఒద్దులమెరకలో తాగునీరు కలుషిత మైందని, మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని గ్రామస్థులు వాపోయారు. విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదాలకు నిలయంగా మారాయని మొర పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన రామశాస్త్రి సమస్యలను పరిష్కరిం చాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. చేదుర్తిపాడులో తాగునీటికి, రోడ్లకు నిధులు కేటాయించాలని గ్రామస్థులు అధికారు లకు విజ్ఞప్తి చేశారు. చేదుర్తిపాడులో మరణిం చిన కంటు భూమ లక్ష్మి, వెంకటేశ్వరరావులకు చంద్రన్న పథకంలో వచ్చిన రూ. 4 లక్షల చెక్కును కుమార్తె గాయత్రికి రామశాస్త్రి అందజేశారు. నూతనం గా మంజూరైన రేషన్‌కార్డులు, పాస్‌పుస్తకాలను లబ్ధిదారు లకు రామశాస్త్రి, అధికారులు అంద చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో నాగిరెడ్డి, ఎంఈవో సుభాష్ చంద్రబోస్, ఏపీఎం సాంబశివరావు, సర్పంచ్‌లు బొల్లం కరుణ కుమారి, పెద్దిబోయిన సత్య నారాయణ, గ్రామస్థులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా చెక్కు అందజేస్తున్న రామశాస్త్రి, అధికారులు



శెరీగొల్వేపల్లిలో రుణపత్రాన్ని అందిస్తున్న మండల ప్రత్యేకాధికారి కృపావరం తదితరులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృపావరం

గుడివాడ రూరల్, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృపావరం అన్నారు. శెరీగొల్వేపల్లిలో శనివారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. మండలానికి 400కుపైగా పింఛన్లు మంజూరయ్యాయని, అర్హత ఉన్న వారందరికీ పింఛన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులను చేయాలన్నారు. విలువలతో కూడిన చదువులు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. శెరీగొల్వేపల్లిలో కోలాటం, భజనలు ప్రజలను, అధికారులను ఆకర్షించాయి. అనంతరం పింఛన్‌లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ తేళ్ల నాగరాజు(నాని), మాజీ సర్పంచ్ మెరుగుమాల బసవపున్నయ్య, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, వివిధ శాఖల అధికారులు, శెరీగొల్వేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ చికిత్సా శిబిరం నేడు

గుడ్లవల్లేరు, జనవరి 6 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎంఈవో శంకర్ తెలిపారు. ప్రతి నెలా రెండో ఆదివారం నిర్వహించే ఈ శిబిరం ఈసారి మొదటి ఆదివారం నిర్వహిస్తున్నందున రెగ్యులర్‌గా చికిత్స పొందే వారు గమనించి సద్వినియోగం చేసుకో వాలని ఉమాశంకర్ తెలిపారు.

ముగ్గులపోటీలు నేడు

జిల్లా లయన్స్ గవర్నర్ -2 వైపిసి ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుడ్లవల్లేరులో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు తెలిపారు. తూర్పు వైపు రామాలయం వీధిలో మధ్యాహ్నం 2గంటలకు పోటీలు జరుగుతాయన్నారు.

శ్రీలక్ష్మి	:	జ్యామంజి
శ్రీబ్రహ్మ	:	2 కంట్రీస్
శ్రీరామ్	:	సారథి
భాస్కర్ 35 ఎం.ఎం	:	హలో
భాస్కర్ 70 ఎం.ఎం	:	ఒక్క క్షణం
సింధూర	:	ఎంసీఏ
బొమ్మరిలు	:	హలో
బొమ్మరిల్లు మినీ	:	అడ్వంచర్
బాలాజి	:	ఖాకీ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-14, బెండ-18, మిర్చి-18, కాకర-20, బీర-26, క్యాబేజి-14, క్యారెట్-42, దొండ-20, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-16, చిక్కుడు-24, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-20, కీరదోస-12, బీన్స్-24, క్యాప్సికం-48, అలసంద-20.

జగ్గయ్యపేట నియోజకవర్గం

జగ్గయ్యపేట - పెనుగంచిప్రోలు - వత్సవాయి

సినిమాలు

కమల:	ఒక్కక్షణం
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 25.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 27.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 31.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తదితరులు

జగ్గయ్యపేటరూరల్, జనవరి 6: మండలంలోని చిల్లకల్లు ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం చిన బాబులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించాలని సూచించారు.

గోదాదేవికి విశేషాలంకరణ



వెన్న అలంకారంలో గోదాదేవి

జగ్గయ్యపేట, జనవరి 6: స్థానిక బలుసుపాడు రోడ్డులోఉన్న స్వయం వ్యక్త వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొలువై ఉన్న గోదాదేవికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం వెన్న తో అలంకరణ చేశారు.

విద్యార్థుల శ్రమదానం

జగ్గయ్యపేట, జనవరి 6: ధనం బోడుపై ఉన్న మండవ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం కళాశాల క్రీడాప్రాంగణాన్ని, రోడ్డులో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. వీధులను శుభ్రం చేసి చెత్తను ఎత్తి పారబోశారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌చౌదరి మాట్లాడుతూ కళాశాలను శుభ్రంగా ఉంచటం ద్వారా ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్వచ్ఛభారత్ నిర్వహించినట్టు చెప్పారు.

ముగ్గుల పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 6: జన్మభూమి కార్యక్రమాల్లో బాగంగా శనివారం దుర్గాపురంలో మహిళలకు కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ కౌన్సిలర్ ఇంటూరి రామారావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం స్థానిక పోగాకు వీధిలో సీఎస్సార్ హెచ్‌యూపి స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమిలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



13వవార్డులో చంద్రన్న కానుక అందజేస్తున్న తాతయ్య, చైర్మన్ ఇంటూరి తదితరులు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



లింగగూడెంలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు

జగ్గయ్యపేట, జనవరి 6: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పట్టణంలో శనివారం 13, 15 వార్డుల లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా పెన్షన్లు పెంచి ఉద్యోగుల వేతనంలాగా ఒకటో తేదీన అందజేస్తున్నారని చెప్పారు. 13, 14, 15 వార్డులలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ మాట్లాడుతూ తెలుగుదేశం నేతలు, కొందరు కౌన్సిలర్ల నిర్వాహకం, అత్యుత్సాహం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

సభల్లో టీడీపీ ఫ్లోర్ లీడర్ వై. రాఘవ, వార్డు కౌన్సిలర్లు జాన్‌బాషా, ఎం.రాజ్యలక్ష్మీ, మారేపల్లి శౌరిలు, కమిషనర్ పీ.రమేష్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** రాష్ట్ర విభజన మూలంగా సాగునీటి సమస్య తలెత్తిందని, సమస్య పరిష్కారానికి తెలంగాణా రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికారులతో సంప్రదిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని అన్నవరం, బలుసుపాడు గ్రామాలలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని వ్యవసాయం చేసుకొనే రైతులు అధికంగా ఉన్నారని, పాలేరు నది నుంచి కాచవరం సప్లై చానల్‌కు సాగు రానందున భూములు వృథాగా ఉన్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. 'చెంబు చచ్చింది, ఆత్మగౌరవం నిలిచింది' కార్యక్రమంలో భాగంగా చెంబుకు పాడి కట్టి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఆధార పడకుండా ప్రతి కుటుంబానికి పది వేలు ఆదాయం వచ్చేలాగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, బోగిపండ్లు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

కార్యక్రమాలలో స్పెషలాఫీసర్ సత్యనారాయణ, తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్‌లు లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కళావతి పాల్గొన్నారు.

● **వత్సవాయిలో...:** ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత సూచించారు. మండలంలోని పోలంపల్లి పెంట్యాలవారిగూడెం గ్రామాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను అర్జీలద్వారా తెలియజేస్తే ప్రాధాన్యత ప్రకారం అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఐకేపీ, వెలుగు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై డ్వాక్రా మహిళలు ఉపాధిహామీ పథకం వర్కర్లు పలు ఆరోపణలు చేస్తూ కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీవో జయచంద్ర బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దు మణిగింది. పెంట్యాలవారిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పలు సమస్యల పరిష్కారం కాలేదని, టీడీపీ నాయకుల కనుసైగల ద్వారా సంక్షేమ పథకాలన్నీ పక్కదోవ పడుతున్నాయని వైసీపీ నాయకులు వడ్డే పరమయ్య ఆరోపించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎండీవో జయచంద్ర, తహసీల్దార్ బోజరాజు, జడ్పీటీసీ ఎల్ కమల, సర్పంచ్‌లు జి లక్ష్మీ, కె జయరాజు, ఎంపీటీసీ ఆవుల రేణుక, నీటిసంఘం అధ్యక్షుడు జె దశరథ, జన్మభూమి కమిటి సభ్యులు వివిధ శాఖలు చెందిన అధికారులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఎంపీపీ వెల్ది జ్యోతి జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు పేర్కొన్నారు. మండలంలోని లింగగూడెం, సుబ్బాయిగూడెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన డ్వాక్రా రుణాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను వారు పంపిణీ చేశారు. సుబ్బాయిగూడెంలో ఎమ్మెల్మే శ్రీరాం రాజగోపాల్ పాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం ఈశ్వరరావు, తహసీల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బుద్దారపు సుభద్ర, ఎంపీటీసీ భూక్యా ఏసమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడే క్రాంతి, పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి కల్యాణ్, లింగగూడెం టీడీపీ ప్రముఖులు మురుకుంట్ల బొజ్జయ్య, మాదినేని వెంకట్రావు, మురుకుట్ల బక్కయ్య పాల్గొన్నారు.

చెంబుకు అంతిమయాత్ర



చెంబుకు అంతిమయాత్రలో పాల్గొన్న బీడీఆర్ అప్పారావు తదితరులు



పెనుగంచిప్రోలులో చెంబు ఊరేగింపులో వెంకట సీతారామయ్య, డ్వాక్రా మహిళలు

జగ్గయ్యపేట, జనవరి 6: పట్టణంలో పలు వార్డులలో ఆత్మ గౌరవ దీక్షలలో భాగంగా చెంబుకు అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. చెంబుకు పాడి కట్టి విశేషంగా అలంకరించి, డప్పు వాయిద్యాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు, పురపాలక సంఘ ఉద్యోగులు, కౌన్సిలర్లు, హాబిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో శనివారం చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతసినిమాహాల్ సెంటర్ నుంచి చెంబును శవపేటికపై పెట్టి ఊరేగింపుగా మునేటి వద్దకు తీసుకువెళ్లి గుంటలో పాతిపెట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, కార్యదర్శి ఎంవై దాస్, కాకాని హరిబాబు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, హెచ్‌ఎం ఆళ్ల రాంబాబు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ముండ్లపాడులో చెంబు అంతిమ యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మందా సుజాత, ఎంపీటీసీ సభ్యుడు యలమద్ది శ్రీనివాసరావు, చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, గుంటుపల్లి వాసు, హైస్కూల్ హెచ్‌ఎం శ్యాంకుమార్, పలువురు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాతయ్య అభినందనలు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, జనవరి 6: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతిని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వర్షం నుంచి పంటలు తడవకుండా కాపాడే యంత్రాన్ని రూపొందించిన జీవీజే బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు డి.మోహన్ స్వరాజ్, మోహనకృష్ణ, వారికి మార్గదర్శకం చేసిన ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్‌లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శనివారం స్కూల్‌కు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు విద్యార్థులు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు హెచ్‌ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

రైతును ఓదార్చిన ఉదయభాను

వత్సవాయి, జనవరి 6: పాతవేమవరం గ్రామంలో శుక్రవారం దగ్ధమైన వరిపంట కుంపను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను సందర్శించి రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామానికి చెందిన మద్దెల శేషయ్య ఎకరం పొలం కౌలుకు తీసుకుని వరిపంట సేద్యం చేశాడు. పంటను కోసి పొలంలో గూడువేశాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం వరిపంట గూడుకు నిప్పు అంటుకుని దగ్ధమైంది. దగ్ధమైన పంట విలువ 50వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. పరామర్శించిన వారిలో గాదే రామారావు, మాదల చిన్న రంగయ్య తదితరులు ఉన్నారు.



వేమవరంలో దగ్ధమైన వరిపంటను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు సామినేని ఉదయభాను

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 10 వంగ 12, వంగ (గుండ్రం) 12, బెండ 20, పచ్చి మిర్చి 20, పండుమిర్చి 34, బజ్జిమిర్చి 30, కాకర 20, బీర 28 కాలీఫ్లవర్ 10/8, క్యాబేజి 13, క్యారెట్ 39, దొండ 20, బంగాళాదుంప 12, ఉల్లిపాయలు 36, గోరుచిక్కుళ్లు, 20, దోస 18, సొర 8/7, పొట్ల 10/8, అరటి (పెద్దది/చిన్నది)6/5, చిక్కుళ్లు 26/36 చామదుంప 32 మునగ 7/6, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 19, కీరదోస 12, ఫ్రెంచ్ బీన్స్ 22, కాప్సికం 40, కాకరస్టార్ 22, అలచంద 22, బఠాణి కాయలు 44, ఆకాకర 44, కూర గుమ్మడి 15, బూడిద గుమ్మడి 15, ఉసిరి 25, చిలకడదుంప 22, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి)10/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది)7/4, పొదీన (పెద్ద ది/చిన్నది) 6/3, స్వీట్‌కార్న్)10/8, ముల్లంగిదుంప 6, కోడిగుడ్డు -1 రూ.4.20

కుళాయి కనెక్షన్‌లో రాజకీయ లడాయి

- తెల్లారేసరికి పంపు కనెక్షన్ల తొలగింపు
- చైర్మన్ ఒత్తిడితోనే అని టీడీపీ రాస్తారోకో
- డీఈ విచారణకు కమిషనర్ ఆదేశం

జగ్గయ్యపేట, జనవరి 6: బైపాస్‌రోడ్డులో తెలుగుదేశం నేతలు ప్రారంభించిన మంచినీటి కుళాయిలను శనివారం ఉదయం మునిసిపల్ అధికారులు తొలగించటం వివాదానికి దారితీసింది. చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ ఒత్తిడితోనే అధికారులు కుళాయిలు తొలగించారని తెలుగు దేశం కౌన్సిలర్లు, నేతలు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు మేకా వెంకటేశ్వర్లు, టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవాల ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డులో సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం వద్ద రాస్తారోకో నిర్వహించారు. కేవలం టీడీపీకి చెందిన కౌన్సిలర్లు, నేతలతో స్థానికులు పంపును ప్రారంభించారన్న అక్కసుతో తొలగించారని మేకా, రాఘవాలు ఆరోపించారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీహరి అక్కడకు చేరుకుని టీడీపీ నేతలతో చర్చించారు. జన్మభూమిలో ఉన్న కమిషనర్ పి.రమేష్ డీఈఈ శశిధర్‌ను అక్కడకు పంపించారు. ఈ సందర్భంగా దుర్గాపురానికి మంచినీటిని పంపింగ్ చేసే మెయిన్‌లైన్‌కు ట్యాప్‌లు ఇవ్వటం సరికాదని అధికారులు చెప్పారు. పంపింగ్ లైన్ ప్రారంభించే వరకు కుళాయిలు కొనసాగించాలని టీడీపీ నేతలు కోరి ఆందోళన విరమించారు.


విజయవాడరోడ్డులో రాస్తారోకో చేస్తున్న టీడీపీ కౌన్సిలర్లు


రాస్తారోకో చేస్తున్న టీడీపీ నేతలతో చర్చిస్తున్న ఎస్సై శ్రీహరి

కుళాయి కనెక్షన్లపై డీఈతో విచారణ: కమిషనర్ రమేష్

బైపాస్‌రోడ్డులో అనధికార పంపులు ఏర్పాటుచేయటంపై డీఈ శశిధర్‌ను విచారణకు ఆదేశించినట్లు కమిషనర్ పీ. రమేష్ చెప్పారు. ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ దుర్గాపురం పైపులైన్ నుంచి కుళాయి కనెక్షన్లు ఇచ్చిన విషయం గాని, తొలగించిన విషయం గాని తమ ప్రమేయం లేకుండానే జరిగిపోయాయని చెప్పారు. పబ్లిక్ ట్యాప్‌లపై నిషేధం ఉన్న సమయంలో మెయిన్ లైన్ నుంచి కుళాయిలు ఇవ్వటం సరికాదని అన్నారు. విచారణలో బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

టీడీపీ రాజకీయ లబ్ధి కోసమే ఇబ్బందులు
చైర్మన్ ఇంటూరి

టీడీపీ కౌన్సిలర్లు రాజకీయ లబ్ధికోసం గుట్టుగా ఉంచాల్సిన విషయాలను ప్రచారం చేసుకోవటం వల్లనే కుళాయి కనెక్షన్లు అధికారులు తొలగించాల్సి వచ్చిందని చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ అన్నారు. దుర్గాపురానికి పైపులైన్లు వేసే వరకు కొద్దికాలం పాటు బైపాస్ రోడ్డులో ప్రజలు నీటిని ఉపయోగించుకుంటారని తాను కుళాయిలకు అనుమతిస్తే టీడీపీ కౌన్సిలర్ తన స్వార్థంతో పత్రికలకు తమ కృషి వల్ల కనెక్షన్లు వచ్చినట్లు ప్రకటించటం వల్ల అధికారులకు తెలిసి తొలగించారని చెప్పారు. తనను అప్రతిష్ట పాలు చేసేందుకు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్య సమస్యలు దూరం

వత్సవాయి, జనవరి 6: పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్య సమస్యలు దరిదాపుకు రావని జగ్గయ్యపేట విశ్వభారతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కొమరగిరి పద్మశేఖర్ అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం మండలంలోని గోపినినేనిపాలెం గ్రామంలో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశేఖర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలతోపాటు వీధులను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తులసిబ్రహ్మం, జడ్పీహెచ్ పాఠశాల హెచ్‌ఎం కొండ, ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ శివయ్య, వీఆర్వో ఎస్ జగన్నాథం, టీడీపీ నాయకులు గింజుపల్లి వీరబాబు, పొన్నం పెంటయ్య, సాయిసెంచరీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కేఆర్ భరద్వాజ్, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్సు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కంపచెట్ల తొలగింపు

పెనుగంచిప్రోలు, జనవరి 6: పెనుగంచిప్రోలు శివాలయం వెనుక వైపు దట్టంగా ఉన్న కంపచెట్లను శనివారం ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు. శివాలయం వెనుక వైపున కాజ్‌వేకు అనుకుని ఉన్న ఖాళీ స్థలంలో కంపచెట్లు బాగా పెరిగాయి. వ్యర్థ పదార్థాలను అక్కడ పారవేయడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. శివాలయం వేణుగోపాలస్వామి, సాయిబాబా ఆలయం, వరలక్ష్మీ అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ఉపసర్పంచ్ జేసీబీ ద్వారా తొలగించారు.కార్యక్రమంలో కార్యదర్శి ఎంవై దాస్ పాల్గొన్నారు.


కంపచెట్లను జేసీబీతో తొలగిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు

తొలగిన సంక్షోభం

వత్సవాయి, జనవరి 6: భీమవరం గ్రామంలో టీడీపీ పార్టీలో ఏర్పడిన సంక్షోభం శనివారంతో ముగిసింది. టీడీపీ అదిష్ఠాన వర్గం సరైన న్యాయం చేయడం లేదని కొందరు నాయకులు, పార్టీ పదవులకు, సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ సోదరుడు శ్రీరాం చినబాబు, మండల పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, గ్రామపార్టీ నాయకులతో చర్చించి నాయకులను, కార్యకర్తలను సముదాయించారు. దీంతో పార్టీలో ఇక నుంచి కొనసాగేందుకు అంగీకారం తెలిపారు.

రంగుల మహోత్సవానికి రామమందిరం ముస్తాబు

జగ్గయ్యపేట, జనవరి 6: రంగుల మహోత్సవానికి విచ్చేయనున్న పెనుగంచిప్రోలు గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ రాక కోసం పట్టణంలో రంగు బజార్‌లోని రామమందిరాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ ఏడాది ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చొరవ తీసుకుని శిథిలావస్థకు చేరుకున్న రామమందిరాన్ని పూర్తిగా తొలగించి రూ.2లక్షలతో నూతనంగా నిర్మిస్తున్నారు. స్థానిక వరదరాజస్వామి దేవస్థానానికి చెందిన ఈ భూమిలో కొంత భాగం కోర్టు వ్యాజ్యంలో ఉండగా, ఇటీవల కొంత భాగాన్ని దేవాదాయశాఖ స్వాధీనం చేసుకుంది. రామమందిరం స్థానంలో నిర్మిస్తున్న షెడ్‌లో రంగుల వేసేందుకు వస్తున్న గోపయ్య, తిరుపతమ్మల మూర్తులతో పాటు ఉపాలయాల్లో ఉన్న గ్రామ దేవతలు మంగళవారం ఉదయానికి జగ్గయ్యపేటకు చేరుకుంటాయి. రంగుల మహోత్సవం ముగించుకుని ఫిబ్రవరి నెలలో అమ్మవారు పెనుగంచిప్రోలుకు తిరుగుపయనమవుతారు. తిరుపతమ్మ దేవస్థానం డీఈఈ రమా, దేవస్థానం చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఈవో రఘునాథ్‌లు శనివారం పరిశీలించారు. మంగళవారం ఉదయానికి అన్ని ఏర్పాట్లు పూర్తవుతాయని చైర్మన్ వెంకటనారాయణ తెలిపారు.


రంగుల మహోత్సవానికి సిద్ధమైన నూతన రామమందిరం

సంక్షిప్తం

తెలంగాణ పీసీసీ చీఫ్ రాక నేడు

పెనుగంచిప్రోలు, జనవరి 6 : తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్. ఉత్తమ కుమార్‌రెడ్డి తిరుపతమ్మ దర్శనం కోసం ఆదివారం ఉదయం పెనుగంచిప్రోలుకు రానున్నట్లు ఎన్‌ఎస్‌పీ డీసీ మాజీ వైస్ చైర్మన్ గుంటుపల్లి వాసు తెలిపారు. అమ్మవారి దర్శనం అనంతరం మునేటి అవతలి వైపున గల ఒక పంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ఉత్తమకుమార్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు.

కోకాకోలా కంపెనీని సందర్శించిన ఎస్జీఎస్ విద్యార్థులు



జగ్గయ్యపేట, జనవరి 6: ఎస్జీఎస్ కళాశాల ఎంఎస్సీ రసాయనశాస్త్ర విద్యార్థులు పెద్దవడ్డమన్నాడులో ఉన్న కోకోకోలా కంపెనీని శనివారం సందర్శించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకులు సర్దార్, మహాలక్ష్మి, శ్రీ జ్యోతిలు కంపెనీకి విద్యార్థులను తీసుకెళ్లారు. కంపెనీ హెచ్‌ఆర్ పళ్లంరాజు శీతల పానీయాల తయారీపై అవగాహన కల్పించారు.

పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ


పుస్తకాలను గ్రంథాలయాధికారిణికి అందజేస్తున్న దాతలు రామారావు, ప్రసాద్

జగ్గయ్యపేట, జనవరి 6: ఆర్యవైశ్య ప్రముఖులు సముద్రాల రామారావు, ఆయన తనయుడు, బీడీపీఎస్ కంప్యూటర్స్ అధినేత ప్రసాద్‌లు స్థానిక గ్రేడ్1 గ్రంథాలయానికి రూ.6 వేలు విలువ చేసే నిరుద్యోగ యువతకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాధికారిని వి.రజినికి శనివారం విద్యార్థుల సమక్షంలో అందజేశారు.

మొక్కజొన్న సాగు వైపు దృష్టి

పెనుగంచిప్రోలు, జనవరి 6: పత్తి పంట దిగుబడి నామమాత్రంగా ఉండటంతో పలుగ్రామాలకు చెందిన రైతులు పత్తి చెట్లను పీకివేసి మొక్కజొన్న సాగు వైపు దృష్టి సారించారు. ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా తగ్గడంతో రైతులు బాగా నష్టపోయారు. దీంతో మొక్కజొన్న సాగు చేసి ఒడ్డున పడవచ్చన్న ఆశతో కొంత మంది రైతులు మొక్కజొన్న వేశారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

• నందిగామ
విజయ : ఒక్కక్షణం
మయూరి : ఎంసీఏ
• కంచికచర్ల..
పీవీఆర్‌సినీప్లెక్స్ స్క్రీన్ 1:దేవిశ్రీ ప్రసాద్
స్క్రీన్ 2 : ఇన్సిడీఎస్
శ్రీనివాస ఏసీ : ఎంసీఏ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	5 వరకు	273234	96660 23456
ఇండేన్ గ్యాస్ (నందిగామ)	5 వరకు	275238	98488 24365

సంక్షిప్తం



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న కొండూరు వెంకట్రావు

సంక్రాంతి కానుకలు అందజేత

నందిగామ, జనవరి 6: సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్రాంతి కానుకలు అందజేస్తుందని పట్టణ జన్మభూమి కమిటీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు అన్నారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాయాన్ని అందుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



హోమియో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ భానుప్రసాద్

ఉచిత హోమియో వైద్యశిబిరం

నందిగామరూరల్, జనవరి 6: సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంబారుపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఉచిత హోమియో వైద్యశిబిరం జరిగింది. శనివారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, స్పెషలాఫీసర్ రామారావులు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జన్మభూమి సభలలో క్యాంప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ ఐలపోగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయలు అమ్మకొనే హక్కుకు వేలం 9న

నందిగామరూరల్, జనవరి 6: మండలంలోని అంబారుపేట సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 9 మంగళవారం ఉదయం 11 గంటలకు కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మకొనే హక్కుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు. ముప్పై వేల రూపాయల ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.

అర్హులకే పింఛన్లు ఇవ్వాలి

జుజ్జూరు గ్రామసభ రసాభాస

వీరులపాడు, జనవరి 6: వీరులపాడు మండలం జుజ్జూరులో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాబాసగా మారింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం మొదట సజావుగా సాగుతున్న తరుణంలో వైసీపీ, సీపీఎంకు చెందిన నేతలు, కార్యకర్తలు పెన్షన్లు అర్హులకు ఇవ్వడం లేదంటూ అధికారులతో వాదులాటకు దిగారు.

మూడు సార్లు వేదిక మీదకు వచ్చి సీపీఎం నాయకుడు షేక్ లాల్‌మహమద్ గౌస్, వైసీపీ నాయకుడు పసుపులేటి సాయిబాబా, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ షహనాజ్‌బేగం, ఎంపీటీసీ సభ్యుడు షేక్ నాగుల్‌మీరాలు అధికారులతో వాదులాడు తుండగా, టీడీపీ సీనియర్ నాయకుడు, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు ప్రతిపక్ష నాయకుల మాటలకు ధీటుగా జవాబు ఇచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో ఏఒక్క టీడీపీ కార్యకర్తకూ పెన్షన్లు అందలేదని, ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలతో సమానంగా మిగిలిన వారికి కూడా పెన్షన్ ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జన్మభూమి కార్యక్రమం సజావుగా సాగనీయకుంటే ఊరుకొనేది లేదన్నారు. ఎస్సై పరిమి కిషోర్ స్టేజిపై ఉన్న వారిని కిందకు పంపారు. అనవసరమైన రాద్ధాంతం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం సభ సజావుగా సాగింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి, తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ బాణావత్ బిక్షాలి, వైస్ ఎంపీపీ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.



వాదులాడుకుంటున్న టీటీపీ, వైసీపీ నాయకులు

• **చందర్లపాడు, జనవరి 6:** ప్రజలకు ప్రశ్నించే అధికారం కల్పిచేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం మండలంలోని పున్నవల్లి, కొడవటికల్లు గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. పున్నవల్లి సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా అధికారులనే గ్రామాలకు తీసుకువచ్చి ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం కలిగిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదన్నారు. కొడవటికల్లులో జరిగిన సభలో స్పెషలాఫీసర్ బి.రామారావు పాల్గొని పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ కెవి సాంబ శివరావు, శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో సాధికార మిత్రలతో మాట్లాడుతున్న ఆర్డీవో హరీష్, ఎమ్మెల్యే సౌమ్య

ప్రభుత్వ పథకాలపై సాధికార మిత్రల పర్యవేక్షణ అవసరం

నందిగామ, జనవరి 6: నందిగామ పట్టణంలో 10, 11, 12 వార్డుల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు. విజయవాడ ఆర్డీవో హరీష్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. పథకాలు సమర్థవంతంగా అమలు జరగాలంటే సాధికార మిత్రలు సమర్థవంతంగా పని చేయాలని వారు సూచించారు. ఈసందర్భంగా ఆయా వార్డుల సాధికార మిత్రలను వేదిక వద్దకు పిలిచిన ఆర్డీవో వీరు ఎవరో, వారి విధులు ఏమిటో తెలుసా అని ప్రజలను ప్రశ్నించారు. ఒక్కొక్కరికీ 35 ఇళ్లు కేటాయించామని, ప్రభుత్వ పథకాలపై సాధికార మిత్రలు పర్యవేక్షించాల్సి ఉందని సూచించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారి పూజశ్రీ నృత్యం

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పదవ వార్డులో శ్రీవిద్య పాఠశాలకు చెందిన చిన్నారి కట్టా పూజశ్రీ చేసిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది.



చిన్నారిని అభినందిస్తున్న ఆర్డీవో హరీష్

కొండయ్య కుటుంబ సభ్యులకు బీమా అందజేత

నందిగామరూరల్, జనవరి 6: మండలంలోని గోళ్లమూడి గ్రామానికి చెందిన కటారపు కొండయ్య కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా సొమ్ము ద్వారా మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలను అందజేశారు. శనివారం సర్పంచ్ అమరేష్ తిరుపతయ్య, టీడీపీ నాయకులు బత్తిన రవి, అమరేష్ కోటేష్, సొసైటీ అధ్యక్షుడు గాదెల బాబులు బాధిత కుటుంబానికి సొమ్ము అందజేశారు.

మరుగుదొడ్లను వాడండి

నందిగామరూరల్, జనవరి 6: చెంబు చచ్చింది, మరుగుదొడ్డి వచ్చింది అనే నినాదంతో మండలంలోని అంబారుపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం అంబారుపేట, ఐతవరం, కంచల గ్రామాలలో జన్మభూమి సభ జరిగింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, స్పెషలాఫీసర్ రామారావుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఐలపోగు భాగ్యలక్ష్మి, ఐలపోగు నాగమ్మ, కొమ్ముకూరు మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, ప్రజలు, అధికారులు

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల గ్రంథాలయానికి నందిగామ మండల ఆర్యవైశ్య నాయకుడు చల్లా వెంకటనరసయ్య జాతీయ నాయకుల చరిత్రకు సంబంధించి పుస్తకాలు అందజేశారు. హెచ్‌ఎం రాంబాబునాయక్ దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెలగలేటి రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **(నందిగామ)**





దివ్యాంగులకు బియ్యం పంపిణీ

నందిగామ పట్టణంలోని దివ్యాంగులకు లయన్స్ క్లబ్ నూరవ ఆవిర్భావ సంవత్సరం పురస్కరించుకొని సభ్యులు బియ్యం పంపిణీ చేశారు. శనివారం క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి లక్ష్మీకాంత్, వాసవీ క్లబ్ సభ్యులు జల్లా రవి, చల్లా వెంకట నరసయ్య, చల్లా గాంధీ, తదితరులు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

(నందిగామ)

నందిగామ
నియోజకవర్గం

నందిగామ - కంచికచర్ల - చందర్లపాడు - వీరులపాడు

● నందిగామ
విజయ : ఒక్క క్షణం
మయూరి : ఎంసీఏ
● కంచికచర్ల..
పీవీఆర్‌సినీప్లెక్స్ స్క్రీన్ 1:దేవిశ్రీ ప్రసాద్
స్క్రీన్ 2 : ఇన్సిడీఎస్
శ్రీనివాస ఏసీ : ఎంసీఏ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	5 వరకు	273234	96660 23456
ఇండేన్ గ్యాస్ (నందిగామ)	5 వరకు	275238	98488 24365

సంక్షిప్తం



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న కొండూరు వెంకట్రావు

సంక్రాంతి కానుకలు అందజేత

నందిగామ, జనవరి 6: సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్రాంతి కానుకలు అందజేస్తుందని పట్టణ జన్మభూమి కమిటీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు అన్నారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాయాన్ని అందుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



హోమియో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ భానుప్రసాద్

ఉచిత హోమియో వైద్యశిబిరం

నందిగామరూరల్, జనవరి 6: సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంబారుపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఉచిత హోమియో వైద్యశిబిరం జరిగింది. శనివారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, స్పెషలాఫీసర్ రామారావులు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జన్మభూమి సభలలో క్యాంప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ ఐలపోగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయలు అమ్మకొనే హక్కుకు వేలం 9న

నందిగామరూరల్, జనవరి 6: మండలంలోని అంబారుపేట సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 9 మంగళవారం ఉదయం 11 గంటలకు కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మకొనే హక్కుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు. ముప్పై వేల రూపాయల ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.

అర్హులకే పింఛన్లు ఇవ్వాలి

జుజ్జూరు గ్రామసభ రసాభాస

వీరులపాడు, జనవరి 6: వీరులపాడు మండలం జుజ్జూరులో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాబాసగా మారింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం మొదట సజావుగా సాగుతున్న తరుణంలో వైసీపీ, సీపీఎంకు చెందిన నేతలు, కార్యకర్తలు పెన్షన్లు అర్హులకు ఇవ్వడం లేదంటూ అధికారులతో వాదులాటకు దిగారు.

మూడు సార్లు వేదిక మీదకు వచ్చి సీపీఎం నాయకుడు షేక్ లాల్‌మహమద్ గౌస్, వైసీపీ నాయకుడు పసుపులేటి సాయిబాబా, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ షహనాజ్‌బేగం, ఎంపీటీసీ సభ్యుడు షేక్ నాగుల్‌మీరాలు అధికారులతో వాదులాడు తుండగా, టీడీపీ సీనియర్ నాయకుడు, డీసీ వైస్ ఛైర్మన్ కాపా రాంబాబు ప్రతిపక్ష నాయకుల మాటలకు ధీటుగా జవాబు ఇచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో ఏఒక్క టీడీపీ కార్యకర్తకూ పెన్షన్లు అందలేదని, ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలతో సమానంగా మిగిలిన వారికి కూడా పెన్షన్ ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జన్మభూమి కార్యక్రమం సజావుగా సాగనీయకుంటే ఊరుకొనేది లేదన్నారు. ఎస్సై పరిమి కిషోర్ స్టేజిపై ఉన్న వారిని కిందకు పంపారు. అనవసరమైన రాద్ధాంతం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం సభ సజావుగా సాగింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి, తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ బాణావత్ బిక్షాలి, వైస్ ఎంపీపీ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.



వాదులాడుకుంటున్న టీడీపీ, వైసీపీ నాయకులు

● **చందర్లపాడు, జనవరి 6:** ప్రజలకు ప్రశ్నించే అధికారం కల్పిచేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం మండలంలోని పున్నవల్లి, కొడవటికల్లు గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. పున్నవల్లి సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా అధికారులనే గ్రామాలకు తీసుకువచ్చి ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం కలిగిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదన్నారు. కొడవటికల్లులో జరిగిన సభలో స్పెషలాఫీసర్ బి.రామారావు పాల్గొని పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కెవి సాంబ శివరావు, శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో సాధికార మిత్రలతో మాట్లాడుతున్న ఆర్డీవో హరీష్, ఎమ్మెల్యే సౌమ్య

ప్రభుత్వ పథకాలపై సాధికార మిత్రల పర్యవేక్షణ అవసరం

నందిగామ, జనవరి 6: నందిగామ పట్టణంలో 10, 11, 12 వార్డుల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు. విజయవాడ ఆర్డీవో హరీష్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. పథకాలు సమర్ధవంతంగా అమలు జరగాలంటే సాధికార మిత్రలు సమర్ధవంతంగా పని చేయాలని వారు సూచించారు. ఈసందర్భంగా ఆయా వార్డుల సాధికార మిత్రలను వేదిక వద్దకు పిలిచిన ఆర్డీవో వీరు ఎవరో, వారి విధులు ఏమిటో తెలుసా అని ప్రజలను ప్రశ్నించారు. ఒక్కొక్కరికీ 35 ఇళ్లు కేటాయించామని, ప్రభుత్వ పథకాలపై సాధికార మిత్రలు పర్యవేక్షించాల్సి ఉందని సూచించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారి పూజశ్రీ నృత్యం

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పదవ వార్డులో శ్రీవిద్య పాఠశాలకు చెందిన చిన్నారి కట్టా పూజశ్రీ చేసిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది.



చిన్నారిని అభినందిస్తున్న ఆర్డీవో హరీష్

కొండయ్య కుటుంబ సభ్యులకు బీమా అందజేత

నందిగామరూరల్, జనవరి 6: మండలంలోని గోళ్లమూడి గ్రామానికి చెందిన కటారపు కొండయ్య కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా సొమ్ము ద్వారా మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలను అందజేశారు. శనివారం సర్పంచ్ అమరేష్ తిరుపతయ్య, టీడీపీ నాయకులు బత్తిన రవి, అమరేష్ కోటేష్, సొసైటీ అధ్యక్షుడు గాదెల బాబులు బాధిత కుటుంబానికి సొమ్ము అందజేశారు.

మరుగుదొడ్లను వాడండి

నందిగామరూరల్, జనవరి 6: చెంబు చచ్చింది, మరుగుదొడ్డి వచ్చింది అనే నినాదంతో మండలంలోని అంబారుపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం అంబారుపేట, ఐతవరం, కంచల గ్రామాలలో జన్మభూమి సభ జరిగింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, స్పెషలాఫీసర్ రామారావుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఐలపోగు భాగ్యలక్ష్మి, ఐలపోగు నాగమ్మ, కొమ్ముకూరు మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, ప్రజలు, అధికారులు

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల గ్రంథాలయానికి నందిగామ మండల ఆర్యవైశ్య నాయకుడు చల్లా వెంకటనరసయ్య జాతీయ నాయకుల చరిత్రకు సంబంధించి పుస్తకాలు అందజేశారు. హెచ్ఎం రాంబాబునాయక్ దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెలగలేటి రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **(నందిగామ)**





దివ్యాంగులకు బియ్యం పంపిణీ

నందిగామ పట్టణంలోని దివ్యాంగులకు లయన్స్ క్లబ్ నూరవ ఆవిర్భావ సంవత్సరం పురస్కరించుకొని సభ్యులు బియ్యం పంపిణీ చేశారు. శనివారం క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి లక్ష్మీకాంత్, వాసవీ క్లబ్ సభ్యులు జల్లా రవి, చల్లా వెంకట నరసయ్య, చల్లా గాంధీ, తదితరులు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

(నందిగామ)

నందిగామ
నియోజకవర్గం

నందిగామ - కంచికచర్ల - చందర్లపాడు - వీరులపాడు

రైతుకు ట్రాక్టర్ అందజేత

కంచికచర్ల మండలం మోగులూరు గ్రామంలో రైతురథం పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను లబ్ధిదారుడు షేక్ షమీఉల్లాకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు వెలగా సీత, మండల వ్యవసాయాధికారి ఆర్.సురేష్ పాల్గొన్నారు. (కంచికచర్లరూరల్)



సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

అపార్ట్‌మెంట్స్‌లో విధిగా ఏర్పాటుచేయండి : డీఎస్పీ

నందిగామ, జనవరి 6 : నేరాల నివారణకు సీసీ కెమెరాల వినియోగం చక్కటి మార్గమని, అపార్ట్‌మెంట్‌ల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని నందిగామ డీఎస్పీ రాదేష్ మురళి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అపార్ట్‌మెంట్, వాణిజ్య సంస్థల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటువల్ల దొంగతనాలు, ఇతర నేరాలు తగ్గుతాయన్నారు. నేరం జరిగితే నేరస్తులను అనతి కాలంలో పట్టుకొనే అవకాశం ఉంటుందన్నారు. కంచికచర్ల, పరిటాల, గొట్టుముక్కల గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడం వల్ల సత్‌ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. దీనికితోడు ప్రతిఒక్కరూ ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టమ్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈసమావేశంలో నందిగామ సీఐ పి.వి.రమణ, ఎస్సైలు ఏసోబు, సురేష్, ఏఎస్సై రామారావు, భవన యజమానులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాదేష్‌మురళి

అర్హులకే సంక్షేమం

కంచికచర్లరూరల్, జనవరి 6 : కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మోగులూరు, మున్నలూరు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు అధికారులు, ప్రజల వద్దకు వచ్చి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు అందజేస్తున్నట్టు చెప్పారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మండల ప్రత్యేకాధికారి సుజాత, తహసీల్దార్ డి.పద్మజ, ఎంపీడీవో వైపీ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెలగా సీత, తదితరులు పాల్గొన్నారు.


గర్భిణులకు సీమంతం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మార్కెట్ ధరలు

● నందిగామ
మిర్చి : గరిష్ఠం : 7350
కనిష్ఠం :3600

కూరగాయల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	10	10
వంగ	10	10
బెండ	20	20
పచ్చిమిర్చి	20	20
బజ్జీ మిర్చి	34	32
కాకర	20	20
బీర	28	28
కాలిఫ్లవర్ హైబ్రీడ్	12	10
క్యాబేజి	14	14
క్యారెట్	38	40
దొండ	20	20
బంగాళ దుంప	13	13
ఉల్లిపాయలు	40	40
గోరు చిక్కుళ్ల	18	18
దోస	18	18
సొర (ఒకటి)	8	8
అరటి (ఒకటి)	5	5
చామదుంప	32	33
మునగ (ఒకటి)	8	8
కంద	24	24
బీట్‌రూట్	18	19
కీరదోస	13	14
బీన్స్	22	23
కాప్సికం	40	40
చిలకడ దుంప	20	20


లబ్ధిదారులకు చంద్రన్న బీమాను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్

చంద్రన్న బీమా అందజేత

చందర్లపాడు, జనవరి 6: మండలంలోని చింతలపాడు గ్రామంలో చంద్రన్నబీమా ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన ఎస్‌కె సుభాని గోగిశెట్టి గంగేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులకు ఒకొక్కరికి ఐదువేల రూపాయల వంతున జడ్పీటీసీ వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు, తదితరులు అందజేశారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ...

నందిగామ, జనవరి 6: నందిగామ పట్టణంలోని రైతుపేట అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. పట్టణానికి చెందిన మన్నెం శ్రీరామమూర్తి గురుస్వామి 18వ పడి సందర్భంగా భారీ పడి పూజ నిర్వహించారు. మురగన్ గురుస్వామి ఆధ్వర్యంలో కేరళా సాంప్రదాయ పద్ధతిలో పదునెట్టాంబడికి పూజలు నిర్వహించారు. అరటిడొప్పలు, పూలతో అందంగా అలంకరించిన మండపం మద్యంలో అయ్యప్ప, కుమార స్వామి, అయ్యప్ప చిత్రపటాలను పెట్టి కేరళా సాంప్రదాయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుంచి అయ్యప్ప, భవాని, గోపయ్య స్వాములు పెదఎత్తున హాజరయ్యారు.


అయ్యప్పకు పుష్పయాగం చేస్తున్న గురుస్వామి


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

చందర్లపాడు, జనవరి 6: మండలంలోని వెలదికొత్తపాలెం గ్రామానికి చెందిన మందడపు ధనలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 30 వేల ఆర్థిక సాయాన్ని శనివారం నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కె.వి.సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యురాలు కొల్లి లక్ష్మి, కొల్లి రామారావులు పాల్గొన్నారు.

చెంబుకు శవయాత్ర

కంచికచర్లరూరల్, జనవరి 6: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండలంలోని కొత్తపేట గ్రామంలో శనివారం 'చెంబు చచ్చింది ఆత్మగౌరవరం బతికింది' కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా చెంబులను వాహనాలపై ఏర్పాటుచేసి శవయాత్రగా శ్మశానానికి తీసుకువెళ్లి పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధం శ్రీరామ్మూర్తి, కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

● చందర్లపాడు, జనవరి 6: మండలంలోని తుర్లపాడు, జడ్పీ పాఠశాల విద్యార్థులు శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది నినాదాలతో శవయాత్ర నిర్వహించారు. గ్రామం మధ్యలో చెంబుకు ఖననం చేశారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


తుర్లపాడులో చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం


వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న జీఎంటీ కోఆర్డినేటర్ శ్రీశాంతి తదితరులు

వృద్ధులకు అన్నదానం

కంచికచర్లరూరల్, జనవరి 6: దాతలు అందచేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లయన్స్‌క్లబ్ జీఎంటి కోఆర్డినేటర్ శ్రీశాంతి పేర్కొన్నారు. కంచికచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వస్త్ర వ్యాపారి కీర్తిశేషులు పసుపులేటి సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెద్దినీడి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీశాంతి మాట్లాడుతూ ఆశ్రమంలో ఆదరణ పొందుతున్న వారు ఏవిధమైన ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుబ్బారావు కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలశెట్టి సత్యనారాయణ, కొమ్ము మురళి, వినోద్, దాత పసుపులేటి కృష్ణ పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం మత పెద్దలు

ముస్లింల శాంతి ర్యాలీ

నందిగామ, జనవరి 6: రాజమండ్రిలో మసీదు పెద్దను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ నందిగామ పట్టణంలో ముస్లిం మత పెద్దలు శాంతి ర్యాలీ నిర్వహించారు. శనివారం పెద్దమసీదు ముతవల్లి మహమద్ ఖాజామోహిధీన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన మత పెద్దలు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఖాజామెహిద్దీన్ మాట్లాడుతూ మత పెద్దలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన మౌజన్ ఫరూక్ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్‌గ్రే షియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌కె ల్యాబ్ అధినేత షేక్ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
a) Who is the speaker of these lines ?
Ans: Mr. Henry slater
b) Whom does 'they' denote?
Ans: Elizabeth and Ben Jordan
c) Why did the speaker doubt about their arrival ?
Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
a) Who is the speaker ?
Ans: Mrs.Slater
b) Who are these words addressed ?
Ans: Mr. Slater
c) What does 'they' denote ?
Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
a) What does 'for ages' mean?
Ans: for so long
b) 'They refer to ? '
Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
a) Who is the speaker ?
Ans: Victoria
b)It refers to _______?
Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
a) Which phrase gives the meaning to wear ?
Ans: put on
b) Who is the speaker ?
Ans: Amelia Slater
c) Who had to put them on?
Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
a) Who said this ?
Ans: Victoria
b) Why was the speaker happy?
Ans: Because her grandpa was not dead
c) Why was it assumed that grandpa was dead?
Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
a) Who shared the things between them?
Ans: Amelia ad Elizabeth
b) Why did they share things?
Ans: Because they thought that their father died
c) Whose mother died ?
Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
a) Who is the speaker ?
Ans: The potter
b) Whom did he want to catch ?
Ans: The donkey
c) What did he want to do with him?
Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
a) Who is tall ?
Ans: The horse
b) Why did the potter sigh ?
Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
a) Who does 'they' refer to ?
Ans: People
b) Who is humble ?
Ans: The Potter
c) Why did they think that he is humble?
Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
She hasn't come her for ages
4) Set foot : Enter
He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
They get their eye on money
7) Give away : Give without expecting anything in return
He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
Her might is nothing short of a lion's
10) For certain : Surely
For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

బులియన్
బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం
ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 25.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 27.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 31.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తదితరులు

జగ్గయ్యపేటరూరల్, జనవరి 6: మండలంలోని చిల్లకల్లు ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం చిన బాబులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించాలని సూచించారు.

గోదాదేవికి విశేషాలంకరణ



వెన్న అలంకారంలో గోదాదేవి

జగ్గయ్యపేట, జనవరి 6: స్థానిక బలుసుపాడు రోడ్డులోఉన్న స్వయం వ్యక్త వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొలువై ఉన్న గోదాదేవికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం వెన్న తో అలంకరణ చేశారు.

విద్యార్థుల శ్రమదానం

జగ్గయ్యపేట, జనవరి 6: ధనంబోడుపై ఉన్న మండవ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం కళాశాల క్రీడాప్రాంగణాన్ని, రోడ్డులో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. వీధులను శుభ్రం చేసి చెత్తను ఎత్తి పారబోశారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌చౌదరి మాట్లాడుతూ కళాశాలను శుభ్రంగా ఉంచటం ద్వారా ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్వచ్ఛభారత్ నిర్వహించినట్టు చెప్పారు.

ముగ్గుల పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 6: జన్మభూమి కార్యక్రమాల్లో బాగంగా శనివారం దుర్గాపురంలో మహిళలకు కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ కౌన్సిలర్ ఇంటూరి రామారావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం స్థానిక పోగాకు వీధిలో సీఎస్సార్ హెచ్‌యూపి స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమిలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



13వవార్డులో చంద్రన్న కానుక అందజేస్తున్న తాతయ్య, చైర్మన్ ఇంటూరి తదితరులు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



లింగగూడెంలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు

జగ్గయ్యపేట, జనవరి 6: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పట్టణంలో శనివారం 13, 15 వార్డులలో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా పెన్షన్లు పెంచి ఉద్యోగుల వేతనంలాగా ఒకటో తేదీన అందజేస్తున్నారని చెప్పారు. 13, 14, 15 వార్డులలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ మాట్లాడుతూ తెలుగుదేశం నేతలు, కొందరు కౌన్సిలర్ల నిర్వాహకం, అత్యుత్సాహం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

సభల్లో టీడీపీ ఫ్లోర్ లీడర్ వై. రాఘవ, వార్డు కౌన్సిలర్లు జాన్‌బాషా, ఎం.రాజ్యలక్ష్మీ, మారేపల్లి శౌరిలు, కమిషనర్ పీ.రమేష్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** రాష్ట్ర విభజన మూలంగా సాగునీటి సమస్య తలెత్తిందని, సమస్య పరిష్కారానికి తెలంగాణా రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికారులతో సంప్రదిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని అన్నవరం, బలుసుపాడు గ్రామాలలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని వ్యవసాయం చేసుకొనే రైతులు అధికంగా ఉన్నారని, పాలేరు నది నుంచి కాచవరం సప్లై చానల్‌కు సాగు రానందున భూములు వృథాగా ఉన్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. 'చెంబు చచ్చింది, ఆత్మగౌరవం నిలిచింది' కార్యక్రమంలో భాగంగా చెంబుకు పాడి కట్టి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఆధార పడకుండా ప్రతి కుటుంబానికి పది వేలు ఆదాయం వచ్చేలాగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, బోగిపండ్లు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

కార్యక్రమాలలో స్పెషలాఫీసర్ సత్యనారాయణ, తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్‌లు లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కళావతి పాల్గొన్నారు.

● **వత్సవాయిలో...:** ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత సూచించారు. మండలంలోని పోలంపల్లి పెంట్యాలవారిగూడెం గ్రామాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను అర్జీలద్వారా తెలియజేస్తే ప్రాధాన్యత ప్రకారం అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఐకేపీ, వెలుగు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై డ్వాక్రా మహిళలు ఉపాధిహామీ పథకం వర్కర్లు పలు ఆరోపణలు చేస్తూ కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీవో జయచంద్ర బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దు మణిగింది. పెంట్యాలవారిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పలు సమస్యల పరిష్కారం కాలేదని, టీడీపీ నాయకుల కనుసైగల ద్వారా సంక్షేమ పథకాలన్నీ పక్కదోవ పడుతున్నాయని వైసీపీ నాయకులు వడ్డే పరమయ్య ఆరోపించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎండీవో జయచంద్ర, తహసీల్దార్ బోజరాజు, జడ్పీటీసీ ఎల్ కమల, సర్పంచ్‌లు జి లక్ష్మీ, కె జయరాజు, ఎంపీటీసీ ఆవుల రేణుక, నీటిసంఘం అధ్యక్షుడు జె దశరథ, జన్మభూమి కమిటి సభ్యులు వివిధ శాఖలు చెందిన అధికారులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఎంపీపీ వెల్ది జ్యోతి జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు పేర్కొన్నారు. మండలంలోని లింగగూడెం, సుబ్బాయిగూడెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన డ్వాక్రా రుణాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను వారు పంపిణీ చేశారు. సుబ్బాయిగూడెంలో ఎమ్మెల్మే శ్రీరాం రాజగోపాల్ పాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం ఈశ్వరరావు, తహసీల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బుద్ధారపు సుభద్ర, ఎంపీటీసీ భూక్యా ఏసమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడే క్రాంతి, పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి కల్యాణ్, లింగగూడెం టీడీపీ ప్రముఖులు మురుకుంట్ల బొజ్జయ్య, మాదినేని వెంకట్రావు, మురుకుట్ల బక్కయ్య పాల్గొన్నారు.

చెంబుకు అంతిమయాత్ర



చెంబుకు అంతిమయాత్రలో పాల్గొన్న బీడీఆర్ అప్పారావు తదితరులు



పెనుగంచిప్రోలులో చెంబు ఊరేగింపులో వెంకట సీతారామయ్య, డ్వాక్రా మహిళలు

జగ్గయ్యపేట, జనవరి 6: పట్టణంలో పలు వార్డులలో ఆత్మ గౌరవ దీక్షలలో భాగంగా చెంబుకు అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. చెంబుకు పాడి కట్టి విశేషంగా అలంకరించి, డప్పు వాయిద్యాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు, పురపాలక సంఘ ఉద్యోగులు, కౌన్సిలర్లు, హబిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో శనివారం చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతసినిమాహాల్ సెంటర్ నుంచి చెంబును శవపేటికపై పెట్టి ఊరేగింపుగా మునేటి వద్దకు తీసుకువెళ్లి గుంటలో పాతిపెట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, కార్యదర్శి ఎంవై దాస్, కాకాని హరిబాబు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, హెచ్‌ఎం ఆళ్ల రాంబాబు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ముండ్లపాడులో చెంబు అంతిమ యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మందా సుజాత, ఎంపీటీసీ సభ్యుడు యలమద్ది శ్రీనివాసరావు, చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, గుంటుపల్లి వాసు, హైస్కూల్ హెచ్‌ఎం శ్యాంకుమార్, పలువురు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాతయ్య అభినందనలు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, జనవరి 6: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతిని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వర్షం నుంచి పంటలు తడవకుండా కాపాడే యంత్రాన్ని రూపొందించిన జీవీజే బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు డి.మోహన్ స్వరాజ్, మోహనకృష్ణ, వారికి మార్గదర్శకం చేసిన ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్‌లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శనివారం స్కూల్‌కు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు విద్యార్థులు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు హెచ్‌ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

రైతును ఓదార్చిన ఉదయభాను

వత్సవాయి, జనవరి 6: పాతవేమవరం గ్రామంలో శుక్రవారం దగ్ధమైన వరిపంట కుంపను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను సందర్శించి రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామానికి చెందిన మద్దెల శేషయ్య ఎకరం పొలం కౌలుకు తీసుకుని వరిపంట సేద్యం చేశాడు. పంటను కోసి పొలంలో గూడువేశాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం వరిపంట గూడుకు నిప్పు అంటుకుని దగ్ధమైంది. దగ్ధమైన పంట విలువ 50వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. పరామర్శించిన వారిలో గాదే రామారావు, మాదల చిన్న రంగయ్య తదితరులు ఉన్నారు.



వేమవరంలో దగ్ధమైన వరిపంటను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు సామినేని ఉదయభాను

నూజివీడు

నియోజకవర్గం

నూజివీడు - ముసునూరు - ఆగిరిపల్లి - చాట్రాయి

చీపురుగూడెంలో నూతన సబ్‌స్టేషన్

చాట్రాయి, జనవరి 6: చీపురుగూడెంలో నూతనంగా నిర్మించిన 33-11 విద్యుత్‌సబ్‌స్టేషన్ ను శనివారం ఏపీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎన్.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. నూజివీడు డీఈ రవీంద్రబాబు, కన్‌స్ట్రక్షన్ డీఈ వసంతరావు, ట్రాన్స్‌పార్మర్స్ డీఈ సుధాకర్, విస్సన్నపేట ఏడీ శ్రీనివాసరావు, చాట్రాయి ఏఈ సంజయ్ పాల్గొన్నారు.



ప్రారంభించిన ఎస్‌ఈ వెంకటేశ్వరరావు

సంక్షిప్తం



ఎస్సీకాలనీలో మరియతల్లి మండపం

ఘనంగా మేరీమాత విగ్రహ ప్రతిష్ఠ

ఆగిరిపల్లి, జనవరి 6: చిన్నాగిరిపల్లి ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి మరియతల్లి విగ్రహావిష్కరణ కన్నుల పండుగ్గా జరిగింది. ఆర్‌సీఎం ఫాదర్ చిన్నప్పరెడ్డి మరియతల్లి మండపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వమాతగా లోకరక్షకుడిని ప్రసాదించి, ఆరోగ్యమాతగా ఇక్కడ అవతరించారన్నారు. విచారణ గురువులు ఎన్.బాలజోజి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, సర్పంచ్ బడుగు సమాధానం, టీడీపీ నాయకులు పలగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎస్‌పై ఎన్జీవో సంఘం ఆందోళన

విస్సన్నపేట, జనవరి 6: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ పింఛన్ సాధనసమితి ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ కార్యాలయం వద్ద ఎన్జీవో సంఘ నాయకులు ఆందోళన నిర్వహించారు. విస్సన్నపేట తాలూకా యూనిట్ అధ్యక్షుడు కె.రవికుమార్, ప్రధాన కార్యదర్శి కె.అక్కారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎన్జీవో సంఘ నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదో తేదీన మండలం కేంద్రంలో ధర్నా చేయనున్నట్లు తెలిపారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆగిరిపల్లి, జనవరి 6: కొత్తఈదరలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి మండల తెలుగుయువత అధ్యక్షుడు బెక్కం వెంకట శ్రీనివాసరావు రూ.మూడు వేలు ఆర్థిసాయం అందజేశారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు సాగి చంటి 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ప్రభుత్వం నుంచి పక్కా ఇల్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

శిక్షణ

ముసునూరు, జనవరి 6: శ్రీరామ్, ఆదిత్యసాగర్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో సంచార సైన్స్ ప్రయోగాలపై శిక్షణ ఇస్తున్నట్లు లోపూడి ఆశ్చర్య పాఠశాల ప్రిన్సిపాల్ వి.ప్రతాప్ తెలిపారు.



నూజివీడులో చంద్రన్నబీమా అందజేస్తున్న ఆర్డీవో రంగయ్య



కోటపాడులో గ్రామసభ



ఈదులగూడెంలో లింకేజి రుణాలు అందిస్తున్న ముద్దరబోయిన

స్థలం ఉంటే మరుగుదొడ్డి తక్షణం మంజూరు

నూజివీడు, జనవరి 6: ఓడీఎఫ్‌లో భాగంగా ఎవరికైనా స్థలం ఉండి, మరుగుదొడ్లు లేనివారు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని గ్రామసభల్లో నమోదు చేసుకుంటే వెంటనే మరుగుదొడ్డి మంజూరు చేస్తామని ఆర్డీవో చెరుకూరి రంగయ్య హెచ్చరించారు. 12, 13, 14 వార్డుల్లో కౌన్సిలర్లు దాసరి వెంకటస్వామి, కాలి సురేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఆర్డీవో మాట్లాడుతూ వేలిముద్రలు పడక రేషన్‌షాపుల్లో సరుకులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తే ఆడీలర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. తెల్లరేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికి మంజూరు చేస్తామన్నారు. ఏ రేషన్‌షాపులోనైనా సరుకులు తీసుకునే సౌకర్యం ఉందన్నారు. ఐసీడీఎస్ ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలించారు. ఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన శిబిరంలో రోగులను పరీక్షించి మందులు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌రావు, సీడీపీవో మంగమ్మ, పశుసంవర్ధకశాఖ ఏడీ ఉమ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మగౌరవదీక్షలో భాగంగా చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. చెంబును గొయ్యితీసి పూడ్చిపెట్టారు.

నూజివీడు జన్మభూమిలో ఆర్డీవో రంగయ్య

పేద కుటుంబానికి పదివేలు ఆదాయం

చాట్రాయి, జనవరి 6: పథకాలు సమర్థంగా అమలుచేసి ప్రతి పేదకుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం దక్కేలా ప్రభుత్వం కృషిచేస్తోందని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. కోటపాడు, చీపురుగూడెం గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు సర్పంచ్‌లు పరసా జ్యోతి, ఘంటసాల మన్మధరావు అధ్యక్షతన జరిగాయి. ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి, వెలుగు తదితర పథకాల ద్వారా దారిద్ర్య నిర్మూలనకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోటపాడు - నూజివీడు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఏపీవో మున్నీ, ఈవోపీఆర్డీ ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు బోబత్తుల మాధవి, టీడీపీ నాయకులు మంచిన పూర్ణచంద్రరావు, మరిడి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, చీకటి చెన్నారావు, మందలపు జగదీష్ పాల్గొన్నారు.

గ్రామసభను బహిష్కరించిన వైసీపీ

చీపురుగూడెంలో జన్మభూమి గ్రామసభ ప్రయివేటు స్థలంలో ఏర్పాటు చేయడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు బహిష్కరించారు. పంచాయతీ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.

అధికారుల నిలదీత..

ముసునూరు, జనవరి 6: యల్లాపురం, బలివే పంచాయతీల వద్ద సర్పంచ్ జలగం పద్మజ, నాగుల శ్రీనివాసరావుల అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలను శనివారం జరిగాయి. యల్లాపురంలో పలు సమస్యలపై గ్రామస్థులు, అధికారులను నిలదీశారు. అర్హులకు పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. ఎన్టీఆర్ గృహల మంజూరులో వివక్ష చూపుతున్నారని ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ ఎ.వెంకటేష్‌కు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆయన కార్యదర్శి రామ్‌జీపె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సక్రమంగా వస్తున్నారో లేదో పర్యవేక్షణ చేయాల్సిన ఎంఈవోపై కూడా ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన శిబిరంలో 250మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు అందజేశారు. ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు అట్లూరి చారిటబుల్‌ట్రస్ట్ బహుమతులను అందజేసింది. హౌసింగ్ ఈఈ వి.ఎస్.సత్యనారాయణ, ఎంపీడీవో కె.పార్థసారథి, ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు, టీడీపీ నాయకులు దేవినేని ఢలరామ్, చిన్నం శ్రీనివాసరావు, మందలపు రాధాకృష్ణ పాల్గొన్నారు.

గ్రామసభల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల తాగునీరు, కూర్చీలులేక నిలబడి ఉండాల్సిన పరిస్థితి. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

ఏడాదిలో మెట్ట రైతుకు మహర్దశ

ఆగిరిపల్లి, జనవరి 6: ఏడాదిలో మెట్ట రైతుకు మహర్దశ పట్టబోతోందని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఈదులగూడెంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా మెట్టభూములు బంగారంగా మారబోతున్నాయన్నారు. రైతులు సెంటు భూమిని విక్రయించొద్దన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి సమస్యను పరిష్కరించేందుకు సాధికార మిత్రాలను ప్రభుత్వం నియమించిందన్నారు. సర్పంచ్ ఈలప్రోలు మల్లీశ్వరి అధ్యక్షత వహించగా ఎంపీటీసీ సభ్యురాలు నండూరు మంజుల, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చిట్నేని వెంకటశివరామకృష్ణారావు, టీడీపీ నాయకులు కొండా మంగయ్య, మడుపల్లి గోపాల్, నలజాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయం ముసుగులో కోడి పందేలొద్దు : తహసీల్దార్

ముసునూరు, జనవరి 6: కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠినచర్యలు ఉంటాయని తహసీల్దార్ కె.బి.సీతారామ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జూదాల్లో పట్టుబడిన వారికి ఆరు రోజులు జైలు శిక్ష పడుతుందన్నారు. గ్రామ కమిటీలుగా వీఆర్వో, వీఆర్‌ఏ, గోపాల మిత్రలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కమిటీగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, పశువైద్య అధికారి, ఈవోపీఆర్డీలు విధులు నిర్వహించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జూదాలు నిర్వహించే శిబిరాలను ఈ కమిటీల ద్వారా గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.పార్థసారథి, ఎస్సై కె.శివనారాయణ, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, పశువైద్య అధికారి చైతన్య, సర్పంచ్ రేగులగోపాలకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామ్

జూదాలకు దూరంగా ఉండండి

చాట్రాయి, జనవరి 6: కోడిపందేలు, జూదాలు ఆడి ఆర్థికంగా నష్టపోవద్దని తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎస్సై కన్నపరాజు ప్రజలను కోరారు. కోటపాడులో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్, ఎస్సై మాట్లాడుతూ హైకోర్టు, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కోడిపందేలు, జూదాలను అడ్డుకోవడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు.

సినిమాలు

ద్వారకా - జ్యూమంజీ
తిరుమల - ఎంసీఏ
సత్యనారాయణ - అడ్వెంచర్
మినీసత్యనారాయణ - ఒక్క క్షణం

కూరగాయల సమాచారం

వంగ రూ.10 బెండ రూ.20, టమాట రూ.10, బీర రూ.30, కాకర రూ.22, పచ్చిమిర్చి రూ.21, దోస రూ.20, దొండ రూ.22, గోరుచిక్కుడు రూ.20, చిక్కుడు రూ.38, బంగాళదుంప రూ.14, కంద రూ.26, బీట్‌రూట్ రూ.20, ఉల్లిపాయలు రూ.40 క్యాబేజి రూ.15, బీన్స్ రూ.24, క్యారెట్ రూ. 44, ఆకుకూరల కట్ట రూ.2. కోడిగుడ్డు రూ.4.20, నిమ్మకాయలు డజను రూ.10

నూజివీడు
నియోజకవర్గం
నూజివీడు - ముసునూరు - ఆగిరిపల్లి - చాట్రాయి


శుభ్రం చేస్తున్న సిబ్బంది

ఆర్టీసీ డిపోలో స్వచ్ఛ భారత్
నూజివీడు, జనవరి 6: ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో శనివారం అసిస్టెంట్ డైరెక్టర్ (విజిలెన్స్) ఎం.ఎస్.సి.జోస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ శనివారం నిర్వహించారు. గ్యారేజి ఆవరణలో చెత్తను బయటకు తరలించి శుభ్రంచేశారు. డిపో మేనేజరు ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) ఆంజనేయులు, అసిస్టెంట్ ఇంజినీర్ సుభకర్‌రావు, సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


విద్యార్థినులు వేసిన ముగ్గులు

సిద్ధార్థలో సంక్రాంతి సంబరాలు
నూజివీడు, జనవరి 6: సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. కృష్ణాయూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రత్యేక అధికారి ఆచార్య ఎం.వి.బసవేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత యువత పైనే ఉందన్నారు. అనంతరం ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్టూడెంట్ ఒలింపిక్స్ యోగా పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన టి.సాయి ప్రసన్నలక్ష్మిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఫైర్‌మత్ అవార్డు అందుకున్న ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావును విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మీ ఇద్రిస్ తదితరులు ఘనంగా సత్కరించారు.


భోజన ప్లేట్లు అందజేస్తున్న భాస్కర్

విద్యార్థులకు వితరణ
ఆగిరిపల్లి, జనవరి 6: జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు హీల్ ప్యారడైజ్ 100 స్టీల్ ప్లేట్లను వితరణగా అందజేసింది. సంస్థ డైరెక్టర్ భాస్కర్ ఏడు రూపాయల విలువచేసే మధ్యాహ్నం భోజన ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. నైతిక విలువలు, విద్య ప్రాధాన్యం గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొవ్వలి ఆనంద్‌కుమార్, డి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు 9న
నూజివీడు, జనవరి 6: నూజివీడు ఆర్జీయూకేటీలో ఈనెల తొమ్మిదో తేదీన 'భారతదేశ ప్రజాస్వామ్యంలో యువత పాత్ర' అన్న అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డాక్టర్ ఓ.శ్రీహరి తెలిపారు. నూజివీడులోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులను ఆహ్వానించనట్లు తెలిపారు. ట్రిపుల్‌ఐటీలోని అకాడమిక్ బ్లాక్ -4, (ఏ4)లో ఉదయం పది నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అర్హులకే సంక్షేమ పథకాలు
» అందించాల్సింది అధికారులే.. » గ్రామసభలో ఎంపీ మాగంటి బాబు

నూజివీడు రూరల్, జనవరి 6: సంక్షేమపథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. రావిచర్ల, పాత రావిచర్ల గ్రామాల్లో శనివారం సర్పంచ్‌లు కాపా శ్రీనివాసరావు, తులిమెల్లి సంజీవరావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఎంపీ మాట్లాడుతూ ఐసీడీఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందజేయాలన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలు రావిచర్ల, పాత రావిచర్ల గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చాలని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక అధికారి బెనర్జీ, ఎంపీడీవో పి.అనూరాధ, తహసీల్దార్ జి.విక్టర్ బాబు, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, రావిచర్ల ఎంపీటీసీ సభ్యుడు వై. సాంబశివరావు పాల్గొన్నారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

రావిచర్లకు ముద్దరబోయిన డుమ్మా
పాత రావిచర్లలో జరిగిన జన్మభూమిలో ఎంపీతోపాటు పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, రావిచర్ల గ్రామసభలో పాల్గొనకుండా వెనుతిరగటం చర్చనీయాంశమైంది. దీంతో టీడీపీలోని వర్గవిభేదాలపై ప్రజలు చర్చించుకోవడం విశేషం.

పార్టీ కార్యక్రమమా? ప్రభుత్వ కార్యక్రమమా?
రావిచర్లలో జరిగిన జన్మభూమి గ్రామసభ ం పార్టీ కార్యక్రమంగానే జరిగిందే తప్ప, ప్రొటోకాల్‌ను అటు అధికారులు పాటించకపోవడం విచారకరమని రావిచర్ల ఉపసర్పంచ్ శీలం ఏలియా అన్నారు. గ్రామసభలో ప్రజా ప్రతినిధులను అవమానపరిచేలా టీడీపీకి చెందిన కొందరు నాయకులను వేదికపైకి ఆహ్వానించారన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మినుముల కొనుగోలుకు హామీ..
ఈ ఏడాది మార్క్‌ఫెడ్ ద్వారా 2,500 క్వింటాళ్ల కొనుగోలు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారి జె.భవానీ తెలిపారు. నాఫెడ్ కొనుగోళ్లను ఆపివేయాలని చెప్పిందని ఎంపీకి తెలిపారు. నాలుగు మండలాల్లో 10వేల క్వింటాళ్ల మినుములు ఉన్నాయని ఏవో తెలిపారు. ఉన్నతాధికారులు, నాఫెడ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటానని రైతులకు ఎంపీ హామీ ఇచ్చారు.


వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ మాగంటి బాబు

బొర్వంచలో టీడీపీ, వైసీపీ నాయకుల తోపులాట
బొర్వంచలో శనివారం సర్పంచ్ కుది బుద్దీన్‌ఖాద్రి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వైసీపీ, టీడీపీ కార్యకర్తలు, నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జడ్పీటీసీ సభ్యుడు బాణావతు రాజు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామాలకు విద్యుత్ సరఫరాను కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. దాంతో టీడీపీ నాయకులు ఆయనతో వాగ్వాదానికి దిగారు. మిగిలిన వైసీపీ కార్యకర్తలు రాజు మద్దతు పలకడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి ఘర్షణ తలెత్తకుండా ఇరువర్గాల వారికి సర్దిచెప్పి పక్కకు పంపారు. ఇంతలో ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు జగన్ లక్షకోట్లు దోచుకున్నారని అనడంతో మరోమారు ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు సమన్వయంతో వ్యవహరించడంతో ఘర్షణ తలెత్తకుండా ఆగిపోయింది. ప్రత్యేకాధికారి బెనర్జీ, ఎంపీడీవో పి.అనూరాధ, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చెంబుకు శవయాత్ర.. ఖననం
ముసునూరు, జనవరి 6: ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా చెంబును అలంకరించి ఊరేగించారు. చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికిందనే నినాదాలు చేశారు. అనంతరం సీఎం సందేశాన్ని టీవీలో చూపించారు. సీఎం ప్రసంగాన్ని టెలికాస్ట్ చేశారు. ముసునూరులో సీసీ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో, వేల్పుచర్లలో వీఆర్వో దేవసహాయం ఆధ్వర్యంలో చెంబుకు పాడికట్టి పురవీధుల్లో ఊరేగించారు. ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రావిచర్లలో..
నూజివీడు రూరల్, జనవరి 6: రావిచర్ల ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు గ్రామస్థులతో కలిసి శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. కార్యదర్శి మురహరిరావు పాల్గొన్నారు. అనంతరం చెంబును పాతిపెట్టారు.

చనుబండలో..
చాట్రాయి, జనవరి 6: చనుబండలో శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.


రావిచర్లలో చెంబును ఖననం చేస్తున్న విద్యార్థులు



ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో, విద్యార్థులు

ఓటు.. వజ్రాయుధం : ఆర్డీవో రంగయ్య
నూజివీడు రూరల్, జనవరి 6: ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని ఆర్డీవో చెరుకూరి రంగయ్య అన్నారు. నూజివీడు ఎస్ఆర్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఓటుహక్కు ప్రాధాన్యం, వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్డీవో మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కును కల్పించటం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యం మనుగడలో ఓటుహక్కు ఎంతో కీలకమైనదన్నారు. దానిని సక్రమంగా వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించి చిన్నగాంధీ బొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించారు. డీవైఈవో ఎస్.విక్టర్‌రవిసాగర్, ఎన్నికల డీటీ ఎస్.వి.జగన్నాథరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికే మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను శిక్షించాలి
» ప్రగతిశీల మహిళా సంఘం

చాట్రాయి, జనవరి 6: మహిళను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడైన గజల్ శ్రీనివాస్‌ను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి.అరుణ డిమాండ్ చేశారు. ఆమె శనివారం మాట్లాడుతూ గొప్పగాయకుడిగా, ప్రఖ్యాత సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా సంఘంలో చెలామణి అవుతున్న గజల్ శ్రీనివాస్ తెరవెనుక మహిళల జీవితాలతో ఆటలాడుకోవడం క్షమించరాని నేరమన్నారు. గతంలో ఆయన మహిళలపై లైంగిక వేధింపులు జరిపి ఉండవచ్చన్నారు. బాధిత మహిళ ఆధారాలతో ఫిర్యాదు చేయటం అభినందనీయమన్నారు. గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వకుండా ఉంటే ఇటువంటి వారికి గుణపాఠంగా ఉంటుందని అరుణ అన్నారు.

మజ్దూర్ మోర్చా సమావేశం నేడు
నూజివీడు, జనవరి 6: బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం మచిలీపట్నంలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి షేక్ ఆలీషా తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా, మండలస్థాయి కమిటీల నియామకం, బూత్ కమిటీలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

పీజీ సెంటర్‌లో సంక్రాంతి సంబరాలు..
కృష్ణావిశ్వవిద్యాలయ డాక్టర్ ఎమ్మార్ అప్పారావు పీజీ సెంటర్లో ఆదివారం కనకం కిషోర్, మానవతా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు పీజీ సెంటర్ ప్రత్యేక అధికారి ఎం.వి.బసవేశ్వరరావు అన్నారు.

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
 a) Who is the speaker of these lines ?
 Ans: Mr. Henry slater
 b) Whom does 'they' denote?
 Ans: Elizabeth and Ben Jordan
 c) Why did the speaker doubt about their arrival ?
 Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
 a) Who is the speaker ?
 Ans: Mrs.Slater
 b) Who are these words addressed ?
 Ans: Mr. Slater
 c) What does 'they' denote ?
 Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
 a) What does 'for ages' mean?
 Ans: for so long
 b) 'They refer to ? '
 Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
 a) Who is the speaker ?
 Ans: Victoria
 b)It refers to _______?
 Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
 a) Which phrase gives the meaning to wear ?
 Ans: put on
 b) Who is the speaker ?
 Ans: Amelia Slater
 c) Who had to put them on?
 Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
 a) Who said this ?
 Ans: Victoria
 b) Why was the speaker happy?
 Ans: Because her grandpa was not dead
 c) Why was it assumed that grandpa was dead?
 Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
 a) Who shared the things between them?
 Ans: Amelia ad Elizabeth
 b) Why did they share things?
 Ans: Because they thought that their father died
 c) Whose mother died ?
 Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
 a) Who is the speaker ?
 Ans: The potter
 b) Whom did he want to catch ?
 Ans: The donkey
 c) What did he want to do with him?
 Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
 a) Who is tall ?
 Ans: The horse
 b) Why did the potter sigh ?
 Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
 a) Who does 'they' refer to ?
 Ans: People
 b) Who is humble ?
 Ans: The Potter
 c) Why did they think that he is humble?
 Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10^{th} English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
 I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
 He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
 She hasn't come her for ages
4) Set foot : Enter
 He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
 She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
 They get their eye on money
7) Give away : Give without expecting anything in return
 He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
 He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
 Her might is nothing short of a lion's
10) For certain : Surely
 For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

వేతనాలు పెంచండి

గంపలగూడెం, జనవరి 6: వేతనాలు పెంచాలంటూ 150 మంది మహిళా కూలీలు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం చింతలనర్వలోని శర్వాణి గురువర్యులు కార్పొరేషన్ లిమిటెడ్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు నాళ్ల చిన్న సత్యంబాబు మాట్లాడుతూ మహిళా కూలీలకు రోజుకు రూ.192 మాత్రమే ఇస్తున్నారని దానిని రూ.350కు పెంచాలన్నారు. మీసాల గోపాలకృష్ణ, జానపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న కూలీలు

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం

జన్మభూమిలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ఎదుట అధికారులను నిలదీసిన గ్రామస్థులు

గంపలగూడెం, జనవరి 6: అధికారులు నిర్లక్ష్య వల్ల దుందిరాలపాడులో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. దుందిరాలపాడు, తునికిపాడు, రాజవరం పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పాల్గొన్నారు. దుందిరాలపాడు గ్రామస్థులు సభలో గ్రామస్థులు తాగునీరు సక్రమంగా సరఫరా కావడంలేదని అధికారులతో గొడవకు దిగారు. అనురాధ కలుగజేసుకుని సర్దిచెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పాపారావును మంచినీటి సరఫరాపై ఆమె ప్రశ్నించారు. ఇంతవరకు తన దృష్టికి రాలేదన్నారు. గ్రామస్థులు జోక్యం చేసుకుని దుందిరాలపాడులో 3 డైరెక్ట్ పంపింగ్ స్కీంలు ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందన్నారు. మంచినీటి కుళాయిలకు పైపులు వేసి ఆయా గృహాల యజమానులు వాటర్ ట్యాంక్‌లను నింపుకుంటున్నారన్నారు. కొంతమంది విద్యుత్ మోటారుతో మంచినీటి స్టోరేజీ చేస్తున్నారని ఆరోపించారు. మంచినీరు అక్రమ తరలింపు జరుగుతుండటంతో ఎద్దడి ఏర్పడిందన్నారు. కార్యదర్శి నాగమణితో ఈ వ్యవహారాన్ని అధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదని జడ్పీ చైర్‌పర్సన్ వివరణ కోరారు. దీనిపై గ్రామసభలో తీర్మానం చేసి అక్రమంగా నీటిని వాడుతున్న వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మాట వినకపోతే పోలీసులతో కేసు నమోదుచేయించాలని అనురాధ అధికారులను ఆదేశించారు. ఉపాధి కూలి ఇవ్వలేదని కూలీలు అన్నారు. సమావేశంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, ఎన్ఎస్‌పీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సీతారామప్రసాద్, ఎన్ఎస్‌పీ ఎడమకాల్వ కమిటీ ఛైర్మన్ వై. పుల్లయ్యచౌదరి, యనమర్ది నాగమల్లేశ్వరరావు, సర్పంచ్‌లు చావా కృష్ణకుమారి, మోదుగు సునీత, స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు, తహసీల్దార్ షకీర్ ఉన్నీసాబేగం పాల్గొన్నారు.

దుందిరాలపాడులో ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీరాజ్ నిధులు రూ.43లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను అనురాధ ప్రారంభించారు.


మంచినీటి సమస్యపై కార్యదర్శిని వివరణ కోరుతున్న గద్దె అనురాధ


తొమ్మిదో వార్డులో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణకుమారి

సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి

తిరువూరు. జనవరి 6: ప్రజల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కారించేందుకే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి అన్నారు. 9వ వార్డులో శనివారం జరిగిన జన్మభూమిలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకాధికారి ఏడీఏ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మీనారాయణ. వైస్ చైర్మన్ సోమవరపు నరసింహారావు, కమిషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఏఈ వెంకటేశ్వరావు, కౌన్సిలర్లు యంట్రాతి మాధవి పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంపీడీఓ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల వేదిక రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపీడీవో ఎస్.వెంకటరమణ శనివారం ఆవిష్కరించారు. వేదిక నాయకులు తీగల ఆంజనేయులు, దారా కృష్ణ, జెట్టి రామారావు పాల్గొన్నారు.

నరసాపురంలో ప్రశాంతంగా జన్మభూమి

విస్సన్నపేట, జనవరి 6: నరసాపురంలో జన్మభూమి శనివారం ప్రశాంతంగా జరిగింది. సర్పంచ్ గొడవర్తి బేబి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే రక్షణనిధి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు. 17రేషన్‌కార్డులు, పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమఫలాలు ప్రతి అర్హుడికీ అందించాలని ఎమ్మెల్యే కోరారు. సుధారాణి మాట్లాడుతూ ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన జడ కోలాటం అందరిని ఆకర్షించింది. ఎంపీడీవో జి.రాణి, ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు, ఉపసర్పంచ్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (బుడ్డయ్య), ఎంపీటీసీ సభ్యులు సర్వేశ్వరరావు, ఎంపీపీ బూక్యా రాణి, వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, మండల టీడీపీ అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి రాయల సుబ్బారావు, ఏపీఎం రాజారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాదెండ్ల నాగమణి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఎస్సై తులసీధర్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న రక్షణనిధి, సుధారాణి
విద్యార్థినిల జడ కోలాటం

ముగిసిన డిగ్రీ కళాశాలల ఆటల పోటీలు

తిరువూరు. జనవరి 6: శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న డిగ్రీస్థాయి ఆటల పోటీలు శనివారంతో ముగిశాయి. కబడ్డీ బాలుర విభాగంలో శ్రీశారద కళాశాల జట్టు, తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. క్రికెట్‌లో పత్రిభ కళాశాల, మైలవరం ఎస్ఆర్ఎస్‌వీఆర్‌జీఎన్ఆర్ ప్రథమ, ద్వితీయ, వాలీబాల్ లో నూజివీడు శారద కళాశాల, నూజివీడు వికాస్ కళాశాల, ఖోఖోలో తిరువూరు ఎస్ఎల్ఆర్ ప్రతిభ, తిరువూరు అక్షర, బ్యాడ్మింటన్‌లో విస్సన్నపేట శ్రీశ్రీ, విజ్ఞాన్ కళాశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

బాలికల విభాగంలో కబడ్డీలో అక్షర, ప్రతిభ, బ్యాట్‌మెంటన్‌లో అక్షర, ప్రతిభ, ఖోఖోలో శ్రీశ్రీ, అక్షర కళాశాల జట్టు మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఊటుకూరి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ లీలాగోపాలకృష్ణ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.


కబడ్డీలో తలపడుతున్న విద్యార్థినిలు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.
శ్రీరఘు	ఏరోజుకారోజు	252208
శ్రీసాయివెంకరాఘవ	!!	251644

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - హలో
న్యూప్యాలెస్ - ఇది మా ప్రేమకథ
శ్రీకృష్ణా - అడ్వెంచర్
వెంకట్రామా- ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

సంక్షిప్తం



చెంబుకు శవయాత్ర

ఎ.కొండూరు, జనవరి 6: కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం రేపూడి, ఎ.కొండూరు గ్రామాల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఊరు చివర చెంబును కననం చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని, చెంబులు తీసుకుని బయటకు రాకూడదని అధికారులు సూచించారు. ఎంపీపీ వాసం మునియ్య, రమేష్‌రెడ్డి, ఎంపీడీవో నాంచారరావు, సర్పంచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

గ్రామసభలో ఎంపీపీ మునియ్య

ఎ.కొండూరు, జనవరి 6: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే నిర్వహిస్తున్న జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. రేపూడి, కుమ్మరికుంట్ల గ్రామాల్లో శనివారం గ్రామసభలు జరిగాయి. మునియ్య మాట్లాడుతూ అధికారులు అందరూ గ్రామాలకు వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించడం జరుగుతుందన్నారు. మంజూరైన కొత్త రేషన్‌కార్డులను అందజేశారు.

రైతు రథం అందజేత

రేపూడికి చెందిన బొజ్జగాని రోశయ్య అనే రైతుకు రైతురథం పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గోపరాజు పాల్గొనగా కుమ్మరికుంట్ల గ్రామసభలో తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్, సర్పంచ్ చంద్రునాయక్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముగ్గుల పోటీకి ఏర్పాట్లు పూర్తి

తిరువూరు. జనవరి 6: ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, శ్రీసూర్య సోనోవిజన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలకు ఏర్పాటు పూర్తి అయ్యాయి. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం పీటీలు జోన్నాడ రంగారావు, కిషోర్‌నాయక్, పీడీ రామకృష్ణ, విద్యార్థినిలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మచిలీపట్నం

నియోజకవర్గం

మచిలీపట్నం - మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

సంక్షిప్తం



త్యాగరాజ కీర్తనలు ఆలపిస్తున్న చంద్రశేఖర్ బృందం

వీనుల విందుగా పంచరత్న మాలిక

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా స్థానిక ఈడేపల్లిలోని సంగీత కళాశాలలో శనివారం సద్గురు త్యాగరాజ స్వామి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంగీత విద్వాంసులు వీనుల విందుగా త్యాగరాజు విరచిత పంచరత్న కీర్తనలను గానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంగీత విద్వాంసులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జయప్రద

మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కోవాలని శ్రీవాణి పత్రిక సంపాదకురాలు కొమరగిరి జయప్రద అన్నారు. పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో మహిళలకు నిర్వహిస్తున్న బ్యూటీపార్లర్ కోర్సు శనివారం ముగిసింది. శిక్షణ పొందిన మహిళలకు జయప్రద సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారని ఆమె అన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించగా ప్రమీల, అంబటి రాజేంద్ర, ఏసురత్నం, పుణ్యవతి, కిషోర్‌వర్మ, ప్రసాదరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పింఛన్లపై వినతులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: పట్టణంలో శనివారం 19, 20, 21, 22, 23 వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ జన్మభూమి సభల్లో ఎక్కువగా ఇళ్ల స్థలాలు, పింఛన్ల కోసం ఎక్కువ మంది వినతిపత్రాలు సమర్పించారు. 19వ వార్డు జన్మభూమి సభ స్థానిక రాంజీ హైస్కూల్‌లో జరగగా ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు కావాలని 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. 20వ వార్డు జన్మభూమి కార్యక్రమం కొజ్జిలిపేట నాగేశ్వర స్వామి గుడివద్ద జరిగింది. పక్కా ఇళ్లు కావాలంటూ పలువురు కౌన్సిలర్ తలారి లీలావతికి దరఖాస్తులు ఇచ్చారు.

పేదల జీవితాలకు భరోసా.. రైతన్నకు రుణమాఫీ

సీతారాంపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, అరిశేపల్లిలో జన్మభూమి సభలు

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: టీడీపీ ప్రభుత్వం మంచి పాలనతో అందరికీ కానుకలు అందిస్తోందని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం, అరిశేపల్లిలో శనివారం ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎంపీపీ మాట్లాడారు. పేదల జీవితాలకు భరోసా ఇస్తూ, రైతన్నలకు రుణమాఫీ చేస్తూ, మహిళల ఆత్మగౌరవం పెంపొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అయన అన్నారు. జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, మాతృత్వ వందనయోజన పథకం కింద రూ.6 వేలు అందిస్తోందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కరువు నివారించడానికి పెద్ద ఎత్తున ఉపాధి పనులు కల్పించి మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. చంద్రన్న బీమా పథకంతో పేద కుటుంబాలకు జీవిత భద్రత కల్పిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో సీమంతాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించారు. సర్పంచులు బెజవాడ లక్ష్మి, మట్టా మోహన్‌నాంచారయ్య, మట్టా వెంకటదాసు, నరిశెట్టి నాగసునీత, ఎంపీటీసీలు కొల్లూరి సురేష్, మురాల దేవి, రాజా రమేష్, పీఏసీఎస్ అధ్యక్షులు మురాల రాంబాబు, కోట ప్రోలు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, నీటి సంఘ అధ్యక్షులు వీరంకి నాగమునీశ్వరరావు, చండిక ఉపేంద్రబాబు, మట్టా బాలశ్రీను, అరిశేపల్లి ఉప సర్పంచ్ పులి బసవయ్య, తహసీల్దారు నారదముని, ఏఆర్‌ఐ అనురాధ, ఏఎన్ఎంలు, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్.ఎన్.గొల్లపాలెంలో సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సీతారాంపురంలో జన్మభూమి సభ



అగ్ని ప్రమాద బాధితుడికి సాయం చేస్తున్న చలమలశెట్టి చారిటబుల్ ట్రస్టు సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

మచిలీపట్నం - రూరల్, జనవరి 6: మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల పల్లె తాళ్లపాలెంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన చెక్కా రామారావుకు శనివారం చలమలశెట్టి చారిటబుల్ ట్రస్టు సాయం చేసింది. నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, దుస్తులు అందజేశారు. సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, వార్డు సభ్యుడు చెక్కా వెంకట కృష్ణారావు, ట్రస్టు మేనేజర్ చలమలశెట్టి పాండురంగారావు, సభ్యులు మోగంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: యువకెరటాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కళాశాల విద్యార్థులకు హిందూ కళాశాల వద్ద వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. పట్టిసీమ ఫలితాలు, పోర్టు, పోర్టు ఆధారిత పరిశ్రమలు అనే అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. డాన్సు చేసే కళాశాల విద్యార్థులు ముందుగా రిజిస్టరు చేయించుకోవాలన్నారు.

క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 6: యువకెరటాలు వేదికపై వివిధ సంస్థలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రూపొందించిన క్యాలెండర్లను మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. సైకాలజిస్టు ప్రత్యూష సుబ్బారావు రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి యనమల రామకృష్ణుడు ఆవిష్కరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ తలారి సోమశేఖర్ రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.

ఎన్టీఆర్ అభిమానులు రూపొందించిన క్యాలెండర్, బ్రాహ్మణ సేవా సంఘం నాయకుడు పి.వి.ఫణికుమార్ రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, గోపీచంద్, వేమూరి రామకృష్ణ, అక్కు మహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ సంఘటన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర, బాబాప్రసాద్ తదితరులు

శరవేగంగా వెంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ

కొనసాగుతున్న గర్భగుడి, ముఖ మండపం నిర్మాణాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 6: పట్టణంలోని బలరామునిపేటలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమం వేగంగా జరుగుతోంది. యతిరాజ భవనం ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. గర్భగుడి, ముఖ మండపం నిర్మాణాలు జరుగుతున్నాయి. భగవత రామానుజులు పేరిట నిర్మించిన ఈ యతిరాజ మందిరంలో 1959 నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1962లో భక్తులు కోటి రామ నామాలు రాసిన పత్రాలను ఇక్కడ ఒక స్థూపంలో పొందుపరిచారు. ద్రావిడ శ్రీరామ మహాక్రతువుకు, స్థూపావిష్కరణకు పెదజియర్ స్వామి విచ్చేసి భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభానికి చినజియర్ స్వామిని ఆహ్వానించామని పునరుద్ధరణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కులశేఖర్ ఆళ్వార్, దోరడ్ల వెంకట శ్రీహరి తెలిపారు. వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఈనెలలో తిరుపతి వద్ద ఉన్న మంగళం శిల్పశాల నుంచి తీసుకుని వస్తున్నామన్నారు. కాగా ధనుర్మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టుకు చెందిన జెల్లి లక్ష్మి తిరుప్పావై పారాయణ చేస్తున్నారు. ఆలయం నిర్మాణం సక్రమంగా జరగాలని ప్రార్థనలు జరుపుతున్నారు.



నిర్మాణంలో ఉన్న శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, 1962 నాటి స్థూపం



రూపుదిద్దుకుంటున్న ఆలయ మండపం, గర్భగుడి ముందుభాగంలో విష్ణుమూర్తి బొమ్మ